
# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 30, అక్టోబర్ 2025 | 16 పేజీలు


నేలకొరిగిన వరి పైర్లు

భారీగా పంట నష్టంతో ఆందోళనలో రైతన్న

పత్తి రైతుల పరేషాన్

అలర్ట్ అయిన అధికార యంత్రాంగం

మూసి ప్రాజెక్టుకు వరద తాకిడి

చెరువులు అలుగులు పోయడంతో నిలిచిన రాకపోకలు

వరి పొలాలపై ప్రవహిస్తున్న వరద నీరు

ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి : అధికారులకు సూచించిన మంత్రులు

# ముంచిన.. మొంథా

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) : మొంథా తుఫాన్ తెలంగాణ రాష్ట్రంపై తీవ్ర ప్రభావాన్ని చూపింది. బుధవారం వేకువ జామున ప్రారంభమైన వర్షం ఎడతెరిపి లేకుండా మధ్యాహ్నం రెండు గంటల వరకు కురిసింది. జనమంత గృహాలకే పరిమితమయ్యారు. తుఫాన్ ప్రభావాన్ని గుర్తించిన ప్రభుత్వం పలు జిల్లాల్లో విద్యాసంస్థలకు ఆయా జిల్లాల కలెక్టర్లు సెలవు ప్రకటించారు. సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇళ్ళకే పరిమితమయ్యారు. బుధవారం జరగాల్సిన ఎస్ఏ I పరీక్షను కూడా వాయిదా వేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఒక్కసారిగా అధికార యంత్రాంగం అలర్ట్ అయింది. ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంలో నిమగ్నమయ్యారు.

సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల కలెక్టర్లు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవకుండా చూడాలని, గృహాల్లోకి నీరు చేరడంతో ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అత్యవసరమైతే తప్ప ఉద్యోగులకు సెలవుల మంజూరు రద్దు చేశారు. అధికారులు, ఉద్యోగులంతా అందుబాటులో ఉండాలని కలెక్టర్లు ఆదేశించారు. దీంతో అందరూ సహాయక చర్యల్లో నిమగ్నమయ్యారు. ఆయా మండలాలలో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.





## అన్నదాతకు గుండె కోత



## మొంథా తుఫాన్ ప్రభావంతో చెట్టు కూలి వ్యక్తి మృతి

మద్దిరాల అక్టోబర్ 29 ప్రభాతవార్త



2 లో..



2వ పేజీలో..

## దంచి కొడుతున్న వానలు

పొంగిపొర్లుతున్న వాగులు వంకలు

ఉధృతంగా ప్రవహిస్తున్న మూసి వాగు

నిలిచిపోయిన రవాణా

సౌకర్యాలు స్తంభించిన జనజీవనం



## ఏసీబీ వలలో యాదగిరిగుట్ట ఆలయ ఎలక్ట్రిసిటీ ఎస్ఈ

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త

ఏసీబీ వలకు పెద్ద అవినీతి చేప చిక్కింది. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో ఎలక్ట్రిసిటీ ఎస్ఈగా పనిచేస్తున్న రామారావు బుధవారం ఉప్పల్లో లంచం

2వ పేజీలో..

ఏళ్ల తరబడి నుండి నిలిచిపోయిన బకాయిలు

## కాంట్రాక్టర్ల గోసతీరేనా



2వ పేజీలో..

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:

ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన అనేక అభివృద్ధి పనులు ఆగిపోయిన

బిల్లుల కోసం రోడ్డు ఎక్కుతున్న గుత్తేదారులు

ఆత్మహత్యలే శరణ్యమంటున్న బాధిత కాంట్రాక్టర్ల కుటుంబాలు

ప్రత్యేక ఆందోళనకు సిద్ధమవుతున్న బాధితులు

యాదాద్రి జిల్లాలో వందల కోట్ల రూపాయల బిల్లులు పెండింగ్ లోనే

# ముంచిన మొంథా

## (మొదటి పేజీ తరువాయి..)

అత్యఅవసరమైతేనే గృహాల నుండి బయటికి రావాలని పేర్కొన్నారు. మొంథా తుఫాన్ సూర్యాపేట జిల్లాలో విధ్వంసం సృష్టించింది. జిల్లాలోని కోదాడ, హుజూర్నగర్, సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాలలో తుఫాన్ తీవ్ర ప్రభావాన్ని చూపింది. వరి పైర్లు అన్ని నేలకోరిగాయి. వరి పైర్లపై వరద నీరు ప్రవహించి ఎందుకు పనికి రాకుండా పోయాయని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తనడిగూడెం, మునగాల, కోదాడ, చిలుకూరు, అనంతగిరి, మోతే, హుజూర్నగర్, గరిడేపల్లి, నేరేడుచర్ల, చింతలపాలెం, మేళ్లచెరువు, మఠంపల్లి, పాలకీడు, సూర్యాపేట నియోజకవర్గంలోని చివ్వెంలా, నూతనకల్, పెన్ పహాడ్ తదితర మండలాలలో వారిపై నేలకొరిగాయి. ఇక పంటపై ఆశలు వదులుకున్నామని రైతులు విలపించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో దాన్యపురాసులు వర్షపు నీటిలో దర్శనమిస్తున్నాయి. తడవకుండా పట్టాలు కప్పినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. భారీ వర్షానికి పట్టాలు సైతం పనిచేయని పరిస్థితి నెలకొనడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. కొనుగోలు కేంద్రాల నుండి కొంత ధాన్యము మిల్లులకు తరలించగా అందుకు సంబంధించిన రైతులు ఒడ్డున పడ్డారు. కేంద్రాల్లో ధాన్యము ఉంచిన రైతులు మాత్రం నష్టపోక తప్పలేదు. చెరువులు, కుంటలు నిండాయి. అలుగులు పోశాయి. వరద నీరు వరి పొలాలపై ప్రవహించటంతో చేతికొచ్చిన పంట చెల్లాచెదురయింది. నడిగూడెం ఎస్సీ, బీసీ కాలనీలో జలమయమయ్యాయి. గృహాల్లోకి వరద నీరు చేరడంతో అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. మునగాల మండలంలోని మాధవరం, నెలమర్రి గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. బ్రిడ్జి నిర్మాణంలో భాగంగా నిర్మించిన అప్రోచ్ రోడ్డు దెబ్బతినడం వర్షపు నీరు ప్రవహిస్తునడంతో రాకపోకలు నిలిపివేసినట్లు ఎంపీడీవో రమేష్ దీన దయాల్ తెలిపారు. నారాయణ గూడెం గ్రామానికి చెందిన గోపిరెడ్డి వెంకటరెడ్డి అనే రైతు నాలుగు ఎకరాల వరి పొలం నీట మునిగి తీవ్రంగా నష్టపోయారు. గరిడేపల్లి మండలం గానుగ బండ లో వరి పొలాలన్నీ నీట మునిగాయి. చింతలపాలెం మండలం దొండపాడు గ్రామంలో తిరుపతమ్మ తల్లి దేవస్థానంలోకి నీరు ప్రవేశించింది. దేవాలయ పరిసరాలలో వరద నీరు ప్రవహించడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. హుజూర్నగర్ మండలం గోపాలపురం సమీపంలో పలువురి రైతుల వరి పొలాలు నీట మునిగాయి. ప్రత్యామ్నాయ మార్గంలో రాకపోకలను కొనసాగిస్తు న్నారు. సూర్యాపేట పట్టణంలోని తొమ్మిదో వార్డులో ఒక పెద్ద చెట్టు ఇంటిపై ఒకరి ఇంటి పై పడింది. ఎలాంటి నష్టము వాటిల్ల లేదు. చింతలపాలెం మండలం దొండపాడు బైపాస్ రోడ్డుపై వరద ప్రవాహము తీవ్రం కావడంతో రోడ్డు కోతకు గురై రాకపోకలు నిలిచిపోయాయి. నూతనకల్ మండల కేంద్రంలో వర్షానికి పత్తి నీట మునిగింది. అదేవిధంగా బికుమల్ల, మాచినపల్లి రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి. మద్దిరాల మండలం చందుపట్ల గ్రామంలో బైక్ పై వెళుతున్న ఒక వ్యక్తిపై చెట్టు విరిగిపడడంతో మృతి చెందాడు. మోతె మండలంలోని గండ్ల చెరువు అలుగు పోస్తుండడంతో మండలంలోని 15 గ్రామాల రాకపోకలు నిలిచిపోయాయి. అదేవిధంగా నూతనకల్ మండలం గుండ్ల సింగారం బ్రిడ్జి వద్ద వరద నీరు ప్రవహిస్తుండడంతో రాకపోకలు నిలిపివేశారు. ప్రత్యామ్నాయ మార్గంలో వాహనాలను మళ్లిస్తున్నారు. బుధవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు సూర్యాపేట జిల్లా యావరేజ్ 32.2 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కాగా జిల్లా వ్యాప్తంగా 740.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. అత్యధికంగా తుంగతుర్తిలో 110.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. సూర్యాపేట జిల్లాలోని ఆయా గ్రామాలలో చెరువులు, కుంటలు నిండి అలుగు పోశాయి. గ్రామ వీధులన్నీ వరద నీటితో దర్శనమిచ్చాయి. పలుచోట్ల రహదారులు దెబ్బతిన్నాయి. అధికారులు ముందు జాగ్రత్త చర్యలను చేపట్టారు. నల్లగొండ జిల్లా పరిధిలోని మూసి ప్రాజెక్టు కు వరద తాకిడి తీవ్రమైంది. ప్రాజెక్టు నీటి సామర్థం 645 అడుగులు కాగా పూర్తిస్థాయిలో వరదనీరు వచ్చి చేరింది. 4.46 క్యూసెక్కుల నీరు నిల్వ సామర్థం కాగా ముందు జాగ్రత్త చర్యగా అధికారులు గేట్లు ఎత్తి దిగువకు నీరు విడుదల చేశారు. ఎలాంటి నష్టం వాటిల్లకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. మిర్యాలగూడెం, నాగార్జునసాగర్, నిడమనూరు, ఆలియా, త్రిపురవరం తదితర మండలాలలో కూడా భారీ వర్షం నమోదయింది. పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. తుఫాను ప్రభావంతో నల్గొండ జిల్లాలో విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. జనం అంతా గృహాలకే పరిమితమయ్యారు. నకిరేకల్ నియోజకవర్గంలో కూడా భారీ వర్షం కురిసింది. యాదాద్రి భువనగిరి జిల్లాలో కూడా తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉంది. బిజిలాపూర్ లో 13 సెంటీమీటర్లు, అడ్డగూడూరులో 12.8 సెంటీమీటర్లు, ఆత్మకూరులో 11.2 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయింది. యాదాద్రి భువనగిరి జిల్లాలో అత్యధిక వర్షపాతం ఈ మూడు చోట్ల నమోదయింది. చెరువులు, కుంటలు నిండాయి. జిల్లాల ఎస్పీ కార్యాలయాల్లో కూడా టోల్ ఫ్రీ నెంబర్లు అందుబాటులో ఉంచారు. అదేవిధంగా సూర్యాపేట, కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాలలో విపత్తు రెస్పాన్స్ ఫోర్సు బృందాలు మూడు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తేజస్ తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలు అందుబాటులో ఉండి అత్యవసర సమయంలో వెంటనే స్పందించేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు. నాలుగైదు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా పత్తి రైతులు కూడా తీవ్రంగా నష్టపోయారు. పత్తి కొనుగోలుకు సీసీఐ కేంద్రాలు ఏర్పాటు చేశారు. 8 నుంచి 12 శాతం లోపు తేమ ఉంటేనే కొనుగోలు చేస్తామని అధికారులు ప్రకటించడంతో ప్రస్తుత పరిస్థితుల్లో రైతులకు ఇబ్బందిగా మారింది. పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో ఏమి చేయాలో పాలు పోవడం లేదు. రాష్ట్రంలో 318 పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని నిర్ణయించగా ఇప్పటివరకు 72 కేంద్రాలు మాత్రమే ప్రారంభించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 23 కేంద్రాలు మాత్రమే ప్రారంభించడం జరిగింది. క్వింటాకు పత్తి మద్దతు ధర రూ. 8,100 ప్రభుత్వము నిర్ణయించింది. కానీ తుఫాను ప్రభావంతో తేమ కష్టాలు రైతులను వెంటాడుతున్నాయి. తేమ నిబంధనలను మార్చాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. పత్తి రైతులను ఆదుకోవాలని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ లలిత్ కుమార్ గుప్తాను కోరారు.

# ఏసీబీ వలలో యాదగిరిగుట్ట ఆలయ ఎలక్ట్రిసిటీ ఎస్ఈ

తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. రూ.1,90,000 లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. రామారావు గత కొన్నెండ్లుగా యాదగిరిగుట్ట దేవస్థానం ఎలక్ట్రిసిటీ విభాగంలో పలు హోదాలలో విధులు నిర్వహిస్తున్నాడు. గతంలో కూడ రామారావుపై చాల రకాల ఆరోపణలు వచ్చి సస్పెండ్ అయ్యాడు. రామారావు కూడబెట్టిన అక్రమ ఆస్తుల గురించి ఏసీబీ అధికారులు దృష్టి పెట్టినట్లు సమాచారం. ధర్మాదాయ శాఖ చరిత్రలో ఎస్.ఈ స్థాయి అధికారి, గుట్ట దేవస్థానంలో ఈ స్థాయి అధికారి ఏసీబీకి పట్టు పడడం ఇదే ప్రథమం. గద్ద కొన్నేళ్లుగా రామారావుపై అవినీతి ఆరోపణలు పెద్ద ఎత్తున రావడం సర్వసాధారణమైపోయింది. ఉప్పల్లోని మెడిప్లస్ మెడికల్ షాప్ వద్ద జరిగిన ఈ ట్రాప్ తర్వాత రామారావును యాదగిరిగుట్ట లక్షీ ్మనరసింహస్వామి దేవస్థానం లోని ప్రధాన కార్యాలయానికి తీసుకువచ్చారు. రామారావు ఇటీవల చేసిన సంతకాలు.... తీసుకున్న ప్రాధాన్యత కలిగిన అంశాలు.. తదితర వివరాలపై ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది..

# దంచి కొడుతున్న వానలు

**యాదాద్రి భువనగిరి బ్యూరో, ప్రభాతవార్త**

జిల్లా వ్యాప్తంగా వర్షాలు దంచి కొడుతున్నాయి. మొంథా తుఫాన్ ప్రభావంతో మంగళవారం రాత్రి మొదలైన వర్షాలు బుధవారం కూడా ఉధృతంగా కొనసాగి ప్రజల జనజీవనాన్ని పూర్తిగా స్తంభింపజేశాయి. వాగులు, వంకలు పొంగిపొర్లి రోడ్లు, కాలనీలు జలాశయాలుగా మారాయి. ముఖ్యంగా భువనగిరి పరిసర ప్రాంతాల్లో మూసీ వాగు ఆగ్రహం మళ్లీ ఉధృతమవడంతో ప్రజల్లో భయాందోళనలు వ్యాపించాయి. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని గుండాల, ఆత్మకూరు ,మోత్కూరు, అడ్డగూడూరు, ఆలేరు ,వలిగొండ ,రామన్నపేట ,పోచంపల్లి ,బీబీనగర్ భువనగిరి మండలాల పరిధిలోని వాగులు, వంకలు ఉదృతంగా ప్రవహిస్తున్నాయి. లో లెవెల్ వంతేనలు ఉండడంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. మూసీ ఉధృతి - పరివాహక ప్రాంతాల్లో ముంపు.... బీబీనగర్ ,వలిగొండ ,పోచంపల్లి మండలాల మధ్య నుంచి ప్రవహించే మూసి నది ఉధృతంగా ప్రవహిస్తుంది . రుద్రవెల్లి వద్ద మూసి వరదనీరు ఉగ్రరూపం దాల్చడంతో వరద నీరు ప్రవహిస్తుంది. దీంతో రెండు గ్రామాల మధ్య రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. పరిసర ప్రాంతాల్లో మూసీ వాగు నీటి మట్టం వేగంగా పెరుగుతోంది. కుంటలు, చెరువులు పొంగి సమీప పంట పొలాలు నీటమునిగాయి. పశువులను సురక్షిత ప్రదేశాలకు తరలించడానికి రైతులు ఇబ్బందులు పడుతున్నారు. వాగు వంకల దాటలేని పరిస్థితి...గుండాల- నూనె గూడెం ,మరిపరిగ సీతారాంపురం, అడ్డగూడూరు గోవిందపురం ,ఆత్మకూరు మొరిపిరాల, ఆత్మకూరు మోదుగుంట ,అనంతారం కిషన్ గూడెం, మధ్య గల కాజ్ వేలపై వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో రహదారులపై రవాణా పూర్తిగా నిలిచిపోయింది. లో లెవెల్ కాజ్‌వేలు నీటిలో మునిగిపోయి వాహనాలు ఇరుక్కుపోయాయి. కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం పడవకుండా జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ ఆదేశాల మేరకు సివిల్ సప్లై శాఖ అధికారులు అత్యవసరంగా జిలా కేంద్రం నుండి అదనపు కవర్లు పంపిస్తున్నట్లు సమాచారం. స్తంభించిన జనజీవనం...వర్షాల దెబ్బకు గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. మొబైల్ నెట్‌వర్క్ కూడా దెబ్బతింది. మార్కెట్లు మూతపడి, వ్యాపారులు తాత్కాలికంగా దుకాణాలు మూసేశారు. భువనగిరి, వంగపల్లి ప్రధాన రహదారుల్లో వర్షపు నీరు నిల్వ ఉండడంతో వాహన రాకపోకలకు ఇబ్బంది ఏర్పడింది. అధికారుల అప్రమత్తతగా ఉండాలి..జిల్లా కలెక్టర్ సమీక్ష....జిల్లా కలెక్టర్ హనుమంతరావు బుధవారం అత్యవసర వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, అన్ని శాఖల అధికారులను అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ముంపు ప్రాంతాల్లో ప్రతి కుటుంబం భద్రంగా ఉందో లేదో సర్వే చేయాలి. ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హెచ్చరించారు. రెవెన్యూ, పోలీస్, పంచాయ ీతీరాజ్ శాఖలు సంయుక్తంగా పర్యవేక్షణ ప్రారంభించాయి. అవసరమైతే పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. వ్యాధి నివారణ చర్యలు...వర్షాల తరువాత వ్యాధులు వ్యాప్తి చెందకుండా వైద్యశాఖ బృం దాలు గ్రామాల వారీగా శిబిరాలు నిర్వహిస్తున్నాయి. క్లోరిన్ టాబ్లెట్లు, మందులు, శుభ్రతా సామగ్రి పంపిణీ చేస్తున్నారు. గ్రామాల్లో చెత్త నిర్వాహణ, తాగునీటి పరీక్షలపై ప్రత్యేక బృందాలు పనిచేస్తున్నాయి. పంచాయతీ సిబ్బంది టామ్‌టామ్ ద్వారా ప్రజలకు హెచ్చరికలు ఇస్తున్నారు:వాగులు దాటరాదు, విద్యుత్ స్తంభాలకు దగ్గరగా వెళ్లరాదు, చెట్ల కింద నిలబడరాదని,ప్రజలు సైతం సోషల్ మీడియా ద్వారా ఒకరికొకరు సమాచారం పంచుకుంటున్నారు. ప్రతి ఏడాది ఇదే పరిస్థితి వస్తోంది. మూసీ పరివాహక ప్రాంతంలో ఎటువంటి శాశ్వత రక్షణ చర్యలు తీసుకోవడం లేదు. వర్షం తర్వాతే అధికారులు గుర్తు చేసుకుంటారని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూసీ వాగుపై రక్షణ గోడల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ బలోపేతం వంటి ప్రతిపాదనలు ఏటా కాగితాలపైనే ఆగిపోతున్నాయని ఆరోపిస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో వర్షాలు కురుస్తూనే ఉండటంతో వచ్చే 24 గంటలు కీలకం. మూసీ నీటి మట్టం పెరుగుతూనే ఉండడంతో అధికారులు అత్యవసర నిఘా కొనసాగిస్తున్నారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, అవసరమైతే సురక్షి త ప్రదేశాలకు వెళ్లాలని సూచించారు.

# కాంట్రాక్టర్ల గోసతీరేనా

స్థితిలోనే ఉన్నాయి. దీనికంతటికి ప్రధాన కారణం కాంట్రాక్టర్లకు బకాయిల చెల్లింపులు లేకపోవడమే. మొత్తం వందల కోట్ల రూపాయల బిల్లులు మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయన్నది అధికార వర్గాల అంచనా. ఈ బకాయిలను వసూలు చేసుకోవడంలో విఫలమైన చిన్న కాంట్రాక్టర్లు ఇప్పుడు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కొంతమంది కాంట్రాక్టర్లు అప్పులు తీర్చలేక కుటుంబ సభ్యుల ఆభరణాలు తాకట్టు పెట్టి వడ్డీలు చెల్లించాల్సిన దుస్థితికి చేరుకున్నారు. గతంలో వాగ్దానాలు చేసినప్పటికీ, ఇప్పటివరకు ప్రభుత్వ స్థాయిలో బకాయిల చెల్లింపుకు గట్టి చర్యలు కనిపించలేదు. దీంతో జిల్లా వ్యాప్తంగా బాధిత కాంట్రాక్టర్లు ప్రత్యేక ఆందోళనకు సిద్ధమవుతున్నారు. మేము ప్రభుత్వ అభివృద్ధి పనులు పూర్తి చేశాం. కానీ మూడు సంవత్సరాలుగా ఒక్క పైసా కూడా ఇవ్వలేదని, బ్యాంకులు, సప్లయర్ల ఒత్తిడిని తట్టుకోలేక నష్టాల్లో మునిగిపోయామని భువనగిరి మండలం హనుమపురం గ్రామానికి చెందిన బాధిత కాంట్రాక్టర్ నాగపురి కృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత శాఖల నుంచి ఈ బకాయిల చెల్లింపుపై ఏమైనా నిర్ణయం వెలువడుతుందా? లేదా మళ్లీ ఇదే గోస కొనసాగుతుందా? అన్న ప్రశ్నలు ఇప్పుడు యాదాద్రి జిల్లాలో చర్చనీయాంశంగా మారాయి. అభివృద్ధి పనుల వెనుక కష్టపడి పనిచేసిన కాంట్రాక్టర్ల గోస ఇప్పుడు తీవ్రమవుతోంది. మూడు సంవత్సరాలుగా బకాయిలు పెండింగ్‌లో ఉండటంతో వందలాది కుటుంబాలు అప్పుల బారిన పడి బతుకు దెరువుల కోసం తల్లడిల్లుతున్నాయి. కొందరు కాంట్రాక్టర్లు ఇప్పటికే ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డారు అన్న ఆరోపణలు సైతం లేకపోలేదు. వందల కోట్ల బిల్లులు పెండింగ్‌లోనే...జిల్లాలో వివిధ శాఖల్లో వందల కోట్ల చెల్లింపులు నిలిచిపోయాయి. తాజా మాజీ ప్రజా ప్రతినిధులు లక్షలాది రూపాయలు వెచ్చించి అనేక సంక్షేమ అభివృద్ధి పనులు చేపట్టి నిత్యం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతూనే ఉన్నారు .ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో సుమారుగా 100 కోట్లకు పైచిలుకు నిధులు వివిధ అభివృద్ధి పనులకు చెల్లించాల్సిన బకాయిలు పేరుకపోయినట్లు తెలుస్తుంది. ఈ బిల్లులు 2021 నుంచి 2024 మధ్య పూర్తి చేసిన పనులకే సంబంధించినవి. కాంట్రాక్టర్లు చెబుతున్నట్లుగాఫైల్‌లు పూర్తయ్యాయి, టెక్నికల్ ఆమోదాలు వచ్చాయి, కానీ ట్రెజరీ వద్దే ఆగిపోయాయి. ఇది ఇలా ఉంటే గత ప్రభుత్వ హాయములో పరిపాలన అనుమతులు పొంది ఎస్డిఎఫ్ గ్రాంట్ కింద గ్రామపంచాయతీ భవన నిర్మాణాలతో పాటు యూత్ భవనాల నిర్మాణాలతో పాటు మురికి కాలువల నిర్మాణాలు చేపట్టిన అనేక మంది గుత్తేదారులకు బకాయి బిల్లులు చెల్లించాల్సి ఉంది. భువనగిరి మండలం హనుమపురం గ్రామానికి చెందిన నాగపురి కృష్ణ అనే కాంట్రాక్టర్ ఎస్ డి ఎఫ్ గ్రాంట్ కింద రూ. 20 లక్షలతో గ్రామపంచాయతీ భవన నిర్మాణం, రూ. 5 లక్షలతో బీసీ భవనం,రూ. 8 లక్షలతో కురుమ సంఘ భవనం ,6.50 లక్షలతో మురికి కాలువల నిర్మాణం ,మూడు లక్షలతో స్కూల్ భవనం నిర్మాణ పనులు చేపట్టి పనులు పూర్తి చేశారు. ముచ్చటగా మూడు సంవత్సరాల గడిచిపోతున్న నేటికి నయా పైసా విడుదల చేయకపోవడంతో ఆగస్టు చివరి వారంలో నేరుగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట కుటుంబ సభ్యులతో తరలివచ్చి పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నిరాహార దీక్ష చేపట్టారు. అధికారులు స్పందించి సకాలంలో పెండింగ్ బిల్లులు చెల్లించేలా చొరవ తీసుకుంటామని హామీ ఇవ్వడంతో తాత్కాలికంగా ఆందోళన విరమించారు. దిక్కు మొక్కు లేని బిల్లుల చెల్లింపులు..జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, డ్రెయిన్‌లు, పాఠశాల భవనాలు, మిషన్ భగీరథ పైపులు వేయడం వంటి పనులు పూర్తయ్యాయి. చిన్న గుత్తేదారులు ఈ పనుల కోసం బ్యాంకు రుణాలు, ప్రైవేట్ అప్పులు, బంధువుల సహాయం తీసుకున్నారు. అయితే, బిల్లులు రాకపోవడంతో ఆ రుణాలు ఇప్పుడు వారికి శాపంగా మారాయి. ప్రభుత్వం నుంచి నిధుల ఆమోదం ఆలస్యమవుతోంది. అన్ని బిల్లులు ప్రాసెస్‌లో ఉన్నాయని, ఒకసారి ఫండ్ విడుదల అయితే చెల్లింపులు జరుగుతాయని అధికారులు కాంట్రాక్టర్లకు చెప్పి తప్పుకోవాల్సిన దుస్థితి నెలకొన్నది. బిల్లులు రాకపోవడంతో, కొత్త టెండర్లు కూడా ఆలస్యమవుతున్నాయి. పల్లె ప్రగతి, రోడ్డు మెరుగుదల, డ్రైనేజీ పనులు అన్ని నిలిచిపోయాయి. స్థానిక వ్యాపారులు, కార్మికులు, సప్లయర్లు కూడా ఈ ప్రభావానికి గురవుతున్నారు.

# మొంథా తుఫాన్ ప్రభావంతో చెట్టు కూలి వ్యక్తి మృతి

**మద్దిరాల అక్టోబర్ 29 ప్రభాతవార్త**

మొంథా తుఫాన్ ప్రభావంతో చెట్టు కూలి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని చందుపట్ల గ్రామంలో చోటుచేసుకుంది గ్రామస్తులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం తానంచర్ల గ్రామానికి చెందిన కోట లక్ష్మీనారాయణ వయసు 45 సంవత్సరాలు మద్దిరాల మండల కేంద్రంలో తన వ్యవ సాయ భూమి ఉండడం వలన వ్యవసాయ పనుల నిమిత్తం బుధ వా రం తానంచర్ల నుండి మద్దిరాలకు వెళ్తున్న క్రమంలో చందుపట్ల గ్రా మం కొత్త స్కూల్ వద్ద వర్షం వస్తుండడంతో రోడ్ సైడ్ ఉన్న చెట్టు కూలిబైక్‌పై వెళుతున్న వ్యక్తిపై పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.

ఎస్ఐ వీరన్న పోస్టుమార్టం నిమిత్తం తుంగతుర్తి ఏరియా హాస్పిటల్ కు డెడ్ బాడీని తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# నియోజకవర్గ వ్యాప్తంగా భారీ వర్షం

## .నీట మునిగిన పంట పొలాలు..

కోదాడ, అక్టోబర్ 29,ప్రభాతవార్త

ప్రభాతవార్త: బుధవారం తెల్లవారుజామున నుండి పట్టణంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పట్టణంలోని శిరిడి సాయి నగర్, శ్రీమన్నారాయణ కాలనీ, ఎర్రగుంట వాగు పరివాహ ప్రాంతం లోని నివాసాలు నీట మునిగాయి. నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల్లో వందల ఎకరాల్లోని



వరి పంట వర్షం కారణంగా నీట మునిగి అపార నష్టం వాటిల్లింది. మున్సిపల్ అధికారులు, రెవిన్యూ, విద్యుత్ సిబ్బంది, పోలీస్ , ఫైర్ అధికారులు సమిష్టిగా లోతట్టు ప్రాంతాల్లోని



ప్రజలను సురక్ష ప్రాంతాలకు తరలించారు. వర్షాభావ పరిస్థితుల్లో అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడుతున్నప్పటికీ, పట్టణంలోని ఎర్రగుంట వాగు, షిరిడి సాయి నగర్ పెద్ద చెరువు అలుగు వాగు కబ్జాలకు గురవుతున్నప్పటికీ మున్సిపల్ అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్టు ఉండడం పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని అనేక ప్రాంతాల్లో కాలువ కట్టలు, వాగులు వంకలు పెద్ద మొత్తంలో కబ్జాలకు గురైతున్నప్పటికీ సంబంధిత మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ మున్సిపల్ అధికారులు అంటి ముట్టనట్టు విహరించడం తో కబ్జాదారులు మరిన్ని కబ్జాలు చేస్తున్నారు. మండల పరిధిలోని రామలక్ష్మీ మ్రపురం, తోగర్రాయి, ఎర్రవరం, భీక్య తండా తదితర గ్రామాల్లో భారీ వర్షం కారణంగా పంట పొలాలు నీట మునిగాయి. రాగల 48 గంటల్లో అతి భారీ వర్షం ఉందని వాతావరణ శాఖ ప్రకటించడంతో రైతులు ఆందోళనకు గురి అవుతున్నారు. ప్రభుత్వం నీట



మునిగిన పంట పొలాలకు నష్టపరిహారం అందజేయాలని రైతులు వేడుకుంటున్నారు. మండల పరిధిలోని కూచిపూడి గ్రామ శివారులో వాగు అలుగుపై నుండి నీరు ప్రవహిస్తునడంతో రూరల్ పోలీసులు బారికేళ్ళను ఏర్పాటు చేసి ఆ మార్గంలో రాకపోకలు నిలిపివేశారు.

# మాదారంలో పేకాట స్థావరంపై పోలీసుల దాడి

ములకలపల్లి అక్టోబర్ 29 ప్రభాతవార్త :

మాదారంలో అక్రమంగా నడుస్తున్న పేకాట స్థావరంపై పోలీసులు మంగళవారం సాయంత్రం దాడి చేశారు. ఈ దాడిలో ఐదుగురు మహిళలు, ఒక పురుషుడు సహా మొత్తం ఆరుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, విశ్వసనీయ సమాచారం మేరకు దాడి జరిపి రూ. 5,150 నగదు మరియు ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలు కొనసాగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ ఘటనపై ఎస్సై మధుప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పత్తి, మిర్చి వరి పంటలకు తీవ్ర నష్టం

కారేపల్లి, అక్టోబర్ 29 ప్రభాతవార్త

మొంథా తుఫాను ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల ఫలితంగా సింగరేణి మండలంలో రైతులను కంట కన్నీరు పెట్టిస్తున్నాయి . బుధవారం ఉదయం 6 గంటలకు వర్షం సుమారు ఎనిమిది గంటలకు పైగా తెలిపి లేకుండా భారీ వర్షం కురిసింది . వరి సాగు చేసిన రైతులకు తుఫాన్ తీవ్రతతో భారీ నష్టం మిగిల్చింది. అనేక ప్రాంతాల్లో ఈదురగాళ్ల ప్రభావంతో వరిచేలు చాప చుట్టినట్టు పడిపోయాయి. పోలంపల్లి గ్రామపంచాయతీ పోలంపల్లి గ్రామంలో తుఫాను ఈదురు గాలుల వల్ల వల్ల భారీ చింత చెట్టు వేర్లతో సహా పడిపోవడంతో విద్యుత్ స్తంభాలు విరిగిపోయినవి.ఇకపోతే పత్తి చేలు పూత పిందె దశకు వచ్చిన తరుణంలో భారీ వర్షాలు తీవ్ర విఘాతాన్ని మిగిల్చాయి వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టిన రైతులు కన్నీరు మున్నీరుగా రోదిస్తున్న తీరు . మండలంలో ఈ వ్యవసాయ సీజన్లో రైతులు మిర్చి సాగు తగ్గించి పత్తి వరి పంటలు సేద్యం చేశారు కొన్ని చేలల్లో వర్షపు నీరు నిలిచి పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. గత ఏడాది మిర్చి వంట సాగుచేసి వేలాదిరూపాయలు పెట్టుబడులు పెట్టిన రైతులు దిగుబడులు రాక పెట్టన పెట్టుబడులు రాక ఆర్థికంగా తీవ్ర నష్టాల పాలయ్యారు. ఇటీవల గత నెల రోజులకు పైగా రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో ఇబ్బంది



పడ్డ రైతాంగం ఒకేసారి కుండపోత వర్షం కొడవడంతో సాగుచేసిన పంట చేలు పడిపోయి నష్టాన్ని మిగిల్చాయి పత్తి సాగుచేసిన రైతులకు పంట ఏపుగా ఎదిగి పత్తి తీసే దశలో ఈ భారీ వర్షం రైతులను కోలుకోలేని దెబ్బతీసింది. వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతు సంఘాలు కోరుతున్నాయి. ప్రభుత్వం పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు వీలైనంత త్వరగా నష్టపరిహారం చెల్లించాలని బాధిత రైతులు కోరుతున్నారు

# చెరుకు రైతుల సమస్యలు పరిష్కరించని కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు

వైరా టౌన్ అక్టోబర్ 29 ప్రభాతవా

చెరుకు రైతుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని చెరుకు రైతుల సంఘం అఖిలభారత అధ్యక్షులు డి రవీంద్రన్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ , చెరకు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు లు అన్నారు. రాష్ట్రం లో వ్యవసాయ సీజన్ కు చెరుకు సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గిపోతుంది. 2014 15 ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినప్పుడు తెలంగాణ రాష్ట్రంలో 1,25,000 ఎకరాల విస్తీర్ణంలో సాగు కాగా 2025 26 వ సీజన్లో కేవలం 50 వేల ఎకరాల లోపు మాత్రమే సాగు అవుతుంది. తెలంగాణ రాష్ట్రం లో మొత్తం సాగు విస్తీర్ణం 1కోటి 32 లక్షల ఎకరాల్లో చెరుకు 0.5 శాతం కూడా లేదు.కేంద్ర ప్రభుత్వం



అనుసరిస్తున్న విధానాల మూలంగా చెరుకు సాగు రైతులకు గిట్టుబాటు కాకపోవటం, వర్షాభావ పరిస్థితులు, కోతుల సమస్యతో సాగు ఖర్చులు పెరిగి, కూలీల కొరత నేపథ్యంలో చెరకు సాగు తగ్గింది. గతంలో చెరుకు టన్ను కి 8.5 పంచదార రికవరీ పై ధర !! నిర్ణయించగా మొదట 9.5 !!కు నేడు 10.5!! రికవరీ బేస్ పై ధర నిర్ణయం మూలంగా రైతులకు 8.5!! పైన ఉన్న రికవరీ కి అదనంగా డబ్బులు చక్కర పరిశ్రమ చెల్లించాల్సి ఉండగా 10.5 కు పెంచ డంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. వర్షాభావ పరిస్థితుల్లో, తెగుళ్ళు వైరస్ లు కారణంగా రికవరీ తగ్గి రైతులు వచ్చే డబ్బు లో కోత పడింది. దేశవ్యాప్తంగా చెరకు దిగుబడులు తగ్గాయి. రాష్ట్రం లో 12 చెక్కెర పరిశ్రమలు ఉండగా కేవలం 7 మాత్రం ఈ సీజన్లో క్రషింగ్ కి అవకాశం ఉంది, నేడు ,25 నుంచి 50 వేల టన్నుల అవకాశం ఉంది. సాగు విస్తీర్ణం తగ్గుదల వలన వీటి భవిష్యత్తు కూడా ప్రమాదం లో ఉందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నిజాం షుగర్ పరిశ్రమలు పునరుద్ధరణ ప్రయాత్నాలు జరిగినా ఆశించిన స్థాయిలో సాగు లేదు అని అన్నారు . రాంబాబు మాట్లాడుతూ.. చెరకు టన్ను ధర రూ 5000 నిర్ణయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం చెరకు టన్ను కు రూ 1000 బోనస్ చెల్లించాలి అధిక దిగుబడులు వచ్చే విత్తనాలు రైతులకు అన్నారు

## నేరాలు-దారుణాలు

# పొంగి పొర్లుతున్న చెరువులు వాగులు

చిలుకూరు, అక్టోబర్ 29, ప్రభాతవా



బ్తంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా మెంత తుఫాన్ వల్ల చిలుకూరు మండలంలోని చెరువులు, వాగులు పొంగిపొర్లి చెరువుల నుండి అలుగులు పోస్తున్నాయి. ఏడతెరపకుండా కురుస్తున్న భారీ వర్షాలకు చిలుకూరు అంతర గంగా వాగు ద్వారా నారాయణపురం చెరువులోకి భారీగా వరద చేరింది. ముంత తుఫాన్ ప్రభావంతో వరి పంట పొలాలన్నీ నీటమునిగాయి. అప్పులు చేసి పండించిన పంట నీట మునగడంతో రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారులు సర్వే చేపట్టి నష్టపోయిన రైతులను ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని పలువురు రైతు సంఘం నాయకులు కోరారు. ప్రమాదాల బారిన పడకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

## నమిల సమీపంలో రూ. 2.5 లక్షల 18 మేకలు చోరీ

.... రాజపేట, అక్టోబర్ 29, ప్రభాతవార్త :

రాజపేట మండలం నమిల గ్రామ పరిధిలోని పూలోని భాయి సమీపం లో మంగళవారం అర్ధరాత్రి 18 మేకలు చోరీకి గురయ్యాయి. బుధవారం బాధిత రైతు పులి బాలరాజు, పులి చంద్రమోళి లు వివరాలు తెలిపారు. మేకల దొడ్డిలోని 18 మేకలను ప్రత్యేక వాహనంలో అర్ధరాత్రి 12 గంటల తర్వాత గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేసినట్లు తెలిపారు. ఈ విషయాన్ని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా బొందుగుల సమీపంలోని సీసీ కెమెరా ఫుటేజ్ లో పరిశీలించగా సుమారు అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో ప్రత్యేక వాహనంలో మేకలు తరలించినట్లు తెలుస్తుందని పులి చంద్రమోళి చెప్పారు. ఈ విషయంపై పోలీసులు దర్యాప్తు ప్రారంభిస్తున్నారు. సుమారు 2 లక్షల 50వేల రూపాయల విలువైన మేకలు చోక్రి గురైనట్లు పులి చంద్రమోళి చెప్పారు.

## మృతి చెందిన పాస్టేట్ చైర్మన్ చిరంజీవికి నివాళులర్పించిన బిషప్, పాస్టర్లు

కామేపల్లి, అక్టోబర్ 29 ప్రభాతవార్త:

అనారోగ్య కారణాలతో మృతి చెంది పాస్టేట్ చైర్మన్ రెవ.దార చిరంజీవికి వారి స్వగ్రామమైన కామేపల్లి మండలం కొత్త లింగాల గ్రామంలో డోర్నకల్ బిషప్, 40 మంది చర్చి పాస్టర్లు పూలమాలవేసి మంగళవారం నివాళులర్పించారు. డోర్నకల్ అధ్యక్ష మండలం బిషప్ ఆర్ టీ.రెండ్ డాక్టర్ పద్మారావు,డోర్నకల్ అధ్యక్ష మండలం,ఖమ్మం గ్రూపులో పనిచేస్తున్న పాస్టర్స్ 40 మంది నివాళులర్పించారు. చిరంజీవి మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.చిరంజీవి పరిచర్య చేసిన ఖమ్మం గ్రూప్ నుండి 1000 మందికి పైగా సంఘస్తులు కూడా పాల్గొని సంతాపంతెలిపారు.

## తప్పిన పెను ప్రమాదం..

.!కొణిజర్ల అక్టోబర్ 29 ప్రభాత వార్త :

మండల పరిధిలో లాలాపురం వద్ద పగిడేరు వాగు పొంగి ప్రవహిస్తుండడంతో ఓ ఇద్దరు వ్యక్తులు పోలుసులు చెప్తున్నా కూడా బైక్ పై వాగు దాటే ప్రయత్నం చేస్తుండగా, వాగు ఉదృతికి కొట్టుకుపోతుంటే, అదే సమయంలో నిమ్మవాగు దగ్గర డీసీఎం వ్యాన్ ఘటన దగ్గరికి వెళ్తున్న రెస్క్యూ టీమ్ వారు అందుబాటులో ఉండి కాపాడడంతో తృటిలో పెను ప్రమాదం తప్పింది.అదే నిమిషం ఆలస్యమై ఉంటే వ్యాన్ డ్రైవర్కి పట్టిన గతే పట్టేదని ప్రజలు, పోలుసులు హెచ్చరించి, అపాయం ఉందని తెలిసి కూడా మితిమీరిన అత్యుత్సాహం ప్రదర్శించడం వల్లే ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుందని తెలిపారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

కారేపల్లి అక్టోబర్ 29 ప్రభాతవార్త

ఉసిరికాయలపల్లి మాజీ ఎంపీటీసీ మూడు జ్యోతి అత్త జమిలి ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే లవుడియా రాముల నాయక్ బుధవారం కుటుంబాన్ని పరామర్శించారు. ఈ. కార్యక్రమంలో మాజీ వైరా ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి జగన్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ రావురిశ్రీనివాసరావు, సొసైటీ వైస్ చైర్మన్ ధరావత్ మంగీలాల్, మాజీ ఎంపీటీసీలు ధరావత్ పాండే నాయక్ , పెద్ద పోయిన ఉమా శంకర్, భాగం రూప నాగేశ్వరరావు, పాల్గొన్నారు

# ఎస్సీ, బీసీ కాలనీలు జలమయం

## నీటి మళ్లింపు చర్యలతో తొలగిన ఇబ్బంది

*నడిగూడెం, అక్టోబర్ 29, ప్రభాతవార్త*

:మొంథా తుఫాన్ మండలంలో తీవ్ర ప్రభావాన్ని చూపింది. బుధవారం ఉదయం ప్రారంభమైన వర్షం మధ్యాహ్నం రెండు గంటల వరకు కురిసింది. వీధులన్నీ వరదమయమయ్యాయి. ఎక్కడ చూసినా నీరు పొంగిపొర్లింది. మురుగు కాలువల పై నీరు ప్రవహించింది. వర్షపు నీరు వీధుల్లో చేరడంతో రాకపోకలకు ఇబ్బంది కలిగింది. చౌదరి చెరువు నీరు వాగు ద్వారా ప్రవహించడంతో నడిగూడెంలో ఎస్సీ, బీసీ కాలనీలు జలమయమయ్యాయి. పలువురు గృహాల్లోకి నీరు చేరింది. దీంతో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. భారీ వర్షాలు కురిసినప్పుడల్లా చౌదరి చెరువు నీరు బిసి, ఎస్సీ కాలనీలకు వాగు ద్వారా ప్రవహించడంతో ప్రజలకు ఇబ్బంది కలుగుతుంది. స్పందించిన అధికారులు, కాలనీవాసులు వెంటనే సహాయక చర్యలు



చేపట్టారు. వరద నీరు మళ్లింపు చర్యలు విజయవంతంగా పూర్తి చేశారు. ప్రొక్లేన్ సహాయంతో కాల్వలను వెడల్పు చేసి సారంగేశ్వర చెరువుకు నీరు చేరేలా చర్యలు తీసుకున్నారు. దీంతో కొంతమేరకు వరద ప్రవాహం తగ్గింది.



ఎస్సై అజయ్ కుమార్, కాలనీవాసులు, పలువురు అధికారులు ఈ సహాయక చర్యల్లో పాల్గొన్నారు. చౌదరి చెరువు నీరు వాగు ద్వారా ప్రవహించడం తప్ప వేరే మార్గం లేకపోవడంతో భారీ వర్షాలు కురిసినప్పుడల్లా ఎస్సీ, బీసీ కాలనీలు జలమయం అవుతున్నాయి. స్థానిక గ్రామపంచాయతీ వద్ద ప్రధాన రహదారిపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి నీరు నిల్వ ఉండి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. వర్షం కురిసినప్పుడల్లా గుంతలు పెద్దగా కావడంతో సమస్య తీవ్రమోతుంది. అదేవిధంగా స్థానిక బ్యాంకు సమీపంలో రహదారిపై పలుచోట్ల గుంతలు పడడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారి వాహన చోదకులు ఆందోళన చెందుతున్నారు. తెలియని వాహన చోదకులు గుంటల్లో గుద్దుకొని ఇబ్బందులు పడుతున్నారు.

# మండలంలో తుఫాను బీభత్సం నీట మునిగిన వరి పొలాలు

*నడిగూడెం, అక్టోబర్ 29, ప్రభాతవార్త*

:మొంథా తుఫాన్ మండలంలో ప్రభావం చూపింది. ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షానికి వరి పంట నీటిపాలైంది. మండలంలోని వివిధ గ్రామాలలో వరద తాకిడికి వరి పొలాలు నీట మునిగి ఎందుకు పనికి రాకుండా పోయాయి. అన్ని గ్రామాలలో ఇదే పరిస్థితి నెలకొంది. చేతికొచ్చే సమయానికి తుఫాన్ ప్రభావానికి వరి పైర్లు నేలకొరిగాయి. పరిస్థితిని చూసి రైతన్న దిగాలు చెందుతున్నారు. పెట్టిన పెట్టుబడి బూడిదలో పోసిన పన్నీరు అయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంత నష్టం జరిగిందో వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్ర పర్యటన చేస్తూ అంచనా వేస్తున్నారు. మండలంలో ఎన్ని ఎకరాలలో సాగు చేశారు ఎంత పంట నష్టం జరిగింది వివరాలు సేకరిస్తున్నారు. జరిగిన పూర్తి నష్టం వివరాలు ఇంకా తెలియ రాలేదు. వ్యవసాయ పొలాల్లో నీరు నిల్వ ఉంది. ఆరితే కానీ తిరిగి వరి పొలాల పరిస్థితి అర్థం కాదు. చెరువుల నుండి వరద నీరంతా పొలాల పైకి ప్రవహించడంతో మునిగిపోయాయి. మండలంలోని నడిగూడెం, రామాపురం, చెన్నకేశవపురం, కరివిరాల,





రత్నవరం, తెల్లబెల్లి, శ్రీరంగాపురం తదితర గ్రామాలలో చెరువులు నిండి అలుగు పోస్తున్నాయి. రామాపురం చెరువు నిండి అలుగు అలుగు పోస్తుంది. నీరు కొమరబండ మేజర్ కాలువలోకి నిర్వహిస్తుంది. సంబంధిత శాఖ అధికారులు పరిస్థితిని బుధవారం సమీక్షి ంచారు. అలుగు నీరు ఎటు ప్రవహిస్తుందో తెలుసుకుని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పంట చేతికొచ్చేటప్పుడు ఎప్పుడు ఇలాంటి పరిస్థితి ఏర్పడలేదని రైతులు అంటున్నారు. ఆరు మాసాలుగా కష్టపడ్డది అంతా వృధా అయ్యిందని బోరున విలపిస్తున్నారు. వ్యవసాయ పొలాలకు ఎటు చూసినా వరద నీరే కనిపిస్తుంది. పత్తి పంట కూడా దెబ్బతింది. తీవ్రంగా నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో దాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. కల్లాలలో ఉన్న ధాన్యం తడిసిపోయింది. ధాన్యం రంగు మారితే తమ పరిస్థితి ఏంటని రైతులు లబోదిబోమంటున్నారు. ఈ వానాకాలం పంటపై ఆశ వదులుకున్నామని పెట్టిన పెట్టుబడి వృధా అయిందని వాపోతున్నారు. కాగా నడిగూడెం చౌదరి చెరువు అలుగు పోస్తుంది. అలుగు నీరంతా ఎస్సి, బీసీ కాలనీల మీదుగా సారంగేశ్వర చెరువుకు చేరుతుంది. రెండు కాలనీలు జలమయమయ్యాయి. ఆయా కాలనీలో గృహాల్లోకి నీరు చేరుతుంది. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారు. తాసిల్దార్ రామకృష్ణారెడ్డి, ఎంపీడీవో మల్సూర్, ఎస్సై అజయ్ కుమార్ తదితరులు పరిస్థితిని సమీక్షి స్తున్నారు. ఎలాంటి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. నడిగూడెం చెరువు అలుగు వస్తున్న నేపథ్యంలో రాకపోకలు నిలిచిపోయాయి. అధికారులు రాకపోకలను నిలిపివేశారు. ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు.

## నష్టపరిహారం మంజూరు చేయాలి

*నడిగూడెం, అక్టోబర్ 29, ప్రభాతవార్త :*

మొంథా తుఫాన్ ప్రభావంతో వరి పొలాలన్నీ నీట మునిగినందున రైతాంగాన్ని ఆదుకోవాలని, ఎకరానికి 25 వేల రూపాయలు నష్టపరిహారము మంజూరు చేయాలని భారత రాష్ట్ర సమితి నడిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు భోనగిరి ఉపేందర్ కోరారు. రైతులు పూర్తిగా నష్టపోయి కన్నీరు మున్నీరు అవుతున్నారు. అకాల వర్షానికి పంట దిగుబడి తగ్గి రైతులు అప్పుల పాలు అయ్యే పరిస్థితి నెలకొందన్నారు. ఎకరానికి పది బస్తాలు కూడా దిగుబడి వచ్చే పరిస్థితి లేదన్నారు. వ్యవసాయ శాఖ అధికారులతో క్షేత్రస్థాయిలో సర్వే చేపట్టి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వెంటనే పరిహారము మంజూరు చేయాలని ఉపేందర్ కోరారు.

## నేలకొరిగిన వరి పంట పొలాలు

*మునగాల, అక్టోబర్ 29, ప్రభాతవార్త :*

తుఫాన్ కారణంగా వరి పంట పొలాలు నేలకొరిగిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. గత ఆరు నెలలుగా పెట్టిన పెట్టుబడులు చేతికొచ్చే టైంలో రైతు కండ్ల ముందు నేలకు వరగడంతో పంట దెబ్బ తినే అవకాశం ఉందని పలు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల వ్యాప్తంగా సుమారు 18 వేల ఎకరాల పైబడి వరి పంట సాగు చేసినట్లు వ్యవసాయ అధికారులుతెలుపుతున్నారు. తుఫాన్ కారణంగా సుమారు 4 వేల ఎకరాల వరకు నేలకొరిగినట్లు అంచనాలు తెలుస్తున్నాయి. కలకోవ, నేలమర్రి ,తాడువాయి, మాధవరం, గణపవరం, కొక్కిరేణి , బారాఖత్ గూడెం, ముకుందాపురం, రేపాల, నరసింహుల గూడెం, మునగాల గ్రామాల్లో భారీ స్థాయిలో వరి పంటలు నేలకొరిగినట్లు పలు రైతులు వాపోతున్నారు. సుమారు ఎకరాకు 30 నుంచి 35 వేల పెట్టుబడి పెట్టిన రైతులకు పంట చివరి దశలో కోసే సమయంలో వర్షాభావ ప్రభావం తీరని ఆవేదన మిగులుస్తుందన్నారు.

## నడిగూడెం లో వరద సహాయక చర్యలు



*నడిగూడెం, అక్టోబర్ 29, ప్రభాతవార్త :*

తుఫాన్ ప్రభావానికి సారంగేశ్వర చెరువు నిండి అలుగు పోయడంతో మండల కేంద్రమైన నడిగూడెం బీసీ, ఎస్సీ కాలనీ తో పాటు సగం ఊరు జలదిగ్బంధనంలో ఉండిపోయింది. గృహాల్లోకి నీరు చేరింది. రెండు కాలనీలు జలమయమయ్యాయి. దీంతో గ్రామం మీదకు వరద తాకిడి రాకుండా జెసిబి సహాయంతో స్థానికులతో కలిసి చాకిరాల రత్నవరం వెళ్ళు రహదారికి గండిపెట్టించి దిగువకు నీళ్ల వెళ్లే విధంగా మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ సహాయక చర్యలు చేపట్టారు. అధికారులకు సమాచారం ఇచ్చి అధికారితో కలిసి వరద ప్రాంత లో పర్యటించారు, తాసిల్దార్ రామకృష్ణారెడ్డి ఎంపీడీవో మల్సూ ఎంపీడీవో మల్సూర్ నాయక్ర్ నాయక్ ఎస్సై జి అజయ్ కుమార్ ఆర్ ఐ గోపాలకృష్ణ మల్సూర్ ఎంపీ ఓ విజయలక్ష్మి ్మ కార్యదర్శి ఉమా జిపిఓ సిహెచ్ కోటయ్య మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు దున్న శ్రీను పాతకోట్ల శ్రీను మాజీ వార్డ్ నెంబర్లు లింగయ్య రాము విజయ రామారావు సురేష్ నాగరాజు అర్జున్ ప్రవీణ్ బాలాజీ నాయక్ అభిమన్యు శ్రీకాంత్ లక్ష్మయ్యదనా చారి నవీన్ శ్రీను సందీప్ విజయ్ ఆనంద్ భాను సతీష్ గోపి రియాజ్ అక్రమ్ కిషోర్ రఫీ దనాచారి సందీప్ పాల్గొన్నారు.

## కోదాడ




## అప్రమత్తంగా ఉండాలి

*నడిగూడెం, అక్టోబర్ 29, ప్రభాతవార్త*



:మొంథా తుఫాన్ ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు జిల్లాలో, కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాలలో సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు గ్రామాలు, పట్టణాలలో ప్రజల అందుబాటులో ఉండి సమన్వయంతో పనిచేసే ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడాలన్నారు. లోతట్టు ప్రాంత ప్రజలు సురక్షి తమైన ప్రాంతాలకు తరలి వెళ్లాలని సూచించారు. ప్రమాదకరంగా ఉన్న వాగులు వంకలు కాలువలు చెరువులు కుంటల వద్దకు ఎవరు వెళ్లకుండా చూడాలన్నారు. శిథిలమైన భవనాలలో ఉండవద్దన్నారు. విద్యుత్ వైర్లు ట్రాన్స్ఫార్మర్లు మోటార్లు విద్యుత్ స్తంభాలను తాకవద్దని ప్రజలు, రైతులకు వారు సూచించారు. అత్యవసరమైతే తప్ప గృహాల నుండి బయటకు రావద్దన్నారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఈ మేరకు అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.

## మండలంలో పలు గ్రామాలకు రాకపోకలు నిలిపివేత

*మునగాల అక్టోబర్ 29, ప్రభాతవార్త*



మండల పరిధిలోని పలు గ్రామాలకు రాకపోకలు నిలిపివేసినట్లు తాసిల్దార్ సరిత ఎంపీడీవో రమేష్ దీన్ దయాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొంథా తుఫాన్ కారణంగా పెరిగిన నీటితో రహదారులు ఇబ్బందికరంగా ఉన్న చోట నిలిపివేసినట్లు తెలిపారు. మాధవరం నుంచి నేలమర్రి, తాడ్వాయి నుంచి వెంకటరాంపురం, కలకోవ నుంచి జగన్నాథపురం, వెళ్లేదారులు నిలిపివేశామన్నారు. మండల ప్రజలు అత్యవసర సమయాల తప్ప చిన్న పాటి పనులకు బయటకు వెళ్ళవద్దన్నారు. తుఫాన్ ప్రభావం కారణంగా ఎలాంటి ఇబ్బందులు ఆయన హెల్ప్ లైన్ సెంటర్కు ఫోన్ చేసి ప్రభుత్వ అధికారుల సేవల పొందాలన్నారు. అప్రమత్తంతో ప్రజలు మెలగాలన్నారు. మండల వ్యాప్తంగా వరి పొలాలు నేలకొరకడం తప్ప ఎలాంటి పాక్షి క పూర్తిస్థాయిలో ఇబ్బందులు కాలేదు అన్నారు. ఇండ్ల ఇబ్బంది ఉన్న వారిని సురక్షి త ప్రాంతాలకు తరలించి తాత్కాలికంగా వారికి నివాసం కల్పించినట్లు తెలిపారు.

## నేలకొరిగిన పంట పొలాలు-రైతన్న గుండెల్లో గుబులు

*అనంతగిరి అక్టోబర్ 29 ప్రభాత వార్త:*



ఆరుగాలం కష్టపడి పండించిన పంట గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పంట పొలాలు నేలకొరిగినాయి. మండల వ్యాప్తంగా గ్రామాల్లో వర్షం కారణంగా ఈదురు గాలులకు పంటలు బాగాదెబ్బ తిన్నాయి.వానకాలం పంటలపై పంట సీజన్ మొదలుకొని నేటి వరకు ప్రకృతి సహకరించక రైతులు ఆందోళన చెందుతున్నారు.ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి దక్కుతుందో దక్కదో అని రైతులు గుబులు చెందుతున్నారు.వాతావరణం సహకరించక పంటలు నేలకొరవడంతో రైతులు దిక్కు తోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు.లక్షలకు లక్షలు పెట్టుబడి పెట్టి తీరా చేతికందే సమయంలో పంట చేతికి అందకుండా పోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.ఎలాంటి జీవనదారం లేని కొంతమంది కౌలు రైతులుగా మారి అప్పులు తెచ్చి పంట పొలాలను సేద్యం చేస్తున్నారు.అలాంటి కౌలు రైతులు నేడు పంట చేతికి అందేలా లేదని గగ్గోలు పడుతున్నారు.పెట్టిన పెట్టుబడి సైతం చేతికి వస్తుందా! రాదా! అని రైతులు ఆందోళన చెందుతున్నారు.రాష్ట్ర ప్రభుత్వం నష్టపోయిన పంట పొలాలకు

# నాట్కో కార్మికుల సమస్యల సామరస్య పరిష్కారం

*హాలియా (నాగార్జునసాగర్) ప్రభాతవార్త . అక్టోబర్, 29:*

రెండు నెలలుగా నాగార్జున సాగర్ లోని నాట్కో ఫార్మా కంపెనీలో క్యాజువల్ లేబర్ గా పని చేస్తున్న కార్మికుల పలు విధాలుగా నిరసన వ్యక్తం చేస్తూ తమ సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న ఆందోళనలో భాగంగా బుధవారం నాడు సిపిఎం పార్టీ మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి అధ్యక్షతన ఫార్మా కంపెనీ యాజమాన్యం లక్ష్మీ నారాయణ, వీరనారాయణ, రంజిత్, నారాయణలతో చర్చలు జరిపి కార్మికుల సమస్యలను సామరస్య వాతావరణంలో పరిష్కరించినట్లుగా సి ఐ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి తెలిపారు. బుధవారం నాగార్జునసాగర్ లోని నాట్కో ఫార్మా యాజమాన్యంతో చర్చలు జరిపిన అనంతరం మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు





తుమ్మల వీరారెడ్డి లు మాట్లాడుతూ నాగార్జునసాగర్ కు చెందిన నాట్కో క్యాజువల్ కార్మికులు రెండు నెలలుగా తమ డిమాండ్ల పరిష్కారం కోసం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో ఇప్పటికే రెండు మూడు సార్లు నాట్కో ఫార్మా కంపెనీ యాజమాన్యంతో చర్చలు జరిపి చివరగా బుధవారం నాడు నాట్కో ఫార్మా యాజమాన్యంతో శాంతియుత వాతావరణంలో సామరస్యంగా క్యాజువల్ కార్మికుల డిమాండ్ల పరిష్కారానికి ఒప్పందం కుదిరింది అన్నారు. పర్మినెంట్ ఉద్యోగుల తో పాటు క్యాజువల్ కార్మికులకు కూడా సెలవులు, బీమా, బోనస్, ఎడ్యుకేషనల్ అలవెన్స్, ఈ ఎస్ ఐ సౌకర్యాన్ని కోల్పోతున్న కార్మికులకు మెడికల్ క్లైమ్ వర్తింపు అయ్యే విధంగా బెనిఫిట్స్ ల తో పాటు సమ్మెలో పాల్గొన్న రెండు నెలల వేతనాలు కూడా చెల్లించి విధంగా యాజమాన్యం ఒప్పుకుందన్నారు. దీనితోపాటు ఫార్మా కంపెనీలలో అవసరం ఉన్న యూనిట్లలో భవిష్యత్తులో క్యాజువల్ కార్మికులను పర్మినెంట్ చేసే అవకాశం కూడా ఉందన్నారు. వీరితోపాటు సిఐటియు జిల్లా నాయకులు ఎస్. కె బషీర్, నాట్కో ఫార్మా క్యాజువల్ కార్మిక నాయకులు జటావత్ అనిల్, పి అంజి, కత్తి శీను,




## తుంగతుర్తి చెరువుకు గండి

### 150 ఎకరాలకు పైగా పంట నష్టం

*పెద్దవూర, అక్టోబర్ 29 ప్రభాతవార్త*



గత రెండు రోజులుగాకురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని తుంగతుర్తి గ్రామంలోని చెరువుకు గండి పడింది. దీంతో నీరు వృధాగా క్రిందికి వెళ్తుంది. భారీ వర్షాలు పడడంవల్లపై నుండి వరద ఉధృతంగా రావడంతో వరద కాలువ బ్రిడ్జి సమీపంలో చెరువుకు గండిపడి నీరు వరి పొలాల మీదుగా క్రిందికి వెళ్తుంది. సుమారు 150 ఎకరాలు వరి నీటిలో మునిగిపోయింది. అలాగే పెద్దవూర నుండి గర్నె కుంటకు వెళ్లే దారిలో ఉన్నటువంటి పెద్దవూర బ్రిడ్జి మీదగా వరద ఉధృతి కొనసాగుతుండడంతో గర్నెకుంట పెద్ద వూర రాకపోకలు బంద్ అయ్యాయి. బట్టు గూడెం గ్రామం వద్ద బ్రిడ్జిపైకూడా వరద అధికంగా ప్రవహిస్తుండడంతో వేల్మగూడెం, చేపూరు, గుర్రంపొడు వెళ్లే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

# కృష్ణా నదిలో గల్లంతైన వలలు పడవలు

## ఏడాదిలోనే రెండుసార్లు గల్లంతు

*హాలియా (నాగార్జునసాగర్) ప్రభాతవార్త అక్టోబర్ 29*

నాగార్జునసాగర్ లో మొంథా తుఫాను ప్రభావం తో కృష్ణా నదిలో గల్లంతైన మత్స్యకారుల వలలు పడవలు, బుధవారం నాగార్జునసాగర్ మత్స్యకారులు తెలిపిన వివరాల ప్రకారం నందికొండ మున్సిపాలిటీ పరిధిలో మొంథా తుఫాను తీవ్రంగా కొనసాగుడంతో కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో కృష్ణమ్మ అలలు భారీగా ఎగిసపడడంతో మంగళవారం సాయంత్రం నుంచి కృష్ణ నదిలో చేపల వేటకు వెళ్లేందుకు వీలు కాకపోవడంతో బుధవారం సాయంత్రం నది ప్రాంతం వద్దకు వెళ్లి చూడగా నదిలో చేపల కోసం వేసిన వలలు అలాగే నది ఒడ్డున పెట్టిన వలలు పడవలు మర బోట్లు గల్లంతయినట్లు తెలిపారు, ఈ సందర్భంగా నాగార్జునసాగర్ మత్స్యకారుల సంఘం



అధ్యక్షులు రమణ మాట్లాడుతూ నాగార్జునసాగర్ కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో చేపల వేట చేస్తూ సుమారు రెండు వేల మంది మత్స్యకారులు జీవనం కొనసాగిస్తున్నామ న్నారు, ఈ ఏడాది లో ఆగస్టు నెలలో నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు భారీగా వరద నీరు రావడంతో ఆ వరద తాకిడికి మత్స్యకారుల వలలు పడవలు కృష్ణా నదిలో గల్లంత య్యాయి, మరల మంగళవారం సాయంత్రం వచ్చిన మొంథా తుఫాను కారణంగా మరోసారి భారీగా వలలు పడవలు అలల తాకిడికి గల్లంతయ్య అన్నారు, ఈ ఏడాదిలో రెండుసార్లు వలలు పడవలు గల్లంతు కావడంతో మరింత ఆందోళనకు గురయ్యామన్నారు, ఈ నేపథ్యంలో ప్రభుత్వం మత్స్యశాఖ అధికారులు స్పందించి నష్టపోయిన మత్స్యకారులకు వలలు పడవలు, అందించి మా మత్స్యకార కుటుంబాలను ఆదుకోవాలని ఆయన కోరారు, ప్రతి ఏడాది కృష్ణానదిలో అనేకమంది వలలు పడవలు కోల్పోతున్నాం, గత ఏడాదిలో మత్స్యకారుల సంగం ఇంజన్ బోటు నదిలో గల్లంతయింది, కానీ మత్స్యశాఖ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ఎలాంటి స్పందన లేదు, కనీసం ఈసారైనా మా మత్స్యకారుల కుటుంబాలను ఆదుకోవాలి ఆయన అన్నారు, వలలు పడవలు కోల్పోయిన వారు, ముసల్య, అప్పలరాజు, సత్యరావు, రాజు, నాగరాజు, దేవుడు, యేసు, మసేను, రాజు, కాషరావు, రాజారావు, కొండ, శివ, శ్రీను, తది తరులు. ఉన్నారు.

## కుంట పోత వర్షాలతో జనజీవనం అస్తవ్యస్తం





*త్రిపురారం, అక్టోబర్ 29. ప్రభాతవార్త:.*

మొంథా తుఫాన్ ప్రభావంతో గత మూడు రోజులుగా మండలంలో కురుస్తున్న భారీ వర్షాలతో జనజీవనం అస్తవ్యస్తమైంది. మండలంలోని పలు గ్రామాలలో చెరువులు కుంట లు నిండుకుండలను తలపిస్తూ అలుగులు పోస్తున్నాయి. దీంతో లో లెవెల్ కల్వర్ట్స్ పై వరద నీరు అధికంగా ప్రవహించడంతో పరిసర గ్రామాల ప్రజలకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు జరుగుతున్నట్లు పలువురు పేర్కొన్నారు. అదేవిధంగా మండలంలోని అనేక గ్రామాలలోవరి, పత్తి కంది తదితర వాణిజ్య పంటలకు తీవ్ర నష్టం ఏర్పడింది. కుండ పోత వర్షాలతో ఆయా పంటలు నేలకొరిగి రైతులకు కడగండ్లు మిగిల్చాయి. పంటలు చేతికొచ్చే తరుణంలో జరిగిన విపత్కర పరిస్థితుల్లో రైతులు దిక్కుతోచక ఆందోళన చెందుతున్నారు. వరి పంట కోతకొచ్చే సమయంలో నీట ముడగడంతో పండిన ధాన్యం మొలకెత్తి వాటిపై వరదనీరు ప్రవహిస్తుంది. పత్తి పంటలు తీవ్రమైన వర్షానికి పత్తి గుళ్ల ళ్లో నీళ్లు చేరి అది కాస్త వర్షార్పణమయింది. పంట నష్టం పై రైతులు గుబులు తో ఉంటూ దై న్యంగా చూస్తున్నారు. బుధవారం ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలతో మండలములో 34.0 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. ఇంకా రెండు రోజులు వాతావరణంలో జరుగుతున్న మార్పులకు అనుగుణంగా ఇదే పరిస్థితి ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో రైతుల్లో ఆందోళన అధికమైంది.

## నిడమనూరు ఎంపీడీవో గా హిమబిందు

*నిడమనూరు ప్రభాతవార్త అక్టోబర్29*



నిడమనూర్ ఎంపీడీవో గా హిమబిందు బుధవారం నూతనంగా బాధ్యతలు చేపట్టారు. గతంలో నిడమనూరు ఎంపీడీవో గా పనిచేసిన గుర్రం వెంకటేశం పదవి విరమణ పొందారు. సూర్యాపేట పట్టణానికి చెందిన వాలుగొండ్ల హిమబిందు ను నిడమనూరు ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించారు. ఈమె గతంలో సూర్యాపేటలో ప్రభుత్వ ఉపాధ్యాయురాలుగా ఉంటూ గ్రూప్ వన్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి ఎంపీడీవో గా ఉద్యోగం పొందారు. నూతన ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన హిమబిందువును మండల పరిషత్ ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు, టైపిస్టులు , అటెండర్లు స్వాగతం పలికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపరెంటెంట్ భువనగిరి రమేష్, సీనియర్ అసిస్టెంట్ ఇరుగంటి రాధాకృష్ణ, పి ఆర్ ఏ ఈ సాయి ప్రసాద్, ఎంపీ ఓ లింగయ్య, జూనియర్ అసిస్టెంట్ సంజయ్ కుమార్, కీర్తి, సుజాత, బాలరాజు, సైదులు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ తహసిల్దార్ గా హరిచంద్ర ప్రసాద్

*నిడమనూరు ప్రభాతవార్త అక్టోబర్29*



నిడమనూరు తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దారుగా హరిచంద్ర ప్రసాద్ బుధవారం నూతనంగా బాధ్యతలు చేపట్టారు. గతంలో తొండ తిరుమలగిరి, నాగారం, అర్వపల్లి, నూతనకల్, మండలాలు పనిచేశారు. సూర్యాపేట ఆర్డిఓఆఫీస్ లో పనిచేస్తూ నిడమనూరు తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ గా నూతన బాధ్యతలు చేపట్టిన హరి చంద్ర ప్రసాద్ ను మండల తాసిల్దార్ జంగాల. కృష్ణయ్య అభినందనలు తెలియజేశారు. వీరితోపాటు డిటి మల్లికార్జున్ పేలపూడి సతీష్, ఆర్ ఐ , ఈశ్వర్, సైదులు, మోహన్ కృష్ణ, శశి, అనిల్ కుమార్, సునీత, గ్రామ పాలన అధికారులు నజీర్, సురేష్, సైదులు, ప్రసాద్, నరేష్ భాష, సరిత, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు

## నేడు సాయి మందిరం 20వ వార్షికోత్సవం

*హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 29:*

హాలియా మున్సిపాలిటీలోని శ్రీ షిరిడి సాయి మందిరం 20వ వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహిస్తున్నట్లు సాయి మందిరం అధ్యక్షులు తేలపోలు శేఖర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 20 వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో తెల్లవారుజామున కాగడ హారతి, ఉదయం బాబా కి 108 కళాశాలతో అభిషేకం, చందనోత్సవం, సంస్థాన్ హారతి, దునిపూజ, సామూహిక భజన కార్యక్రమం, మధ్యాహ్న హారతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు, సాయంత్రం సామూహిక విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణము, పురవీధులు అంగరంగ వైభవంగా శ్రీ షిరిడి సాయినాధుని శోభాయాత్రను నిర్వహించనున్నట్లు తెలిపారు. వార్షికోత్సవం సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ కాంతులతో, పూలతో అలంకరించారు. హాలియా మున్సిపాలిటీ, పరిసర ప్రాంత ప్రజలు వార్షికోత్సవ కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఆయన వెంట ఆలయ కార్యదర్శి బానోతు సక్రనాయక్, కోశాధికారి మిట్టపల్లి శివకుమార్ తదితరులు ఉన్నారు.

## శిథిలావస్థలో ఉన్న ఇళ్లల్లో జాగ్రత్తలు పాటించాలి.

*..హాలియా ప్రభాతవార్త అక్టోబర్ 29*

తుఫాన్ కారణంగా వస్తున్న భారీ వర్షాలతో శిథిలావస్థలో ఉన్న ఇళ్లల్లో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని మున్సిపల్ కమిషనర్ రామ దుర్గా రెడ్డి తెలిపారు. భారీ వర్షాలతో వచ్చిన ఈదురు గాలుల కారణంగా హాలియా మదారి గూడెం దారిలో భారీ వృక్షం కూలడంతో మున్సిపల్ సిబ్బంది తో యుద్ధ ప్రాతిపదికన చెట్లను కట్ చేసి తొలగించారు. అనంతరం శిథిలావస్థలో ఉన్న ఇండ్లను గుర్తించేందుకు వార్డుల వారీగా అధికారులతో సర్వే చేయించారు. కూలడానికి సిద్ధంగా ఉన్న భవనాల్లో ప్రజలు ఇల్లు ఖాళీ



చేయాలని నోటీసులు అందజేశారు. అత్యవసర పరిస్థితులు ఏదైనా వస్తే 91 54 78 59 39 నెంబర్ కు సమాచారం అందించాలని ఆయన కోరారు.

# చేజారిన పైరు.... రైతు కంట కన్నీరు

## పంటను తాకిన తుఫాన్....

## అన్నదాత పరేషాన్....

*గరిడేపల్లి, అక్టోబర్ 29, ప్రభాతవార్త :*

చేతి కందిన పైరు చేజారింది.... ఊహించని విధంగా ఆయకట్టు ప్రాంతంలో తుఫాన్ తాకిడి రైతులకు అపార నష్టం కలిగించింది..... కొద్ది రోజుల్లో ఆయకట్టు ప్రాంతంలో ఖరీఫ్ పంట చేతికొస్తుంది అని రైతాంగం ఆనంద పడుతున్న తరుణంలో తుఫాన్ తాకిడితో ఈదురు గాలులతో కూడిన వర్షం రైతుల పాలిట శాపంగా మారింది. రెండు రోజుల నుంచి రైతాంగం భయపడుతున్నట్లే తుఫాన్ తాకిడి ఆంధ్ర సరిహద్దు ప్రాంతమైన హుజూర్నగర్ నియోజకవర్గంలో ప్రతాపం చూపింది. మంగళవారం రాత్రి నుంచి ప్రారంభమైన వర్షం అర్ధరాత్రి వరకు ఈదురుగాలతో ఊపందుకుంది. దీంతో బుధవారం ఉదయం వరకు జరగాల్సిందంతా జరిగింది. కురిసింది మామూలు వర్షమైన ఈదురు గాలులతో రావడంతో వరి పంట నేలకొరిగింది. ఈ గాలులు బుధవారం మధ్యాహ్నం వరకు కొనసాగడంతో నష్టం భారీగానే జరిగింది. బుధవారం రాత్రి మరోసారి వర్షం ఈదురుగాళ్లు వస్తే 100!! వరి పంట నష్టం జరిగే పరిస్థితి నెలకొంది. వరి పంట నేలకొరగడం, పై పొలాల నుంచి కింది పొలాలకు




వర్షంతో వచ్చిన వరద నీరు రావడంతో నేలకు ఒరిగిన పంట అంతా తడిసిపోయింది. నేలకు ఒరిగిన పంటను చూసి రైతాంగంలో దిక్కుతోచని పరిస్థితి నెలకొంది. కొద్దిరోజుల్లో పంటను కోసేందుకు రైతులు అంతా సిద్ధం చేసుకుంటున్న ప్రస్తుత సమయంలో తుఫాన్ కొంప ముంచిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో ఒక లక్ష 39 వేల463 ఎకరాల్లో రైతులు వరి పంటను వేయగా తుఫాన్ తాకిడికి కురిసిన అకాల వర్షంతో 21 వేల 254 ఎకరాల వరి పంట కు నష్టం వాటిలినట్లు అధికార యంత్రాంగం ధ్రువీకరించింది. నియోజకవర్గంలోని చింతలపాలెం మండలంలో 1,042 ఎకరాల్లో గరిడేపల్లి మండలంలో 40 వేల 150 ఎకరాల్లో, హుజూర్నగర్ మండలంలో 24 వేల 420 ఎకరాల్లో, మఠంపల్లి మండలంలో 19 వేల 523 ఎకరాల్లో, మేళ్లచెరువు మండలంలో 12 వేల 47 ఎకరాల్లో, నేరేడుచర్ల మండలంలో 24 వేల 5వందల ఎకరాల్లో, పాలకవీడు మండలంలో 17వేల 781 ఎకరాల్లో రైతాంగం వరి పంట వేశారు. అకాల వర్షంతో చింతలపాలెంలో 160, గరిడేపల్లి మండలంలో 5 వేల 960 ఎకరాలు, హుజూర్నగర్ మండలంలో 1,560 ఎకరాలు, మఠంపల్లి మండలంలో 1,800 ఎకరాలు, మేళ్లచెరువు మండలంలో 650 ఎకరాలు, నేరేడుచర్ల మండలంలో 5,600 ఎకరాలు, పాలకవీడు మండలంలో 5,524 ఎకరాల్లో పంట నష్టం వాటి నెట్టు వ్యవసాయ అధికార యంత్రం అధికారికంగా నివేదిక ప్రకటించింది. మంగళవారం రాత్రి నుంచి బుధవారం మధ్యాహ్నం వరకు నియోజకవర్గంలోని పాలకీడులో 14.3 మేళ్లచెరువులో 14 మిల్లీమీటర్లు చింతలపాలెంలో 13.5 గరిడేపల్లిలో 9.2 మఠంపల్లిలో 6.1 నేరేడుచర్లలో 3.2 హుజూర్నగర్ లో ఒక మిల్లీమీటర్ వర్షపాతం నమోదైనట్లు అధికార యంత్రాంగం ప్రకటించింది. బుధవారం రాత్రి ఈదురు గాలులతో కూడిన వర్షం రాకపోతే కొంతమేరకు ఆయకట్టు రైతాంగం బయటపడే అవకాశం ఉంది. మరోసారి ఈదురుగాలతో కూడిన వర్షం వస్తే ఆయకట్టులో 100!! పంట నష్టపోయే ప్రమాదం ఉన్నట్టు ఒకవైపు రైతాంగం మరోవైపు అధికార యంత్రాంగం ఆందోళన చెందుతుంది.




## మగ్గం గుంతలోకి వర్షం నీరు....

*చండూరు,29అక్టోబర్,ప్రభాతవార్త:*




చండూరు మున్సిపల్‌లో గల రాజీవ్ కాలనీలో చేనేత కార్మికుడు వల్ల కీర్తి ప్రభాకర్ మగ్గం గుంతలోకి నీరు చేరడంతో తీవ్ర ఆవేధన వ్యక్తం చేశారు. అసలే పనులు అంతంత మాత్రమే ఉండగా, ఈ తుఫాన్‌ప్రభావంతో తాము ఇంకా నష్టపోయామని బాధిత చేనేత కార్మికుడు ప్రభాకర్ తెలిపారు.

## శ్రీనివాసులు అంతా ఏకమవుతున్నారు...

*చండూరు,29అక్టోబర్,ప్రభాతవార్త:*

నల్లగొండ జిల్లా పరిధిలోగల శ్రీనివాసులు పేరుగల వారందరూ ఏకమవుతూ మనమంతా శ్రీనివాసులం అంటూ నల్లగొండ వాట్సప్ గ్రూప్ క్రియేట్ చేసి హలో శ్రీనివాస్...చలో నల్లగొండ అని జిల్లాలో సమావేశం పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే చాలామంది శ్రీనివాసులు పేరుగలవారు ఎక్కువమంది వాట్సప్ గ్రూప్‌లో ఉన్నట్లు సమాచారం. సమావేశం అనంతరం తెలుస్తుంది చూడాలిమరి ఎంతమంది శ్రీనివాసులు ఉన్నారోనని....

## తుఫాన్ బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



*హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 29, ప్రభాత వార్త :*

మెంధా తుఫాన్ ప్రభావం వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు, సిపిఎం పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లె వెంకటరెడ్డి అన్నారు. హుజూ ర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో ని పలు గ్రామాల్లో నేలకొరిగిన, నీట మునిగిన వరి పంటలను రైతు సంఘం, సిపిఎం ప్రజాసం ఘాల ఆధ్వర్యం లో నాయకుల తో కలిసి పరిశీలించి అనంతరం ఆయన మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతాంగానికి ఎకరా కు 35 వేలు నష్టపరిహారం అందించా లన్నారు. ఖరీఫ్ సీజ న్లో నాట్లు వేసిన సందర్భంలో యూరియా కొరతతో ఇబ్బంది పడ్డ రైతులు వేసిన పంటలను కాపాడుకునేందుకు నానా అవ స్థలు పడుతున్నారన్నారు. వరి పంట చేతికొస్తున్న దశలో తుఫా నుతో రైతు ఆశలు నీరుగారిపో యాయన్నారు. ప్రభుత్వం స్పం దించి రెవెన్యూ వ్యవసాయ అధి కారులతో పంట నష్టం అంచనా వేసి వెంటనే రైతులను ఆదుకో వాలని అన్నారు. ఐకెపి కేంద్రాల లో తడిసి ముద్దవుతున్న ధాన్యా న్ని పూర్తి గా ప్రభుత్వమే కొనుగో లు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘాల నాయకులు దుర్గి బ్రహ్మం, పోసన బోయిన హుస్సేన్, శీలం శ్రీను, రేపాకు ల మురళీ, పాశం వెంకట నారా యణ, చిన్నం వీరమల్లు, రేపాకు ల వీర స్వామి, నకినబో యిన శంభయ్య, కుక్కడపు వెంక న్న, కుక్కడపు గోవిందు, నకినబో యిన కోటేశ్వరరావు, పంగా వెంక టి, గుగ్గిళ్ళ నరసింహారావు, ముసి ని శంభయ్య, రైతులు బొమ్మగాని సైదులు, సామల లక్ష్మారెడ్డి, నకి నబోయిన శంకర్ పా ల్గొన్నారు

## చెట్టు కూలి వ్యక్తి మృతి

*మద్దిరాల అక్టోబర్ 29 ప్రభాత వార్త :*

మొంథా తుఫాన్ ప్రభావంతో చెట్టు కూలి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని చందుపట్ల గ్రామంలో చోటుచేసుకుంది గ్రామస్తులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం తానంచర్ల గ్రామానికి చెందిన కోట లక్ష్మీనారాయణ వయసు 45 సంవత్సరాలు మద్దిరాల మండల కేంద్రంలో తన వ్యవసాయ భూమి ఉండడం వలన వ్యవసాయ పనుల నిమిత్తం బుధవారం నాడు తానంచర్ల నుండి మద్దిరాల కు వెళ్తున్న క్రమంలో చందుపట్ల గ్రామం కొత్త స్కూల్ వద్ద వర్షం వస్తుండడంతో రోడ్ సైడ్ ఉన్న చెట్టు కూలి బైక్ పై వెళుతున్న వ్యక్తిపై పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఎస్ఐ వీరన్న పోస్టుమార్టం నిమిత్తం తుంగతుర్తి ఏరియా హాస్పిటల్ కు డెడ్ బాడీని తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు

## నేడు సిపిఐ జిల్లా విస్తృత కౌన్సిల్ సమావేశం

*హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 29, ప్రభాతవార్త :*



గురువారం హుజూర్ నగర్ లో సిపిఐ జిల్లా కమిటీ విస్తృత కౌన్సిల్ సమావేశం నిర్వహించ నున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం హుజూర్ నగర్ సిపిఐ కార్యాలయంలో జరి గిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ జిల్లా విస్తృత కౌన్సిల్ సమావేశానికి సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూ డెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎమ్మె ల్సీ నెలికం టి సత్యం తో పాటు పలువురు రాష్ట్ర నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఇటీవ ల సిపిఐ జాతీయ కమిటీ తీసు కున్న నిర్ణయాలను, భవిష్యత్తు కార్యక్ర మాలను విస్తృత కౌన్సిల్ సమా వేశం లో సభ్యులకు తెలి యజేస్తారన్నారు. ఈ సమావేశం లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యు లు కంబాల శ్రీనివాస్, దేవరం మల్లేశ్వరి, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, మామిడి వెంకయ్య జడ వెంకన్న, ఇంది రాల వెంకటేశ్వర్లు, చక్రాల స్టాలిన్ తదితరు లు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించాలి...

*గట్టుప్పల్,29అక్టోబర్,ప్రభాతవార్త:*



మెంతా తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మండల వ్యాప్తంగా వరి, పత్తిపంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని, రైతులు తీవ్ర ఆర్థికఇబ్బందులకు గురవుతు న్నారని మాజీ ఎంపిపి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అనంత రాజుగౌడ్ పేర్కొన్నారు. బుధవారం స్థానికంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతులు చెమటోడ్చి పండించిన పంట చేతికిరానుందనుకునే సమయానికి నిరంతర వర్షాల బారినపడి పంటలు పాడైపోయి, ప్రస్తుతం ఎంచేయాలో వారికి తెలియని పరిస్థితి నెలకొందన్నారు. పంట పండితేనే రైతుకు డొక్క అన్న నానుడి సత్యమవుతుందని అన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో కలిసి మండల వ్యాప్తంగా నష్టపోయిన పంటలపై అంచనాలు వేయించి, రైతులకు తగిన నష్టపరిహారం చెల్లించి వారిని ఆదుకోవాలని అనంత రాజుగౌడ్ డిమాండ్ చేశారు.

## లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి

*కొండమల్లేపల్లి,29అక్టోబర్,ప్రభాతవార్త:*

భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం కలెక్టర్ దేవరకొండ డివిజన్‌లో పర్యటించిన పరిస్థితిని



పర్యవేక్షించారు. కొండమల్లేపల్లి మండలంలో గిరజానగర్ తండావద్ద పైనుండి వర్షపు నీరు ఉధృతంగా ప్రవహిస్తూ, ప్రధాన రహదారిపై నిలిచి ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతుండటంతో తక్షణమే వర్షపునీటిని మళ్లించి, తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మొంథా తుఫాన్ కారణంగా భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కాజ్‌వేలు, రహదారులు, బ్రిడ్జిలపై ప్రయాణించవద్దని సూచించారు. ప్రజలు ఇండ్లలోంచి బయటికి రావద్దని, అత్యవసరమైతే తప్ప బయటికి వెళ్లవద్దని అన్నారు. మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ మంగళవారం నుండి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లావ్యా ప్తంగా బుధవారం పాఠశాలలు, అంగ న్వాడీ కేంద్రాలకు సెలవు ప్రకటించడం జరిగిందని తెలిపారు. భారీ వర్షాలను దృష్టిలో ఉంచుకుని లోతట్టు ప్రాంతాలలో ప్రజలు అప్రమత్తంగా



ఉండాలని అన్నారు. వాగులు, వంకలు పొంగి ప్రవహించే రోడ్లలో ప్రయాణంచేయవద్దని, వాటిని దాటే ప్రయత్నం చేయవద్దన్నారు. నీటి పరివాహక ప్రాంతాల్లో చేపలు పట్టేందుకు, బట్టలు ఉతికేందుకు వెళ్లవద్దని, పశువులను పొలాలవద్దకు



తీసుకెళ్లవద్దని కోరారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్ మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగాకొమ్మేపల్లిలోని ఎస్సీ రెసిడెన్సియల్ పాఠశాలలోకి పొలాలనుండి నీరు వచ్చి చేరిందని, భారీ వర్షపు హెచ్చరికల నేపథ్యంలో విద్యార్థులందరినీ అదనపు ఎస్పీ, సిఐల సహకారంతో వారి ఆధ్వర్యంలో సురక్షిత ప్రాంతానికి తరలించడం జరిగిందని తెలిపారు. అనంతరం కలెక్టర్ పర్శతండావద్ద వర్షపు పరిస్థితిని పరిశీలించారు. వర్షపునీరు ఉధృతంగా ప్రవహిస్తూ, చెరువులోకి చేరడం, ఒకవేళ చెరువుకుగండి పడితే తక్షణమే చేపటాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్డీవో రమణారెడ్డి, తహసీల్దార్ ఎంపిడివో మధుసూదన్‌రెడ్డి, డేనియల్ ఎస్ఐ అజ్మీర రమేష్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు డా. వేమన్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

*కట్టంగూర్, అక్టోబర్ 29, ప్రభాతవార్త,*



మండలంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు, రాబోయే రోజుల్లో కూడా భారీ వర్షాల అవకాశం ఉన్నందున, ప్రజలు ఎంతో అప్రమత్తంగా ఉండాలని కట్టంగూరు పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ మునుగోటి రవీందర్ సూచించారు. గారు సూచించారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ వాగులు, కుంటలు, చెరువులలోని వరద ప్రవాహంపై ప్రతి ఒక్కరు నిరంతరం దృష్టి పెట్టాలని, రాకపోకలకు ఆటంకం కలిగించేలా పొంగిపొర్లుతున్న వాగులు, నాళాల దగ్గర రోడ్డులను బ్లాక్ చేయాలని అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ఇతర శాఖలు, గ్రామ పెద్దలతో సమన్వయంతో పని చేయాలని సూచించారు. బందోబస్తు విధులలోని సిబ్బంది తప్పకుండా రెయిన్ కోట్లు వినియోగించాలని సూచించారు. వేగంగా వెళ్తున్న నీటి ప్రవాహంలో వాగులు, కాలువలు, రోడ్డులను దాటే ప్రయత్నం చేయవద్దని, ప్రజలు సురక్షి త ప్రాంతాల్లో ఉండాలని, పాతబడిన ఇండ్లు, శిథిలావస్థలో ఉన్న భవనాలలో ఎవ్వరూ ఉండవద్దని తెలిపారు. తక్షణమే సురక్షి త ప్రదేశాలకు తరలి వెళ్లాల్సిందిగా సూచించారు. వర్షాకాలానికి సంబంధించిన అన్ని రకాల జాగ్రత్తలు పాటించాలని, అత్యవసరం ఉండి, పోలీస్ సహాయం అవసరమైతే, వెంటనే డైల్ 100 కి గాని, లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ కు కాల్ చేయాలని సూచించారు. ఇందుకు కట్టంగూరు మండల ప్రజలందరూ సహకరించి, సురక్షి తంగా ఉండాలని ఎస్.ఐ. విజ్ఞప్తి చేశారు.

## ఉరుమడ్ల బీసీ హాస్టల్ ఆకస్మిక తనిఖీ



*చిట్యాల రూరల్, అక్టోబర్ 29, ప్రభాతవార్త:*

చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహాన్ని చిట్యాల ఎంపీడీవో జయలక్షి ్మ, ఇంచార్జి తహశీల్దార్ బి.విజయ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా వారు హాస్టల్ రికార్డులు, విద్యార్థుల హాజరు, వారికి అందిస్తున్న ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. విద్యార్థుల విద్యా ప్రగతి, ఆరోగ్య పరిస్థితులు, వసతి గృహ పరిసరాల శుభ్రతను సమీక్షి ంచారు. విద్యార్థుల సంక్షేమం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ షరీఫ్, హాస్టల్ వార్డెన్ కె.ప్రసాద్, ట్యూటర్లు జనార్ధన్, మేడబోయిన శ్రీను, బోయ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్.. రైతులు



## అప్రమత్తంగా ఉండండి: మంత్రి తుమ్మల

*చిట్యాల రూరల్, అక్టోబర్ 29, ప్రభాతవార్త:*

మొంథా తుఫాన్ నేపథ్యంలో పత్తి రైతులు అప్రమత్తంగా ఉండాలని, చేతికందిన పత్తి తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయశాఖాధికారి శ్రవణ్ కుమార్ రైతులకు సూచించారు. రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా సెక్రటేరియెట్ నుంచి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో రైతు వేదికల ద్వారా ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ ను చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని రైతు వేదిక నుంచి స్థానిక రైతులు, మండల వ్యవసాయాధికారి పగిడిమర్రి గిరిబాబుతో కలిసి ఆయన వీక్షి ంచారు. కాన్ఫరెన్సులో మంత్రి మాట్లాడుతూ ప్రత్తి కొనుగోలు విధానంపై రైతులకు వివరించారు. రైతులు తమ పత్తిని విక్రయించాలంటే ముందుగా కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకోవాలని, ఆ తర్వాత మాత్రమే జిన్నింగ్ మిల్లులకు తరలించాలన్నారు. తేమ శాతం 12 శాతం లోపులో ఉంటేనే మద్దతు ధర లభిస్తుందని స్పష్టం చేశారు. ఇటీవల అకాల వర్షాల కారణంగా పంట నష్టం జరగకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షాలు తగ్గిన తరువాతనే వరి కోతలు జరపాలని, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో

## బోరబండ డివిజన్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొమ్మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



*˝నకిరేకల్ ప్రభాతవార్త అక్టోబర్ 29*

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల నేపథ్యంలో బోరబండ డివిజన్ లో గల వినాయకరావు నగర్ ఎన్నికల ఇంచార్జిగా వ్యవహరిస్తున్న నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య బుధవారం రోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా హైదరాబాద్ మెట్రో రైల్లో ప్రయాణం చేశారు. మొంథా తుఫాన్ నేపథ్యంలో నగరంలో ట్రాఫిక్ రద్దీ పరిస్థితులు ఉన్నందున ఆయన మెట్రో రైలులో ప్రయాణం చేశారు ప్రస్తుతం రాష్ట్రంలో తుఫాన్ ప్రభావం కొనసాగుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, అత్యవసరం అయితేనే బయటకు రావాలనీ, ప్రతి ఒక్కరూ సురక్షి తంగా ఉండాలని ఆయన సూచించారు...

## డిండి ప్రాజెక్టులోకి మత్స్యకారులు వేటకు వెళ్లొద్దు...

*డిండి, అక్టోబర్ 28, ప్రభాతవార్త,*



మెంత తుఫాన్ కారణంగా గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో నాగర్ కర్నూల్ నల్గొండ జిల్లాలో కురిసిన వర్షాల కారణంగా డిండి ప్రాజెక్టులోకి భారీ వరద ఎగువ నుండి రావడంతో ప్రాజెక్టు ఉగ్రరూపం దాల్చి డ్యాం పై నుండి మీటర్ ఎత్తులో ప్రవహిస్తూ నీరు బ్రిడ్జి పైకి వచ్చే విధంగా ప్రవహిస్తుందని డిండి గ్రామ ప్రజలు ప్రాజెక్టు లోతట్టు పరిసర గ్రామాల ప్రజలు ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని డిండి ప్రాజెక్ట్ మత్స్యకార సొసైటీ చైర్మన్ మేకల కాశన్న తెలిపారు. బుధవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ ఇప్పటికే మెంతా తుఫాను ప్రభావంతో నిండి ప్రాజెక్టు భారీ ఎత్తున డ్యాం పోస్తున్న నేపథ్యంలో మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని సూచించారు సంబంధిత అధికారులు డిండి ప్రాజెక్టు డ్యాం వద్ద ప్రజలను ఎప్పటికప్పుడు ఉండే విధంగా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు సెల్ఫీలు ఫోటోలు ది ప్రమాదానికి గురై అవకాశం ఉందని అధికారులు పోలీస్ సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షి ంచాలని కోరారు హైదరాబాద్ శ్రీశైలం జాతీయ రహదారి 765 డిండి ప్రాజెక్ట్ సమీపంలో రైట్ కెనాల్ బ్రిడ్జి సమీపంలో రోడ్డు వరద ప్రవాహాన్ని కి తట్టుకోలేక బ్రిడ్జి కొంతమేరకు కుంగిపోవడం జరిగిందని శ్రీశైలం హైదరాబాద్ మార్గంలో వెళ్లే ప్రయాణికులు రాకపోకలను బందు చేసుకోవాలని ఆయన కోరారు ఇప్పటికే ఉదయం నుండి మండలంలో ఉప్పొంగి ప్రవహిస్తున్న బ్రిడ్జిల వద్ద రహదారులపై నీరు వెళ్లడంతో రాకపోకలకు ఇబ్బందిగా ఏర్పడిన నీటి ప్రవాహాల వల్ల ప్రజలకు ఎక్కడ ఇబ్బంది కలగకుండా పోలీసులు మండల ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేశారని ప్రజలకు ప్రమాదం జరగకుండా అలర్ట్ చేసిన పోలీసులకు ఈ సందర్భంగా కాశన్న ధన్యవాదాలు తెలిపారు.

## సాయం అందించె.. స్నేహితం విరిసె..

*చిట్యాల రూరల్, అక్టోబర్ 29, ప్రభాతవార్త*

:తమతోపాటు కలిసి చదువుకున్న మిత్రుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో తోటి స్నేహితులు కలత చెందారు. శోకసంద్రంలో ఉన్న ఆకుటుంబానికి ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచారు. చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన మంకాల సురేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా విషయం తెలుసుకున్న 2004 05 విద్యా సంవత్సరంలో ఆయనతో పాటు స్థానిక జడ్పీహెచ్ఎస్ పదో తరగతి చదువుకున్న బాల్య స్నేహితులంతా బుధవారం సురేష్ నివాసానికి వెళ్లి ఆయన భార్య కవిత, ఇద్దరు పిల్లలను పరామర్శించి, మనోధైర్యాన్ని కల్పించారు. కుటుంబ పెద్దను కోల్పోయి పుట్టెడు శోకంలో ఉన్న మిత్రుడి కుటుంబానికి బాల్యమిత్రులంతా కలిసి సేకరించిన రూ.53,500 ఆర్థికసాయాన్ని అందించి అండగా నిలిచారు. ఈకార్యక్రమంలో పలువురు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






### విద్యానగర్ సంతోష్ నగర్ కాలనీ లు జలమయం

## తక్షణ చర్యలు చేపట్టిన మున్సిపల్ కమిషనర్



*నకిరేకల్ .ప్రభాతవార్త .అక్టోబర్ 29*

మొం తా తుఫాన్ మండలంలో తీవ్ర ప్రభావాన్ని చూపింది బుధవారం ఉదయం ప్రారంభమైన వర్షం సాయంత్రం వరకు కురిసింది నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో గల విద్యానగర్ సంతోష్ నగర్ కాలనీలలో కి వరద నీరు వచ్చి ప్రజలకు ఇబ్బంది కలుగుతుండగా మున్సిపల్ కమిషనర్ రంజిత్ కుమార్ ఏఈ గౌతమ్ మున్సిపల్ స్టాఫ్ తో కలిసి కాలనీలను పర్యవేక్షి ంచి జెసిపి సాయంతో వరద నీటిని మళ్లిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షి స్తున్న మున్సిపల్ కమిషనర్ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రంజిత్ కుమార్ ఏఈ గౌతమ్ నాలుగో వార్డ్ కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్ యాట మధుసూదన్ రెడ్డి మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## రైస్ మిల్లర్లు. రైతులు హమాలీల



## సమస్యల పరిష్కరించండి

*నకిరేకల్ ప్రభాతవార్త అక్టోబర్ 29*

బుధవారం రోజు హైదరాబాదులోని సివిల్ సప్లై భవన్ లో స్టీఫెన్ రవీంద్ర ని కలిసి సంవత్సరాలుగా వివిధ సమస్యలను ఎదుర్కొంటున్న రైస్ మిల్లర్లు. రైతులు హమాలీల యొక్క సమస్యల పరిష్కారం కోసం ప్రజా పోరాట సమితి అధ్యక్షులు నూనె వెంకటస్వామి ఆధ్వర్యంలో సమస్యలతో కూడిన మెమొరండాన్ని అందించడం జరిగిందినూనె వెంకటస్వామి మాట్లాడుతూ రైతు పండించిన ప్రతి గింజ తడిసిన మరియు రంగు మారిన తప్పనిసరిగా ప్రభుత్వం కొనుగోలు చేయాలిధాన్యం తడిసినందున దాని గింజ సామర్థం తగ్గుతున్నందున కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి బాయిల్డ్ రైస్ కు ఎక్కువ అవకాశం కల్పించాలితడిసిన ధాన్యం యొక్క సామర్థం తగ్గినందున మిల్లర్లు ప్రభుత్వానికి చెల్లించాల్సి న క్వింటాకు 67 కేజీల నుండి 62 కేజీలకు తగ్గించాలిదొడ్డు ధాన్యం సన్నదాన్ని ఒకే విధంగా బియ్యం రానందున శాస్త్రీయంగా పరిశీలించి దొడ్డు బియ్యం 67 కేజీల నుండి 52 కేజీలకు మిల్లర్లు సీ. ఎం.ఆర్. చెల్లింపుల ను తగ్గించాలి14 సీజన్ గా ఏడు సంవత్సరాలుగా మిల్లర్లకు చెల్లించని సీఎంఆర్ ట్రాన్స్పోర్ట్ బిల్లులను బిల్లింగ్ చార్జీలు బకాయిలను 2500 ఫార్బుడ్ రా రైస్ మిల్లులకు సుమారు 1500 కోట్లు రూపాయలు తక్షణం చెల్లించాలిసుదీర్ఘకాలం రైస్ మిల్లు గోదాములలో దాచే దాన్యానికి పిల్లలకు కస్టోడియం చార్జీలు చెల్లించాలిప్రభుత్వానికి సీఎంఆర్ చెల్లించని మిల్లర్ల విషయంలో అసెంబ్లీలో నూతన చట్టాన్ని తెచ్చి కఠినంగా వ్యవహరించాలిసన్నధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన 500 రూపాయల బోనస్ రైతులకు ఆలస్యం అవుతున్నందున ఆలస్యం లేకుండా చెల్లించాలిధాన్యం మద్దతు రేటు పెరిగినందున ఆర్ఎస్యు ప్రకారం అమాలీల రేట్లు పెరగాలిమెమొరండాన్ని అందించిన వారిలో పి.ఆర్. పి. ఎస్. రాష్ట్ర

## పంట నష్టపోయిన రైతు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**టిఆర్ఎస్ మండల నాయకులు పోలగోని సత్యనారాయణ గౌడ్**

*చందంపేట ప్రభాత వార్త అక్టోబర్ 29*

చందంపేట మండలం లోగత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు భారీ వరద రావడంతో నల్గొండ జిల్లా చందంపేట మండలం చిత్రియాల నల్లచెలముల. పెద్ద మూల ఆయా ప్రాంతాలలో వాగులు కాలువలు అడవి ప్రాంతాల నుండి అధికంగా నీరు ప్రవహించడం వల్ల ఆ నీరు అధికంగా పొలాలలోకి రావడం వలన వరి పంట పత్తి పొలాలలోకి ఇసుక మట్టి రాళ్లు పొలాల కు అధిక మొత్తంలో రావడంతో పంట పొలాలు మునిగిపోవడం జరిగింది స్థానిక రైతు ఆవేదన వ్యక్తం చేశారు ఈ సందర్భంలో గ్రామస్తులు ఇటీవల కురుస్తున్న వర్షాలకు ఎగువ వస్తున్న అడవి ప్రాంతం నుండి నీరు రావడం ఉన్న పంట పొలాలు నీటిమట్టమయ్యాయి అలాగే ఒక ఊరు నుండి మరొక ఊరికి గాను రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది అలాగే




పంటలు మునిగిపోయిన ప్రతి ఒక్క రైతుని ఆదుకునే బాధ్యత ప్రభుత్వం దీని తెలియజేశారు వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని ప్రతి రైతుకు నష్టపరిహారం అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు

# చట్ట వ్యతిరేకంగా మైనర్ పిల్లల దత్తత నేరం

**జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్పది రోజుల బేబీ, 21 రోజుల బాబు ల అక్రమ దత్తత చేసిన ఏడుగురు వ్యక్తుల అరెస్ట్ బేబీలను సురక్షి తంగా రెస్క్యూ చేసి, శిశు గృహానికి అప్పగింమధ్యవర్తిత్వం చేసిన డాక్టర్ మరో వ్యక్తి పై కేసునమోదు రూ20 వేలు నగదు, ఏడు సెల్ ఫోన్లు, దత్తత అగ్రిమెంట్ స్వాధీనం**

*నల్లగొండ, ప్రతినిధి ప్రభాతవార్త .అక్టోబర్29,*

మైనర్ పిల్లలను దత్తత ఇవ్వడం తీసుకోవడం చట్ట విరుద్ధం అని అలా చేస్తే కఠిన చర్యలు తీసుకొనున్నట్లు నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. ఇటీవల నల్గొండ వన్ టౌన్ , టూ టౌన్ పోలీసు స్టేషన్ల పరిధిలో జరిగిన మైనర్ పిల్లల క్రయ విక్రయాల లో నేరస్తుల వివరాలను జిల్లా కార్యాలయంలో డి డబ్ల్యూ వో , డి సి పి వో, ఐసిడిఎస్ అధికారులతో కలిసి వివరాలు వెల్లడించారు. ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం తిరుమలగిరి సాగర్ మండలం యల్లాపురం గ్రామానికి చెందిన కుర్ర బాబు,పార్వతి లు11 ఏండ్ల క్రితం వివాహం అయ్యింది. ప్రస్తుతం నల్గొండ లోని బిటియస్ కాలనీలో ఉంటూ కూలీ పనులకు వెళుతున్నారు. వారికి ఇద్దరు ఆడ పిల్లలు ఉన్నారు. కొడుకు కోసం మూడో సారి గర్భం దాల్చింది. కాగా పార్వతిని 15 రోజుల క్రితం హాలియా లోని నిర్మల హాస్పిటల్ లో అడ్మిట్ చేసి కాన్పు చేయగా మళ్ళీ ఆడపిల్ల పుట్టుంది . ఆడపిల్లను సాకడం భారమవుతుందని ఉద్దేశ్యంతో అదే హాస్పిటల్ లో పనిచేస్తున్న డాక్టర్ శాంతి ప్రియ కు తమ బేబిని సాకలేమని చెప్పడంతో ఆమెకు తెలిసిన ఎపి లోని ఏలూరుకు చెందిన కడలి సాంబమూర్తి రజితల కు రెండు లక్షల 30 వేల రూపాయలకు విక్రయించడానికి మధ్యవర్తిత్వం వహించింది. సాంబమూర్తి దంపతులిద్దరూ ఈ నెల 25 న నల్గొండకు రైల్వే స్టేషన్ కు సమీపంలోని ఓ ప్రదేశంలో అడ్వాన్సు గా పదివేల రూపాయలను ఇచ్చి పాప హెల్త్ చెకప్, లీగల్ ప్రాసెస్ పూర్తి చేసి మిగతా డబ్బులను ఇచ్చే విధంగా దత్తత ఒప్పందం చేసుకున్నారు. పాపను సాంబమూర్తి దంపతులు తమ వెంట ఏలూరుకు తీసుకొని వెళ్ళిపోయినట్లు ఎస్పీ తెలిపారు . చట్ట విరుద్ధంగా మైన ర్లను దత్తత తీసుకున్న వీరిని అదుపులోకి తీసుకుని 20 వేల రూపాయల నగదు, ఐదు సెల్ఫోన్స్,అగ్రిమెంట్ డాక్యుమెంట్ స్వాదీనమ్ చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు.మరో కేసులో గుర్రంపోడు మండలం కోనాయిగూడెం గ్రామానికి చెందిన ఒర్సు శ్రీను తన మొదటి భార్యను వదిలి వేసి కులీ పనుల కోసం ఒడిస్సా కు వెళ్ళాడు. అక్కడ జంకర్ మాలా అలియాస్ మమతని రెండో వివాహం చేసుకొగా వీరికి ఒక పాప పుట్టుంది. ఇటీవల మమత రెండవసారి గర్భం దాల్చింది.8 నెలల గర్భవతి కావడంతో తమ స్వంత ప్రాంతంలో తమకు పుట్టబోయే బిడ్డను ఎవరికైనా అమ్మి ఆ డబ్బుతో తిరిగి ఒడిస్సా వెళ్ళిపోదాం నిర్ణయించుకుని ఒడిస్సా నుంచి తమ సొంత గ్రామమయిన కోనాయిగూడెం కు వచ్చారు. అప్పుడే పుట్టిన పిల్లను కొనేవారెవరైనా ఉన్నారా వెతుకుండగా కనగల్ మండలం బోయినపల్లి గ్రామానికి చెందిన ఒర్సు శ్రీను తన అత్తవారి ఊరైన కోనాయిగూడెం వచ్చాడు. పుట్టిన పిల్లను కొనే వారి గురించి వాకబు చేసి తమకు చెప్పాలని ఒర్సు శ్రీను ను కోరాడు. అదే సమయానికి ఒర్సు శ్రీను గ్రామానికి చెందిన వేముల నాగరాజు,వేముల సువర్ణ దంపతులు పుట్టిన పిల్లలు అమ్మే వాళ్ళు ఉంటే తమ కు తెలియపరచాల ని కోరారు. శ్రీను వీరికీ మద్య వర్తిత్వం వహించి డెలివరీ అయిన తరువాత బిడ్డను కొనేలా ఒప్పందం కుదిర్చాడు. కాగా ఒర్సు మమత ను ఈ నెల 8 న నల్లగొండ ప్రభుత్వ హాస్పిటల్ లో చేర్పించగా ఆమెకు మగ బిడ్డ జన్మించాడు. శ్రీను ఈ విషయాన్ని వేముల నాగరాజు, సువర్ణ లకు తెలపగా 10 వ తారీకున పుట్టిన బిడ్డని పరిశీలించారు. పుట్టింది మగ బిడ్డ కనుక రు 6 లక్షలు డిమాండ్ చేశారు. వీరికీ మద్యవర్తిత్వం వహిస్తున్న ఒర్సు శ్రీను రు 4.5 లక్షలకు విక్రయించే విదంగా మాట్లాడి, డిశ్చార్జ్ అయినప్పుడు పూర్తి డబ్బులు చెల్లించి బిడ్డను తీసుకొని వెళ్లేలా నిర్ణయించారు.ఈ నెల 15 న హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ అయి న వెంటనే హాస్పిటల్ పరిసారాల్లో రు 4.5 లక్షల రూపాయలు మద్యవర్తి శ్రీను సమక్షములో వేముల నాగరాజు,సువర్ణ లు చెల్లించి మగబిడ్డను తీసుకొని వెళ్ళి బోయినపల్లి తీసుకువెళ్లి పెంచుకుంటున్నారని తెలిపారు. వారి వద్ద నుండి బాబును రక్షి ంచి శిశుగృహనికి కు తరలించినట్లు చెప్పారు. మద్యవర్తిని చట్ట విరుద్ధంగా మైనర్ ను దత్తత తీసుకున్న వీరిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు చెప్పారు. బాబు తల్లి దండ్రులు పరారీలో ఉన్నట్లు వివరించారు. చుట్టుపక్కల తండాలలో, గ్రామాలలో ఆడపిల్లలను ఎవరైనా అమ్మడం, కొనడం, దత్తత తీసుకోవడం చట్టవిరుద్ధమని , ఎక్కడైనా అబార్షన్ లు చేస్తున్న సమాచారం తెలిసినట్ల్యితే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ , జిల్లా పోలీస్ కార్యాలయం ,ఐసిడిఎస్ అధికారులకు సమాచారం అందజేయాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు . ఈ కేసులలో ఇద్దరు బేబీలను కేవలం 24 గంటల్లో రక్షి ంచిన డీఎస్పీ శివరాం రెడ్డి , డి డబ్ల్యూ వో కృష్ణవేణి, డి సి పి వొ గణేష్, నల్గొండ టూ టౌన్ సిఐ రాఘవ రావు, ఒన్ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్ఐలు వై. సైదులు, గోపాలరావు సిబ్బంది రబ్బాని, షకీల్, కిరణ్, అంజి, ఫారుక్, సత్యనారాయణ లను మరియు సిబ్బంది, ఐసిడిఎస్ సుపర్వైసర్ సరస్వతి, సిబ్బందినీ జిల్లా ఎస్పీ చంద్ర పవార్ అభినందించారు.



## గొర్రెల దొంగలను పట్టుకొని చట్టప్రకారం కఠినంగా

**జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు మద్దె పురం రాజు**

*గుండాల ,అక్టోబర్ 29 ప్రభాతవార్త*

:గొర్రెల దొంగలను పట్టుకొని చట్ట ప్రకారం కఠినంగా శిక్షి ంచాలని జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు మద్దెపురం రాజు భువనగిరి రూరల్ యస్ ఐ మిర్యాల అనిల్ కుమార్ ను కోరారు.బుధవారం గుండాలమండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు .ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి మండలం వడపర్తి గ్రామం మేడబోయిన బాలయ్య గొర్రెల మందలో మంగళవారం రాత్రి నలుగురు గుర్తు తెలియని దుండగులు మందలో చొరబడి సుమారు 100 గొర్రెలను ఎత్తుకుపోగా బారీగా ఆస్తి నష్టం జరిగిందని తెలిపారు.దీనికి సంబందించిన దృశ్యాలు సోలార్ సిసి కెమెరాలో నమోదు కాగా ఈ విషయం భాధితులు భువనగిరి రూరల్ యస్ ఐ మిర్యాల అనిల్ కుమార్ కు అక్టోబర్ 29 బుధవారం ఉదయం ఫిర్యాదు చేశారని, సిసి కెమెరా పుటేజీల ఆధారంగా విచారణ వేగవంతం చేసి వీలైనంత త్వరగా గొర్రెల దొంగలను గుర్తించి చట్టప్రకారం కఠినంగా శిక్షి ంచి గొర్రెల కాపరి కుటుంబానికి న్యాయం చేయాలని మద్దెపురం రాజు కోరారు

## పీఎం స్వనిధి పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

**కెనరా బ్యాంకు డిప్యూటీ జనరల్ మేనేజర్ సుబ్బారావు**

*భువనగిరి రూరల్ అక్టోబర్ 29 ప్రభాతవార్త:*



పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో బుధవారం మహిళా సంఘాలకు, వీధి వ్యాపారులకు ఆర్థిక అక్షరాస్యత, జనసురక్ష, పీఎం స్వనిధి పథకా పై జిల్లా లీడ్ బ్యాంకు,మెప్మా, ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కెనరా బ్యాంకు ప్రధాన కార్యాలయం డిప్యూటీ జనరల్ మేనేజర్ సుబ్బారావు,స్థానిక పురపాలక కమిషనర్ రామలింగం హాజరై, కేంద్ర ప్రభుత్వ జనసురక్ష పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలలో సభ్యత్వ నమోదు, డిజిటల్ మోసాల నివారణ, అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్ల క్లెయిమ్ విధానం, పునర్వ్యవస్థీకరించిన పీఎం స్వనిధి పథకం లో కొత్త మార్పులపై వివరించారు.ఈ అవగాహన శిబిరం ద్వారా బ్యాంకింగ్ సేవలు, సామాజిక భద్రతా పథకాలు,డిజిటల్ ఆర్థిక సదుపాయాల ప్రాముఖ్యతను ప్రజలకు అవగాహన కల్పించాడమే లక్ష ్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ శివ రామకృష్ణ, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ రమేష్ బాబు, మెప్మా కోఆర్డినేటర్ శ్యామల, కెనరా బ్యాంకు రీజినల్ మేనేజర్ శాంతి కుమార్, చీఫ్ మేనేజర్ మిథిన్ రాజ్, మహిళా సంఘాల సభ్యులు, వీధి వ్యాపారులు, మెప్మా రిసోర్స్ పర్సన్స్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## దొంగల బీభత్సం 45 మూగ జీవాలు అపహరణ

*భువనగిరి రూరల్ అక్టోబర్ 29 ప్రభాతవార్త :*

భువనగిరి మండలం వనపర్తి గ్రామానికి చెందిన మేడ బోయిన మహేష్(27) తండ్రి బాలయ్య వ్యవసాయ బావి వద్ద గొర్రెల మందలో గుర్తుతెలియని వ్యక్తులు 45 గొర్రెలను అపహరించిన సంఘటన మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. రోజు మాదిరిగా బుధవారం వేకువ జామున వెళ్లి చూడగా గొర్రెలు కనిపించకపోవడంతో సీసీ కెమెరాలు పరిశీలించి కెమెరాల్లో రికార్డయిన దృశ్యాల ఆధారంగా బాధితుడు భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా సబ్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ప్రజలు బయటకు రావద్దు



*అడ్డగూడూరు, అక్టోబర్ 29 ప్రభాతవార్త*

:తుఫాన్ తీవ్రత దృష్ట్యా ప్రజలు అత్యవసరమైతే తప్ప ఎట్టి పరిస్థితుల్లో బయటికి రావద్దని ఆర్డీవో కృష్ణారెడ్డి హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ.. వర్షాలతో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. చాపల వేటకు చెరువులు కుంటల వద్దకు ఎవరు వెళ్లకుండా ఉండడం కోసం గ్రామాల్లో దండోరా వేయించి ప్రజలకు అవగాహన కల్పించాలని గ్రామపంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. రెవెన్యూ సదస్సుల, సాదాబైనామా భూభారతి దరఖాస్తుల నివేదికలు త్వరితగతిన పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శేషగిరిరావు, ఆర్ అండ్ బి ఏఈ స్వామి, డిటి వెంకటేశ్వరరావు, ఆర్.ఐ రాజేష్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మూసీ నది ఉధృతం రాకపోకలు బంద్

### రుద్రవెల్లి వద్ద పరవళ్ళు తొక్కుతూ ప్రవహిస్తున్న మూసి

బీబీనగర్, అక్టోబర్ 29 ప్రభాతవార్త

:మొంథా తుఫాన్ ప్రభావంతో వస్తున్న వర్షాలకు మూసి నది ఉధృతంగా ప్రవహిస్తున్నది. దీంతో (బీబీనగర్ భూదాన్ పోచంపల్లి) రుద్రవల్లి జూలూరు లో లెవెల్ బ్రిడ్జి వద్ద మూసి పరవళ్ళు తొక్కుతుంది. భారీగా వరద పోటెత్తడటంతో బీబీనగర్, పోచంపల్లి మార్గాల మధ్య వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. నీటి ప్రభావం ఎక్కువగా ఉండటంతో బుధవారం ఉదయం నుంచి వంతెనకు ఇరువైపులా పోలీసులు భారీకేడ్లు ఏర్పాటు చేశారు. పోచంపల్లి వెళ్లేందుకు బట్టు గూడెం పెద్ద రావులపల్లి మీదుగా, మక్త అనంతరం పిల్లాయి పెల్లి మీదుగా తిరిగి వెళుతున్నారు. నీటి ప్రవాహం



ఎక్కువగా ఉండటంతో వాగులు దాటి ప్రయత్నం చేయవద్దని, వర్షాల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.




## మొంథా తుఫాన్ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ హనుమంతరావు

యాదాద్రి భువనగిరి ప్రభాతవార్త

తుఫాన్ ప్రభావంతో జిల్లాలో వచ్చే రెండు, మూడు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న ందున ప్రజలు అత్యం త జాగ్రత్తగా ఉండా లని జిల్లా కలెక్టర్ ప ానుమంతరావు . అత్య వసర పరిస్థితుల్లో తప్ప ఎవ్వరూ బయటకు రావొద్దని ఆయన హె చ్చరించారు.బుధవారం జరిగిన జూమ్ మీటింగ్ లో అదనపు కలెక్టర్లు, రెవెన్యూ, ఆర్డీవో, పోలీస్, ఇరిగేషన్, ఆర్ అండ్ బీ, ఫైర్, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, పంచాయతీ రాజ్, వైద్య శాఖల అధికారులు పాల్గొన్నారు.కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, పాడుబడిన, శిథిలావస్థ భవనాల్లో ఎవరూ నివసించకూడదని,అటువంటి కుటుంబాలను సురక్షి త ప్రదేశాలకు తరలించాలని ఆదేశించారు.చెరువులు, వాగులు, మూసి పరివాహక ప్రాంతాల్లో ప్రజలు, పశువులు ఎవరూ వెళ్లకుండా చూడాలని సూచించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవకుండా టార్పాలిన్ షీట్లు కప్పాలని సూచించారు.విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లను ఎట్టి పరిస్థితుల్లోనూ తాకరాదని ప్రజలకు హెచ్చరిక జారీ చేశారు.పంచాయతీ సెక్రటరీలు గ్రామాల్లో టామ్ టామ్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.పిడుగులు పడే ప్రమాదం ఉన్నందున చెట్ల కింద నిలబడరాదని తెలిపారు.లో లెవెల్ కాజ్‌వేలు, చిన్న బ్రిడ్జిల వద్ద పోలీస్, రెవెన్యూ, పంచాయతీ రాజ్ శాఖల సిబ్బందితో బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు.మెడికల్ సిబ్బంది గ్రామాల్లో అందుబాటులో ఉండి వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రతి అధికారి అప్రమత్తంగా ఉండాలని, ప్రజలు, పశువులు, ఆస్తులకు ఎలాంటి నష్టం జరగకుండా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని కలెక్టర్ హనుమంతరావు స్పష్టం చేశారు.ఈ జూమ్ మీటింగ్ లో జిల్లా స్థాయి అధికారులు, రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, వైద్య, మున్సిపల్, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## మహాదేవపురంలో. విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు

బీబీనగర్, అక్టోబర్ 29 ప్రభాతవార్త:



మండలంలోని మహదేవపురం గ్రామంలో గల అతి పురాతనమైన అక్కన్న మాదన్నలు నిర్మించిన ఆలయాల్లో వచ్చే నెల 7 నుండి 10వ తేదీ వరకు అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ కవాడపు శివారెడ్డి తెలిపారు. బుధవారం శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ కమిటీ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ సమావేశానికి విగ్రహ దాతలు ప్రతిష్ట దాతలను, ప్రతిష్ట ఉత్సవాల దాతలను ఆహ్వానించి ఆలయ కమిటీ గ్రామస్తులతో కలిసి ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివాలయం లో పార్వతి అమ్మవారి నూతన విగ్రహ ప్రతిష్ట, గణపతి, మహానంది విగ్రహ ప్రతిష్టాపన, వేణుగోపాల స్వామి గోపురంపై కుంభాభిషేకం, ఆంజనేయస్వామి గోపురం పైన కలశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మాజీ చైర్మన్ దండెం ప్రభాకర్, ఈవో రుద్ర వెంకటేశం, విగ్రహ దాతలు తంతరపల్లి రామచంద్ర గౌడ్, ఆకుల శ్రీనివాస్, ప్రతిష్ట దాతలు అభిలాష్ రెడ్డి, మాజీ సర్పంచ్ దేవరకొండ వేణుగోపాల్, ధర్మకర్తలు కందాడి రవణమ్మ బాల్ రెడ్డి, దండెం రవీందర్, గాండ్ల నాగేష్, మునిగల్ల కొండల్, గ్రామస్తులు ప్రతాప్ రెడ్డి, వెంకటేష్, కృష్ణ, శివరాం రెడ్డి, రవి సింగ్, కర్నాకర్ రెడ్డి, ప్రవీణ్, భాస్కర్ రెడ్డి, సంజీవ అర్చకులు శ్రీమన్నారాయణ, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## మ్నొతా తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

### సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి

భువనగిరి రూరల్ అక్టోబర్ 29 ప్రభాతవార్త :

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి అన్నారు.బుధవారం పట్టణ కేంద్రంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన జిల్లా కౌన్సిల్ సమావేశానికి అతిథులుగా సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం హాజరై మాట్లాడుతూ కోట్లాది ప్రజల నమ్మకానికి ప్రతీక ఐన ఎల్ఐసి సంస్థను ప్రైవేటు కంపెనీలకు అప్పజెప్పడం ప్రజల భవిష్యత్తును తాకట్టు పెట్టడమే అవుతుందని అన్నారు.ప్రభుత్వం నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ప్రజలు తిరుగుబాటు చేయాలని పిలుపునిచ్చారు. ఖమ్మం వేదికగా డిసెంబర్ 26న జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతాబ్ది ఉత్సవ ముగింపు బహిరంగ సభ ఓ చారిత్రాత్మక ఘట్టంగా మిగిలిపోతుందని ఇందుకోసం ప్రతి కార్యకర్త నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ట్రిబుల్ ఆర్ లో భూములు కోల్పోతున్న రైతులను ఆదుకోవాలని, బీసీ రిజర్వేషన్ ను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆమోదం తెలుపాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పంటలు దెబ్బతిని రైతంగం




తీవ్రంగా నష్టపోతుందని,తడిసిన వరి ధాన్యం, పత్తిని తేమ పేరుతో ఇబ్బందులు పెట్టకుండా వెంటనే కొనుగోలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండీ ఇమ్రాన్, సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శులు బోలగాని సత్యనారాయణ, చేడే చంద్రయ్య, రాష్ట్ర సమితి సభ్యులు గోద శ్రీరాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు కొల్లూరి రాజయ్య, కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ, బచ్చనగోని గాలయ్య, చెక్క వెంకటేష్, కుసుమని హరిచంద్ర, ఏశాల అశోక్, పల్లె శేఖర్ రెడ్డి, చిగుర్ల లింగం, పెరబోయిన మహేందర్, జిల్లా సమితి సభ్యులు గాదెగాని మాణిక్యం, అన్నెపు వెంకట్, కళ్లేపల్లి మహేందర్, రేకల శ్రీనివాస్, దాసరి లక్ష్మ య్య, గోరేటి రాములు, బబ్బురి శ్రీధర్, ఆలేటి బాలరాజు, ఇంజ హేమలత, వడ్లకొండ భరతమ్మ పాల్గొన్నారు.

## గుండాల మండలంలో బీఆర్ఎస్ లో భారీ చేరికలు

గుండాల, అక్టోబర్ 29 ప్రభాతవార్త :



సుద్దాల గ్రామంలో బీఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు జరిగాయి. మాజీ ఉప సర్పంచ్ బత్తిని రవి కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన 18 కుటుంబాలకు చెందిన సుమారు 100 మంది నాయకులు గులాబీ దళంలో చేరారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎండీ. ఖలీల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మందడి రామకృష్ణారెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గడ్డమీది పాండరి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మూగల శ్రీనివాస్, బీఆర్ఎస్ సుద్దాల గ్రామ శాఖ అధ్యక్షుడు కొండపల్లి మొగులాల్ తదితరులు కొత్తగా చేరిన వారిని గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.బీఆర్ఎస్ లో చేరిన నాయకులు మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వాన్ని బలోపేతం చేయడం, గ్రామాభివృద్ధి కోసం సమిష్టిగా పనిచేయడమే మా లక్ష ్యమని తెలిపారు.


## అడ్డగూడూరు భారీ వర్షంఇండ్లలోకి చేరిన నీరు

అడ్డగూడూరు, అక్టోబర్ 29 ప్రభాతవార్త:



మొంథా తుఫాన్ తో అడ్డగూడూరు మండలంలో బుధవారం ఉదయం నుండి భారీ వర్షం కురిసింది. దీంతో భారీగా వరద నీరు వచ్చి చేరుకోవడంతో మండలంలోని చెరువులు కుంటలు ఉప్పొంగాయి. గోవిందపురం అడ్డగూడూరు గ్రామాల మధ్య నక్కలవాగు ఉధృతంగా ప్రవహించడంతో పోలీసులు పహారా కాస్తున్నారు. ఆయా గ్రామాలకు రాకపోకలు నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. రేపాక గ్రామంలో పోతిరెడ్డికుంట అలుగు పోయడంతో సమీప ఇండ్లలో నీరు చేరింది. జెసిబి సహాయంతో నీటిని మళ్లించి ఇళ్లలో నివసిస్తున్న ప్రజలను పోలీసులు సురక్షి త ప్రాంతానికి తరలించారు. పంటలన్నీ దెబ్బ తినడంతో రైతులకు కన్నీళ్లు మిగులుతున్నాయి.

## కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



బీబీనగర్,అక్టోబర్ 29 ప్రభాతవార్త

:కొనుగోలు కేంద్రాలకు రైతులు తెచ్చిన ధాన్యం తడవకుండా చూడాలని డిపిఎం బాలరాజు అన్నారు. మండలంలోని అన్నంపట్ల, ఎర్రబెట్టి తండా లోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం సందర్శించారు. సందర్భంగా రిజిస్టర్ లను పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాల అదృష్ట ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సెంటర్ నిర్వాహకులకు సూచించారు. రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపిఎం మీనా సీసీలు శ్రీలత, పరుశురాం సెంటర్ ఇన్చార్జిలు నవ్య, శాంత, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# రైతులను నిండా ముంచిన మొంథా తుఫాన్

*మిర్యాలగూడ, అక్టోబర్ 29. ప్రభాతవార్త:*

ఉపరితల ఆవర్తన ద్రోణ ప్రభావితో గత మూడు రోజులుగా కురుస్తున్న ఎడతెరిపి లేని వర్షాలతో జనజీవనం అస్తవ్యస్తమైంది. మొంథా తుఫాన్ గా పిలవబడుతున్న ఈ తుఫాను వల్ల నల్లగొండ జిల్లా మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని పలు మండలాలలో విస్తారంగా కురుస్తున్న వర్షాలతో వందలాది ఎకరాల్లో చేతికొచ్చిన పంట నేలకొరిగి జలమయమవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. పలుచోట్ల రాలిపోయిన దాన్యంతో రైతులు దైన్యమైన స్థితిలో వేలాది రూపాయల అప్పు చేసి సాగు చేసిన పంటలు కళ్ళ ముందే నేలపాలు కావడం అది వరదల్లో మునిగిపోవడంతో దిక్కు తోచని స్థితిలో ఆందోళనలో ఉన్నారు. గరిష్టని కంటే అధికంగా డివిజన్ పరిధిలోని పలు మండలాల్లో బుధవారం వర్షపాతం నమోదు కావడం తుఫాన్ తీవ్రతను తెలియజేస్తుంది. డివిజన్లోని పది మండలాలలో వర్షపాతాన్ని పరిశీలిస్తే అనుముల 50.2, నిడమనూరు 36.2, త్రిపురారం 34. 0, మాడుగుల పల్లి 23.2, వేములపల్లి 16.8, మిర్యాలగూడ 25.2, దామచర్ల 62.8, అడవిదేవులపల్లి 47.8, తిరుమలగిరి 61.4, పెద్దవూర 80.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. ప్రస్తుతం తుఫాను వల్ల కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తమ యంత్రంగాన్ని అప్రమత్తం చేశారు. అదేవిధంగా డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం రాసులు వర్షానికి తడిసి ముద్దయ్యాయి. ఆరుగాలం శ్రమించిన రైతులు వేలాది రూపాయలు అప్పు చేసి సాగు చేసిన పంట చేతికం దే దశలో వర్షాల పాలు కావడంతో రైతులు



ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ నుండే వర్షాలు అధికంగా ఉండటంతో పంటలు ఏపుగా పెరిగి కోత దశకు వచ్చే సమయానికి వస్తున్న వర్షాలతో వేస్తున్న ఈదురుగాలులతో అవి నేల పాలయ్యాయి అకాల వర్షానికి. దిగుబడులు వస్తాయనుకున్న సమయంలో అకాల వర్షానికి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. దీంతో కౌలు రైతులు నిండామునిగిపోయారు. తుఫాన్ తీరం దాటినప్పటికీ వాతావరణ శాఖ జారీ చేసిన హెచ్చరికలతో ఇంకా ముప్పు పొంచి ఉందని హెచ్చరికలతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలతో కుంటలు చెరువులు వాగులు వంకలు నుండి పొంగి పొర్ల డంతో పంట పొలాలే కాకుండా రహదారులు లోతట్టు ప్రాంతాల్లో జలమయమై రాకపోకలకు ఇబ్బంది కలగడంతో పాటు చెరువులు, అలుగులు కుంటలు నిండి మొత్తళ్లు పోస్తున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట నష్టపోయిన వివరాలను నివేదిక ద్వారా ఉన్నత అధికారులకు పంపనున్నట్లు తెలిపారు.

# దళితుల ఆత్మగౌరవ ర్యాలీని విజయవంతం చేయాలి

*మిర్యాలగూడ. అక్టోబర్ 28. ప్రభాతవార్త:*



దేశ సర్వోన్నత న్యాయస్థాన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డియర్ గవాయి పై దాడి చేసిన నిందితులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పై నవంబర్ 1న నిర్వహించనున్న దళితుల ఆత్మగౌరవ ర్యాలీని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ అన్నారు. బుధవారం స్థానిక ఆర్య సమాజ్ భవన్ లో పట్టణ అధ్యక్షులు ఉబ్బ పల్లి రాజ్ కుమార్ మాదిగ అధ్యక్షతన నిర్వహించిన పట్టణ ఎమ్మార్పీఎస్ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి స్థానంలో ఉన్న దళితుడికే రక్షణ లేకపోతే సామాన్య దశలకు ఎలా ఉంటుందని, దాడి జరిగి సుమారు రెండు వారాలు అయినప్పటికీ నిందితపై ఇప్పటివరకు ఎలాంటి కేసు నమోదు చేయకపోవడం శోచ శోచనీయమన్నారు. గవాయి పై జరిగిన దాడి దళితుల ఆత్మగౌరవం దెబ్బతిందని, దాన్ని నిరసిస్తూ లక్షలాది మందితో హైదరాబాదులో నిర్వహించనున్న దళితుల ఆత్మగౌరవ ర్యాలీని విజయవంతం చేసేలా అందరు కదలి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు దైద సత్యంమాదిగ, సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సందాల శంబయ్యమాదిగ, నాయకులు మోహన్, అఖిల్ పెద ఎల్లయ్య, వెంకటేశ్వర్లు, నాగయ్య, నరేష్, గోపి, శ్రీకాంత్, అవినాష్, సాయినాథ్, యశ్వంత్, శరత్ కుమార్, అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు దైద శ్రీనివాస్ తదితరులున్నారు.

# ఆహారంతోనే గర్భిణీలకు సంపూర్ణ ఆరోగ్యం

*మిర్యాలగూడ. అక్టోబర్ 29 ప్రభాతవార్త*

పౌష్టికారం తోనే గర్భిణీలు సంపూర్ణంగా ఉంటారని మిర్యాలగూడ ఐఅర్బన్ సిడిపిఓ ఆర్. మమత అన్నారు. బుధవారం ప్రాజెక్టు పరిధిలోని గాంధీనగర్ సెక్టార్ పరిధిలోని మొదట పాప పుట్టి, రెండవ సారి గర్భిణీ లబ్ధిదారురాలను కలిసి అవగాహనా కల్పించేందుకు సీడీపీఓ గృహ సందర్శన చేశారు. గృహ సందర్శనలో భాగంగా ఆమె మాట్లాడుతూ ఆ గర్భిణీకి మంచి పౌష్టికాహారం తీసుకోవాలని, బ్లడ్ శాతం ఎక్కువగా ఉండేలా చూసుకోవాలన్నారు. అదే విధంగా బిడ్డ పుట్టిన గంట లోపు ముర్రుపాలు పట్టించాలని వివరించారు. ఇటీవల కాలంలో అనేక రకాల శిశు విక్రయాలు జరుగుతున్నాయని, అది తీవ్రమైన నేరమని, ఎవరైనా శిశువులను విక్రయించేందుకు ప్రయత్నించినా, విక్రయించినట్లు అయితే చట్ట పరంగా



కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఆడ పిల్లల కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ఏర్పాటు చేసిందని వివరించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ మహమ్మద్ నజీమా బేగం, బ్లాక్ కో ఆర్డినేటర్ కవిఅంగన్వాడీ టీచర్ టి.అరుణ, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సిజెఐ జస్టిస్ గవాయ్ పై జరిగిన దాడిని ఖండించాలి

*సూర్యాపేట టౌన్, అక్టోబర్ 29, ప్రభాతవార్త*

:నవంబర్ 1వ తేదీన హైదరాబాదులో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ పై సుప్రీంకోర్టులో జరిగిన దాడికి నిరసనగా జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కోర్టులో సీనియర్ న్యాయవాది డపుకు మల్లయ్య ఆధ్వర్యంలో న్యాయవాదులతో జరిగిన సమావేశంలో మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ జస్టిస్ గవాయ్ మహారాష్ట్రలోని మహర్ కులంలో జన్మించాడని, ఆయన ఎంతో కష్టపడి న్యాయవాద వృత్తిని చేపట్టారని అంచలంచెలుగా ఎదుగుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఆయన పదవి బాధ్యతలు చేపట్టారని అటువంటి వ్యక్తిపై ధర్మం పేరుతో దాడి చేయడం అమానుషమని అన్నారు. విశ్వాసాల పేరుతో ధర్మం ముసుగులో న్యాయమూర్తి పై దాడి చేస్తే చట్టపరిధిలోకి రాదా అని ఆయన ప్రశ్నించారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై జరిగిన దాడిని అన్ని రాజకీయ పక్షాలు ఖండించాయి తప్ప ఏ ఒక్కరు కూడా నిరసన కార్యక్రమం చేపట్టలేదని అన్నారు. ఎంఆర్ పిఎస్ ఆద్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద, మండల కేంద్రాలలో నిరసనలు చేపట్టామని అన్నారు. చట్ట ప్రకారం ఢిల్లీ పోలీసులు కేసు నమోదు చేయాలని కానీ ఎటువంటి కేసులు నమోదు కాలేదని ఇది చాలా విచారకరమని ఆయన చెప్పారు. ఇటువంటి సంఘటన జరిగినప్పుడు పోలీసులు వెంటనే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. జస్టిస్ గవాయ్ పై జరిగిన దాడిని జాతీయ మానవ హక్కుల కమిషన్ ఎందుకు పరిగణలోకి తీసుకోలేదని ప్రశ్నించారు. జస్టిస్ గవాయ్ పై దాడిని దళితుల ఆత్మగౌరవంపై జరిగిన దాడిగా తాము భావిస్తున్నామని, భారత రాజ్యాంగంపై జరిగిన దాడిగా భావించాలని ఎమ్మార్పీఎస్ పిలుపునిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సూర్యాపేట అధ్యక్షులు సుంకర లింగయ్య, సుంకరబోయిన రాజు, దావుల వరప్రసాద్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ షఫివుల్లా, ఫరిదుద్దీన్, నూకల సుదర్శన్ రెడ్డి, వసంత సత్యనారాయణ పిళ్లై, ఎమ్మార్పీస్ ఎంఎస్పి సమన్వయకర్త చింతలపాటి చిన్న శ్రీరాములు, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న, రెబల్ శ్రీను, ఎర్ర వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.



## మిర్యాలగూడ వార్త



# సామాజిక సేవ లక్ష్యంగా పోలీసులు

డి.ఎస్.పి రాజశేఖర్ రాజు

*మిర్యాలగూడ, అక్టోబర్ 29. ప్రభాతవార్త:*



శాంతి భద్రతల పరిరక్షణతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో పోలీసులు పాల్గొనటం అభినందనీయమని మిర్యాలగూడ డి.ఎస్.పి కె రాజశేఖర్ రాజు అన్నారు. పోలీసుల అమరవీరుల సంస్కరణ వారోత్స వాల్లో భాగంగా బుధవారం స్థానిక ప్రాంతీయ ఆస్పత్రిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు పోలీస్ అధికారులు, పోలీసులు ఈ శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం డిఎస్పి రాజశేఖర్ రాజు మాట్లాడుతూ పోలీసులు తమ విధినిర్వహణ లో చట్టపరంగా పనిచేస్తున్నప్పటికీ సామాజికస్ఫృహ తో సమాజ కార్యక్రమాలలో పాల్గొనడం పలువురికి ఆదర్శ నీయమన్నారు. అదే స్ఫూర్తితో పలువురు యువకులు రక్తదాన శిబిరంలో పాల్గొని తమ సేవా గుణాన్ని చాటుకున్నారు. పోలీసు అమరులు తమ ప్రాణాలను పణంగా పెట్టిన స్ఫూర్తితో ఉద్యోగ బాధ్యతలు చేపట్టి అంకిత భావంతో ప్రతి పోలీసు పని చేయాలన్నారు. రక్తదానం చేయడము మరొకరికి ప్రాణదానం చేయడమేనన్నారు. రక్తదాన శిబిరంలో పాల్గొన్న వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ పీ యన్ డి ప్రసాద్, పట్టణ ఒకటవ, రెండవ సీఐలు నాగభూషణరావు, జెట్టి సోమ నర్స య్యా, ఎస్సైలు సైదిరెడ్డి, రాంబాబు, లక్ష్మ య్యా, కృష్ణయ్యా, సూపరెంటెంట్ సమద్, డాక్టర్ ప్రవీణ్ కుమార్, రైటర్లు వీరబాబు, రాజారామ్ నాయక్, నరసింహ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా మందుల సామెల్ ప్రచారం

*జాజిరెడ్డిగూడెం అక్టోబర్ 29(ప్రభాత వార్త)*



జూబ్లీహిల్స్ ఉపఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ బుధవారం బోరబండ రాజ్ నగర్ కాలనీలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రజా రంజక పాలన కొరకు ప్రతి ఒక్కరు హస్తం గుర్తు ఓటు వెయ్యాలని ఇంటి ఇంటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఇందుర్తి వెంకట్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు గుడిపల్లి మధుకర్ రెడ్డి యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల రమేష్ బోరబండ ఇంచార్జ్ అనిల్ గౌడ్, యాదగిరితో పాటు పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా ప్రజలను కలిసిన నాయకులు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించి ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు సహకరించాలని కోరారు

# మండలంలో నేల వాలిన వరి పంట

## అన్నదాతలను నట్టేట ముంచిన తుఫాన్

*నేరేడుచర్ల అక్టోబర్ 29 ప్రభాతవార్త*

బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుఫాన్ ప్రభావంతో అన్నదాతలు ఆరుగాల శ్రమించి పండించిన వరి పంట నేలకొరిగి అపార నష్టం వాటిల్లింది, ఈ తుఫాన్ ప్రభావమే కాకుండా ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు ఇప్పటికే వందలాది ఎకరాలు నేలకొరకగా , తుఫాన్ తీవ్రతతో కురుస్తున్న వర్షాలకు ఈదురుగాలులకు వరి పంట అంతా నేలకు కలుసుకొని పోయి వేలాది ఎకరాల పంటకు తీరని నష్టం వాటిల్లింది, ప్రస్తుత వానాకాల పంట సీజన్ ఆది నుండి కష్టాలతోనే వరి సాగు చేపట్టారు, యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు పడి సాగు చేస్తున్న రైతుకు మొన్నటి దాకా పంటను కాపాడుకునేందుకు పోరాటం చేసి శ్రమించి పెట్టుబడులు పెట్టి పండించుకున్న పంట నేడు తుఫాన్ ప్రభావంతో నేలకొరిగి పంట చేతికి



రావడం అనేది కష్టంగానే కనిపిస్తుంది, నేరేడుచర్ల మండలంలో అధికారుల అంచనా ప్రకారం 24500 ఎకరాల వరి పంట సాగు చేయగా అధికారుల లెక్కల ప్రకారం 3 వేల ఎకరాల వరి పంట నేలకొరిగిందని చెప్తున్నప్పటికీ గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి గాలులకు అధికారుల అంచనాకు మించి నష్టం వాటిల్లిందని రైతులు లబోది ఇవ్వమంటున్నారు, అంతేకాకుండా ఈ తుఫాను ప్రభావం రాబోయే రెండు రోజుల్లో తెలంగాణ ప్రాంతం పై ఎక్కువ ప్రభావం ఉంటుందని అంచనా వేస్తుండడంతో మిగిలిన వరి పంట సైతం నేలపాలయ్యే అవకాశం ఉందని అన్నదాతల గుండెలు గుబేలు మంటున్నాయి, తుఫాను కారణంగా కురుస్తున్న వానలు గాలులకు వరి కంకుల బరువును ఆపలేక పైరు నేలకు చాపలాగా చుట్టుకుపోతుంది, నేలకు వాలిన వరి కంకులు భూమికి ఆనుకొని ఉండడంతో రెండు రోజుల్లో మొలకలు వచ్చే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, తుఫాన్ ప్రభావం ఇంకా రెండు మూడు రోజులు ఉండే అవకాశం ఉండడంతో ఈ గండం గడిచి ధాన్యం చేతికి వచ్చేనా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, రైతులు రైతు సంఘాల నాయకులు నేలకొరిగిన వరి పంట నష్టాన్ని అంచనా వేసి తగు నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు

# హుజూర్ నగర్ వార్త

## గడ్డిపల్లి పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

*గరిడేపల్లి, అక్టోబర్ 29, ప్రభాతవార్త :*





తెలంగాణ రాష్ట్రంలోని ములుగు లో ఉన్న కొండ లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం లో సూర్యాపేట జిల్లా గడ్డిపల్లిలో డాక్టర్ గంటా గోపాల్ రెడ్డి హార్టికల్చర్ పాలిటెక్నిక్ విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. గడ్డిపల్లి పాలిటెక్నిక్ కళాశాల లో చదువుతున్న వివిధ ప్రాంతాలకు చెందిన 18 మంది విద్యార్థులు బిఎస్సి హార్టికల్చర్ కౌన్సిల్లో సీట్లు సాధించినట్లు కళాశాల సెక్రటరీ డాక్టర్ ఎం స్నేహలత బుధవారం విలేకరులకు తెలిపారు. 2025 లో హార్టి సెట్ ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థులు మంగళవారం ములుగు లోని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయంలో జరిగిన కౌన్సిలింగ్ కి హాజరయ్యారు. ఈ కౌన్సిల్లో ప్రథమ, ద్వితీయ ర్యాంకుతో పాటు మొదటి పది ర్యాంకుల్లో ఏడు సీట్లను గడ్డిపల్లి పాలిటెక్నిక్ విద్యార్థులు సాధించారు. యూనివర్సిటీలో మొత్తం 34 సీట్లు ఉండగా 18 సీట్లు గడ్డిపల్లి లోని పాలిటెక్నిక్ కళాశాలకు చెందిన విద్యార్థులు సాధించడం విశేషం అన్నారు. మొదటి ర్యాంకు నల్గొండ జిల్లా, పీఏ పల్లి మండలం మాదాపురం గ్రామానికి చెందిన దాసరి హన్సిక ప్రథమ ర్యాంక్ సాధించగా, సూర్యాపేట పట్టణానికి చెందిన వెంపటి ఉస్మిత ద్వితీయ ర్యాంకు, నల్గొండ జిల్లా, మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామానికి చెందిన తురక చంద్రిక మూడవ ర్యాంకును సాధించిందని తెలిపారు. వీరితో పాటు మరో 15 మంది విద్యార్థులు కౌన్సిల్ ద్వారా సీట్లు సాధించారు. కౌన్సిల్లో సీట్లు సాధించిన విద్యార్థులందరికీ హైదరాబాదులోని రాజేంద్రనగర్, వనపర్తి జిల్లాలోని మోజెర్ల, మహబూబాబాద్ జిల్లాలోని మల్యాల లో ఉన్న ఉద్యాన కళాశాలలో సీట్లను కేటాయించినట్లు ఆమె వివరించారు. డాక్టర్ గంటా గోపాల్ రెడ్డి హార్టికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల లో చదివి అత్యధికంగా కౌన్సిల్ ద్వారా 18 సీట్లు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రతిభ చాటిన విద్యార్థులందరికీ కళాశాల చైర్మన్ డాక్టర్ ఎం నర్సింహారెడ్డి, డైరెక్టర్లు, ప్రిన్సిపల్, కళాశాల సిబ్బంది అభినందించారు.

# రోజంతా వర్షం.... స్తంభించిన జనజీవనం

*నేరేడుచర్ల అక్టోబర్ 29 ప్రభాతవార్త*

తుఫాన్ ప్రభావంతో నేరేడుచర్ల పట్టణము మండలంలో బుధవారం రోజంతా వర్షం కురవడంతో జనజీవనం స్తంభించిపోయింది, మంగళవారం సాయంత్రం నుండి బుధవారం రోజు మొత్తం చలి గాలులతో కూడిన వర్షం కురవడంతో ప్రజలంతా గృహాలకే పరిమితమయ్యారు, దినసరి కూలీలు వ్యాపారులు వివిధ వ్యాపార వాణిజ్య సంస్థల్లో పనిచేసే కార్మికులు తమ విధులకు వెళ్లలేకపోయారు, గృహస్తులు నిత్యావసర వస్తువులు కూరగాయలు తదితరాల కొనుగోలుకు గొడుగులు, రైన్ కోటు సహాయంతో వీధులకు రావలసిన పరిస్థితి నెలకొంది, స్థానిక జాన్ పహాడ్ రోడ్డులో గృహంలోని చెట్టు



ఈదురుగాలులకు కూలిపోయింది, వీధులన్నీ వర్షం నీటితో నిండిపోయాయి, వినియోగదారులు రాకపోవడంతో వ్యాపార వాణిజ్య సంస్థలు వెలవెలబోయయి, జిల్లా కలెక్టర్ ఆదేశం మేరకు స్థానిక ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలు సెలవు ప్రకటించాయి, చలిగాలుల ప్రభావంతో వాతావరణ మొత్తం చలితో నిండి ఉండడంతో పిల్లలు వృద్ధులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు,



అసలే వ్యాపారం మందకోడిగా ఉండటమే కాకుండా ఈ తుఫాన్ ప్రభావంతో రెండు మూడు రోజులు ప్రజలు వీధుల్లోకి రాలేని పరిస్థితి ఉండగా తమ వ్యాపారం మరింత దెబ్బతింటుందని వ్యాపారస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, తుఫాన్ ప్రభావంతో సెలవు వాతావరణం నెలకొంది

## పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

*గరిడేపల్లి అక్టోబర్ 29 ప్రభాతవార్త*



సిపిఎం తుఫాన్ తాకిడికి రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పంట నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్ కే యాకూబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని అబ్బి రెడ్డిగూడెం గ్రామంలో వర్షాలకు నేల వాలిన పంట పొలాలను ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన పంట తీరా చేతికి వచ్చే సమయానికి మొంథా తుఫాన్ రావడంతో పండిన వరి పంట పూర్తిగా నేలపాలైందన్నారు. వెంటనే ప్రభుత్వం నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు రూ 50.000 నష్ట పరిహారం చెల్లించాలని ఆయన కోరారు. వరి పంటకు పెట్టుబడి మొత్తం పెట్టి తీరా పంట చేతికి వచ్చే సమయానికి తుఫాన్ వల్ల రైతులు తీవ్రగా నష్టపోయారని వారికి నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తడిసిన, మొలకెత్తిన వరి ధాన్యాన్ని ఐకెపి కేంద్రాల ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. కార్యక్రమంలో వీరస్వామి, వెంకట్ రెడ్డి, వెంకన్న, సోమయ్య, శ్రీనివాస్ రెడ్డి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను, ప్రజలను ఆదుకోవాలి

*హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 29, ప్రభాతవార్త*

:మొంథా తుఫాన్ వల్ల కురుస్తున్న అకాల వర్షాలతో పట్టణసపోయిన రైతులను, వర్షాలకు ఇల్లు కూలిన ప్రజలను ప్రభుత్వ ఆదుకోవాలని బిజెపి పట్టణ పార్టీ అధ్యక్షుడు కొండా హరీష్ గౌడ్ ఒక పత్రికా ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాన్



ప్రభావం రాబోయే రెండు, మూడు రోజులు ఉంటుందని అధికార యంత్రాంగం తక్షణమే స్పందించి ముందస్తు సహాయక చర్యలను ప్రారంభించాలని కోరారు. లోతట్టు ప్రాంతాల వారిని, పురాతన శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ఉన్న వారికి పునరావస కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. చెరువులు, వాగులు వర్షాలకు నిండి పొంగుతు న్నందున రైతులని అప్రమత్తం చేయాలన్నా రు. హుజూర్నగర్ డివిజన్ కేంద్రంగా సహాయక కాల్ సెంటర్ ని ఏర్పాటు చేసి అధికారులు పర్యవేక్షి ం చాలన్నారు.

# మెంథా తుఫాన్ తో రైతన్నలు విలవిల

## !మండల వ్యాప్తంగా నీట మునిగిన పంటలు..

*హుజూర్ నగర్ రూరల్,అ ,ప్రభాతవార్త*

మెంథా తుఫాన్ ప్రభావంతో మంగళవారం రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని అనేక గ్రామాలలో వందల ఎకరాలలో వరి పైరు నేలకొరిగి నీట మునిగాయి. వరికంకి పాలు పోసుకొని ధాన్యంగా తయారు కాబోతున్న ఈ కీలక దశలో వరి పొలాలు నేలకొరిగి నీటి మునగడం తో రైతన్న వెన్నుపూస విరిగినట్లు అయింది. మండలంలోని వివిధ గ్రామాలలో గల చెరువులు, బావులు, వాగులు, వంకలు, బోర్లు అన్ని నీటితో నిండి ఏ



క్షణానైనా కట్టలు తెంచుకునే ప్రమాదాన్ని పొంచి ఉన్నాయి. దీంతో రైతన్నలు తీవ్ర ఆందోళన చెంది తున్నారు. మండలంలోని గోపాలపురం, అమరవరం, వేపలసింగారం గ్రామాలలో తుఫాన్ దెబ్బకి పంటలు నీట మునిగడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అదేవిధంగా మండలంలోని వేపలసింగారం మిట్టగూడెం,



కరక్కాయల గూడెం గ్రామాలలో వర్షం ప్రభావానికి పెద్ద పెద్ద చెట్లు కూలిపోయి గ్రామాలలో రాకపోకలు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా గోపాలపురం గ్రామస్తులు కాల్వ శ్రీనివాసరావు, కేవీ సత్యనారాయణ, కాల్వ వీరేశ్వరరావు లు మాట్లాడుతూ మండలంలోని ఏ ఏ గ్రామాలలో ఎంత మేరకు వరి పంటకు నష్టం వాటిల్లింది, ఎన్ని నివాస గృహాలకు నష్టం వాటిల్లిందనే విషయాలను అధికారులు గుర్తించి వారిని ఆదుకోవాలని కోరారు.

## ఏసీబీకి పట్టుబడిన యాదగిరిగుట్ట దేవస్థానం ఎలక్ట్రిసిటీ ఈఈ. టెండర్ విషయంలో లంచం తీసుకుంటూ పట్టుబడిన రామారావు

*యాదగిరిగుట్ట, అక్టోబర్ 29, ప్రభాతవార్త :*

యాదగిరిగుట్ట దేవస్థానం విద్యుత్తు శాఖ ఈఈ రామారావు ఏసీబీ వలకు చిక్కుకున్నారు. బుధవారం సాయంత్రం ఉప్పల్ లో ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఓ కాంట్రాక్టర్ వద్ద నుండి 1,90,000 రూపాయలు లంచం తీసుకుంటున్న సమయంలో రామారావు అడ్డంగా దొరికిపోయాడు. ప్రస్తుతం రామారావు హైదరాబాద్ ఎండోమెంటు లో ఇన్చార్జి ఎస్సీగా విధులు కూడా నిర్వహిస్తున్నారు. దేవస్థానంలో టెండర్ విషయంలో 10 లక్షల రూపాయలు టెండర్ వేస్తే రాకపోవడంతో తిరిగి డబ్బు ఇవ్వమని అడిగితే రెండు లక్షల రూపాయలు రామారావు డిమాండ్ చేశారు. దీంతో రామారావును అరెస్టు చేసినట్లు తెలిసిందిగుట్ట గుడిలో ఈఈ స్థాయి అధికారి ఏసీబీకి పట్టు పడడం ఇదే మొదలు: యాదగిరిగుట్ట శ్రీ లక్షీ ్మనరసింహస్వామి దేవస్థానంలో ఎలక్ట్రికల్ ఈఈ, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్చార్జ్ ఎస్.ఈ గా పనిచేస్తున్న ఊడెపు రామారావు బుధవారం రాత్రి ఒక కాంట్రాక్టర్ నుంచి 1,90,000 లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ చరిత్రలో ఎస్.ఈ స్థాయి అధికారి, గుట్ట దేవస్థానంలో ఈఈ స్థాయి అధికారి ఏసీబీకి పట్టు పడడం ఇదే ప్రథమం. గత కొన్నేళ్లుగా రామారావుపై అవినీతి ఆరోపణలు పెద్ద ఎత్తున రావడం సర్వసాధారణమైపోయింది. ఉప్పల్లోని మెడిప్లస్ మెడికల్ షాప్ వద్ద జరిగిన ఈ ట్రాప్ తర్వాత రామారావును యాదగిరిగుట్ట శ్రీలక్షీ ్మనరసింహస్వామి దేవస్థానం లోని ప్రధాన కార్యాలయానికి తీసుకువచ్చిన ఏసీబీ అధికారులు రామారావు ఇటీవల చేసిన సంతకాలు... తీసుకున్న ప్రాధాన్యత కలిగిన అంశాలు... ఎవరెవరికి మేలు చేసే చర్యలు తీసుకున్నారు... తదితర వివరాలను ఆరాధిస్తూ సోదాలు చేస్తున్నారు.

## ప్రజలు..అప్రమత్తంగా ఉండాలి..ఎస్ఐ సంధ్య.

*ఏన్కూరు,అక్టోబర్ 29, ప్రభాతవార్త :*




మొంథా తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తున్న నేప థ్యంలో మండ లములోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ సంధ్య సూచించారు.మొంథా తుఫాన్ ప్రభావంతో రాబోయే రెండు రోజులలో విస్తారమైన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మం డలంలో విస్తారంగా వర్షాలు కురవడంతోచెరువులు..వాగులు.. వంకలు..కాలువలు.. పొంగే ప్రమాదం ఉన్నందున ఈత..చేపల వేటకు ఎవరు కూడా వెళ్లరాదని..ముంపు ప్రమాదం ఉన్న గ్రామాల ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు శిథిలావస్థలో ఉన్న వంతెనలపై వరద ప్రభావం ఉన్న రోడ్లపై ప్రయాణం చేయవ ద్దన్నారు.విద్యుత్ స్తంభాలు..చెట్లు విరిగిపడే ప్రమాదాలు గతంలో చూశామ ని కావున ప్రతి ఒక్కరు వ్యక్తిగత జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని సూ చించారు. ఏ వైనా అత్యవసర పరిస్థితులలో 100 నెంబర్ కు డయల్ చేయాలని ఎస్ఐ సంధ్య కోరారు. మండల ప్రజల కోసం 24 గంటలు పాటు అందు బాటులో ఉండి సేవ చేస్తామని అన్నారు.ప్రజలు అందరూ సురక్షి తంగా ఉండేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె కోరారు.

## రోడ్డుపైకి వచ్చిన అలుగు చెరువు వరద నీరు

*ఏన్కూరు,అక్టోబర్ 29, ప్రభాతవార్త :*

మండలంలో కురుస్తు న్న వర్షాలకు మూలంగా వాగులు..వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి.రహదారులపై వరద ప్రవహించడంతో పూర్తిస్థాయిలో రాకపోకలు స్తంభించాయి.మండల కేంద్రం నుండి తిమ్మారావుపేట వెళ్లే రహదారి రాకపోకలు బంద్ జరిగాయి.తూతక్కలింగ న్నపేట గ్రామ సమీపంలో ఉన్న కల్వర్టు పైన వర్షపు నీరు ఒక్కసారిగా వరద రావడం తో ఎస్ఐ సంధ్య ప్రయాణికులు ప్రమాదాలు జరగకుండా ముందస్తు చ ర్యలు తీసుకున్నారు.రోడ్లకీ ఇరువైపులా ట్రాక్టర్లు అడ్డంగా పెట్టించి చర్యలు చేపట్టా రు. తూతక్కలింగన్నపేట గ్రామ సమీపంలో ఉన్న అలుగు చెరువు వరద పొంగిపొర్లడం వల్ల సుమారు 20 గ్రామాలకు రాకపోకలకు అంతరాయం కలిగాయి. గుడ్ న్యూస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రాంగణం అంతా నీటమయమైంది. రేపల్లెవాడ..నాచారం గ్రామాల మధ్య ఉన్న రాళ్ల వాగు పొంగి ప్రవహించడముతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. జన్నారం..ఆరికా యలపాడు గ్రామాల మధ్య ఉన్న వాగు పొంగి ప్రవహించడంతో రాకపోకలు పూర్తి గా నిలిచిపోయాయి. జన్నారం..గ్రామ సమీపంలో ని ఉన్న నిమ్మ వాగు నుంచి ఒక్కసారిగా నీరు పొంగి పొర్లి వంతెన రోడ్డుపైకీ ఉధృత ముగా ప్రవహిస్తుండడంతో ఆ సమయంలో అంజనాపురం నుంచి ఏనుకూరు వస్తు న్న డీసీఎం వ్యాను వరద నీటికి వాగులో కొట్టుకుపోయింది. అశ్వారావు పేట గ్రామానికి చెందిన డ్రైవర్ మురళి (30) వాగు లో కొట్టుకుపోయాడని

## ధాన్యం కొనుగోలును చేపట్టాలి




*తుర్కపల్లి ,అక్టోబర్ 29 ప్రభాతవా*

మ్తండల వ్యాప్తంగా సొసైటీ, ఐకెపి సెంటర్లను ప్రారంభించి వరి ధాన్యం కొనుగోలు చేపట్టాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అన్నారు.బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సమావేశాన్ని గడ్డమీది నరసింహ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల వ్యాప్తంగా రైతులు 20 రోజుల నుండి వారి ధాన్యాన్ని పిఎసిఎస్, ఐకెపి సెంటర్లకు తీసుకొచ్చి కొనుగోలు కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వారి ధాన్యాన్ని వాటికి పట్టాల వసతులు ప్రభుత్వం కల్పించాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్, కమిటీ సభ్యులు కొక్కొండ లింగయ్య, తలారి మాతయ్య, తుటి వెంకటేశం, పాల్గొన్నారు

## పోలీసు అమరవీరులకు ఘన నివాళులు



*తుర్కపల్లి, అక్టోబర్ 29 ప్రభాతవా*

పోలీసు అమరవీరుల సంస్కరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని తుర్కపల్లి మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలీసులు, యువత తో కలిసి క్యాండిల్స్ వెలిగించి పోలీసు అమరవీరులకు నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎస్సై తగ్గియోద్దీన్ మాట్లాడుతూ విధి నిర్వహణలో అమరులైన పోలీసు అమరవీరులకు గౌరవ పూర్వకంగా నివాళులర్పించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీసులు, యువకులు పాల్గొన్నారు

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



*రాజాపేట, అక్టోబర్ 29, ప్రభాత వార్త :*

గౌరవ రాచకొండ సీపీ సూచనల మేరకు "పోలీస్ స్మారక దినోత్సవం" సందర్భంగా రాజాపేట పోలీస్ సిబ్బంది కుర్రారాం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి కుర్రారం, నేమిల గ్రామాలలోలో కనీస అవసరాల గురించి సమాచారాన్ని ఎస్సై అనిల్ కుమార్ సేకరించారు.

## మహిళలకు వాయన తాంబూలాలు

*యాదగిరిగుట్ట, అక్టోబర్ 29, ప్రభాతవార్త :*



కార్తీక మాసం సందర్భంగా ప్రధాన యాదగిరిగుట్ట ఆలయ ముఖ మండపం నందు బుధవారం మహిళలకు వాయిన తాంబూలములను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు, ఆలయ అధికారులు పాల్గొని ఉన్నారు.




## అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు

*ఆలేరు, అక్టోబర్ 29, ప్రభాతవా*



మొంథా తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాల కారణంగా ఆలేరు పట్టణ, మండల ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని ఎస్హెచ్ఓ యాదాద్రి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నీటి ప్రవాహంలో ఉన్న కాలువలు, కల్వర్టులు దాటే ప్రయత్నం చేయరాదని, అలాగే పడిపోయిన విద్యుత్ స్థంభాలు, తెగిపోయిన వైర్లకు దూరంగా ఉండాలని సూచించారు.అలాగే చెట్ల క్రింద, పాత గోడల దగ్గర నిలబడకూడదని, కొత్త దారులు వాడకుండా ఎప్పుడూ ఉపయోగించే పరిచయ దారులనే అనుసరించాలని సూచించారు.పిల్లలను వర్షపు నీటిలోకి లేదా వరద నీటి సమీపంలోకి వెళ్లనీయరాదని తల్లిదండ్రులను హెచ్చరించారు.అత్యవసర పరిస్థితుల్లో 100 లేదా 112 నంబర్లకు డయల్ చేయాలని తెలిపారు.

## భారీ వర్షాల సమయంలో ప్రజలు చాలా జాగ్రత్తగా ఉండాలి

*మోటకొండూర్, అక్టోబర్ 29, ప్రభాతవార్త:*



భారీ వర్షాల సమయంలో ప్రజలు చాలా జాగ్రత్తగా ఉండాలని ఎస్సై అశోక్ అన్నారు. ఈ సందర్భంగా మొంథా తుఫాన్ ప్రభావం వల్ల మండల కేంద్రంతో పాటు మండల లోని వివిధ గ్రామాలో చెరువులు, కుంటలు, ముత్తడి పోస్తు న్నాయి రోడ్లన్నీ జలమయమయ్యాయి. చిన్నారులను వృద్ధులను ఒంటరిగా బయటికి పంపవద్దు అని అన్నారు. పోలీసుల సూచనలతో వెళ్లాలని అన్నారు. ప్రజలు ముఖ్యంగా విద్యుత్ స్తంభాలు, పడిపోయిన విద్యుత్ తీగలు, చెట్లు, మురుగు నీటి కాలువలు వంటి వాటికి దూరంగా ఉండాలి. వర్షాలు భారీగా ఉన్నప్పుడు ఇంట్లోనే ఉండటం అత్యవ సరం అయితే తప్ప బయటకు వెళ్ల వద్దు.వరదలు, నీరు నిలిచి ఉన్న ప్రదేశాలలో వాహనాల్లో వెళ్ళేట ప్పుడు జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని. అన్నారు అత్యవస రమైతే 100, 112 కి కాల్ చేయా లని ఎస్ఐ అశోక్ మండల ప్రజలకు తెలిపారు.

## మ్నొథా తుఫాన్ తో రైతుల ఆగం ఆగం

*మోటకొండూర్, అక్టోబర్ 29, ప్రభాతవార్త:*

మ్నొథా తుఫాన్ ప్రభావం వల్ల మండల కేంద్రంలో పాటు మండలంలోని గ్రామాలలో వాగులు, కుంటలు, చెరువులు, నిండి ముత్తడి పోస్తున్నాయి రోడ్లన్నీ జలమయమయ్యాయి రవాణా జనజీవనంస్తంభించింది ఎడతెరిపు లేకుండా బుధవారం ఉదయం నుంచి కురుస్తున్న వర్షాల కారణంగా గ్రామాల్లో . వరి ధాన్యం , ప్రత్తి పంట, నీటి పాలయ్యాయి రైతులు ఆశలు అడియాశలు అయ్యాయి. ఆరుగాలం కష్టించి పండించిన పంట కళ్ల ముందే తడిసి ముద్దయి న పంటలను చూసి రైతుల కన్నీరు మున్నీరయ్యారు మండలం కేంద్రం తోపాటు మండలంలోని వివిధ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు ఐ కె పి, పి ఎ సి ఎస్ కేంద్రాలలో తడిసి ముద్దయిన వరి ధాన్యం రైతుల జీవితం మొత్తం పంటపైనే ఆధారపడి ఉన్నామని మోటకొండూర్ మండల రైతులు ఆవేదన చెందుతున్నారు.వ్యవసాయ అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసి పై అధికారులకు పంపాలని రైతులకు తక్షణ నష్టపరిహారం ప్రభుత్వం అందించాలని అన్నదాతలు కోరుతున్నారు. తుఫాన్ తగ్గిపోయినప్పటికీ, పంటల నష్టం దాని గాయాలు మాత్రం రైతు గుండెల్లో ముద్ర వేసినా మ్నొథా తుఫాన్.

## పత్తి రైతులు స్లాట్ బుకింగ్ వాయిదా వేయాలి

*రాజాపేట, అక్టోబర్ 29, ప్రభాతవార్త :*

వాతావరణ పరిస్థితులు, నిరంతర వర్షాలను దృష్టిలో ఉంచుకుని, మార్కెటింగ్ డిపార్ట్మెంట్, సీసీఐ ఆదేశాల మేరకు, పత్తి రైతులందరూ స్లాట్ బుకింగ్ తాత్కాలికంగా వాయిదా వేయాలని రాజపేట వ్యవసాయ అధికారిని పద్మజ తెలిపారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ కపాస్ కిసాన్ యాప్లో స్లాట్ బుక్ చేసుకున్న రైతులందరూ తమ స్లాట్లను రద్దు చేసుకోవాలన్నారు. వర్షాలు తగ్గుముఖం పట్టే వరకు ఇకపై ఎలాంటి స్లాట్లను బుక్ చేసుకోకూడదని రైతులను కోరారు

# మొంథ తుఫాన్ బీభత్సం

**నష్టపోయి రైతులు ఆందోళనలో – ప్రభుత్వం తక్షణ సహాయం అందించాలని విజ్ఞప్తి**

*జాజిరెడ్డిగూడెం అక్టోబర్ 29(ప్రభాత వార్త)*

మొంథ తుఫాన్ ప్రభావంతో నిన్న రాత్రి నుండి కురుస్తున్న భారీ వర్షాలు అర్వపల్లి గ్రామ పరిసర ప్రాంతాల్లో తీవ్ర ప్రభావం చూపాయి. ఇప్పటికే కోతకు సిద్ధమైన పండించిన ధాన్యం, వరి చేలు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం నీట మునిగిపోవడంతో రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.గ్రామంలోని లోతట్టు ప్రాంతాల్లో నీరు చేరి, పండిన వడ్లు పూర్తిగా తడిసిపోయాయి. వడ్లు మొలకెత్తే ప్రమాదం ఉండటంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.“మొత్తం సీజన్ మొత్తం శ్రమించి పండించిన పంట ఇప్పుడు నీట మునిగిపోయింది. ప్రభుత్వం



తక్షణం స్పందించి మాకు సహాయం చేయాలి,” అని రైతు భైరబోయిన ఎల్లయ్య అన్నారు.రెండు రోజులుగా వర్షం ఆగకుండ కురవడంతో నీరు ఇంకా చేల నుండి తగ్గకపోవడం రైతులను మరింత కలవరపెడుతోంది. జాజిరెడ్డిగూడెం మండలంలోని అన్ని గ్రామ ప్రాంతాలలో వందల ఎకరాల వరి పంట నీట మునిగినట్లు సమాచారం.

# మొంథా తుఫాను నేపథ్యంలో అధికారుల పర్యవేక్షణ

*నూతనకల్.. అక్టోబర్ 29 ప్రభాతవార్త..*

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల (మొంథా తుఫాన్) నేపథ్యంలో అధికారులు మండలంలో పలు గ్రామాలను పర్యవేక్షి ంచి ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని మండల తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత ఎస్సై నాగరాజు లు స్థానిక అధికారులను ఆదేశించారు. బుధవారం మండల కేంద్రంలోని గుండ్ల సింగారం వద్దగల సూర్యాపేట దంతాలపల్లి ప్రధాన రహదారిపై గల పాలేరు వాగు ప్రవహిస్తున్న ఉధృతిని పరిశీలించారు.నీటి ఉధృతి ఎక్కువైనట్లయితే రాకపోకలను మూసివేయుటకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.తాళ్ళసింగారం కాటమయ్య టెంపుల్ నుండి పాతర్లపాడుకు వెళ్లే



రోడ్డు మార్గంలో నీటి ఉధృతి తీవ్రంగా ఉండడంతో రోడ్డు మార్గాన్ని బంద్ చేసినట్లు వారు తెలిపారు.ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతులు ధాన్యం తడవకుండా తగిన టార్పాలిన్ పట్టాలను ఏర్పాటు చేసుకొని దాన్యం తడవకుండా జాగ్రత్త వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పి ఆర్ ఏ ఈ కళ్యాణ్,పంచాయతీ కార్యదర్శులు ఏపిఎం వెంకట్ రెడ్డి, ఆర్ ఐ లు, కొనుగోలు కేంద్రాల నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి లో భారీ వర్షం

*తుంగతుర్తి . అక్టోబర్ 29. ప్రభాతవార్త..*

జిల్లాలోని తుంగతుర్తి మండలం లో అత్యధికంగా వర్షపాతం 110. 8!! మిల్లీమీటర్ల వర్షం నమోదుకోవడం జరిగింది తుఫాను గత రెండు రోజులుగా కురుస్తున్న తుఫాను ప్రభావంతో మండలంలోని సుమారుగా అన్ని చెరువులు అలుగులు పోస్తున్నాయి తుఫాను గాలి తో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పోసిన ధాన్యం తడిసి ముద్దవడమే కాకుండా కొట్టుకపోవడం లాంటివి జరిగింది .మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు స్థలాలు లేకపోవడంతో ఆయా గ్రామాల్లో గ్రామాల శివారులో ఉన్న బండల మీద, గుట్టల మీద ధాన్యపు రాశులను పోసుకున్నారు. ఈ వర్షం కారణంగా బండల మీద పోసిణ ధాన్యం కొట్టుకపోవడం జరిగింది. అలాగే తుఫాన్ గాలి అధికంగా రావడంతో వరిచేలు నేలకు ఒరిగి పోయాయి

# తుఫాన్ నేపథ్యంలో నీటిపారుదల అధికారులతో ఆర్డీవో అత్యవసర సమావేశం

*జాజిరెడ్డిగూడెం అక్టోబర్ 29(ప్రభాత వార్త)*



మొంథ తుఫాన్ ప్రభావం నేపథ్యంలో నీటిపారుదల విభాగ అధికారులతో ఆర్డీవో వేణు మాధవరావు అత్యవసర సమావేశం నిర్వహించారు. తుఫాన్ కారణంగా కుంటలు, చెరువులు అలుగుపోస్తుండటంతో, అన్ని మండల శాఖలను సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు.అధికారులు తక్షణ చర్యలు తీసుకుని ఎక్కడైనా నీరు ముంచెత్తే పరిస్థితులు ఏర్పడితే వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. తుఫాన్ ప్రభావం తగ్గేవరకు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆర్డీవో తెలిపారు.

# సంఘ బంధం సభ్యులకు శిక్షణ.

*.నూతనకల్.. అక్టోబర్ 29 ప్రభాతవార్త..*

మండల కేంద్రంలోని సంఘ బంధం 1 సభ్యులకు బుధవారం సీనియర్ సి ఆర్ పి ల చేత రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా సంఘాల నిర్వహణ, పటిష్టత,కమిటీల ఏర్పాటుపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సెర్ప్ స్టేట్ ప్రాజెక్ట్ మేనేజర్ వసంతసేన మాట్లాడుతూ సంఘాల పటిష్టతకు,అభివృద్ధికి సంఘ బందాల సభ్యులు కృషి చేయాలని,సంఘాల ద్వారా రుణాలను పొంది మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు డిఆర్డిఓ సురేష్, డిపిఎం ఐబి బెనర్జీ, ఏపీఎం వెంకట్ రెడ్డి, సీనియర్ సి ఆర్ పి లు అరుణ, ధనమ్మ,వివోఏ భాగ్యలక్ష్మి ్మ, వివో అధ్యక్షురాలు సరిత, సంఘ బంధం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సంగెం,వెంకేపల్లి,కోడూరు గ్రామాల మధ్య రాకపోకలు బంధు

*తుంగతుర్తి . అక్టోబర్ 29.ప్రభాతవార్త..*



ప్రభావంతో కురుస్తున్న వర్షానికి సంగెం, వెంకేపల్లి ,కోడూరు ల మధ్య రాకపోకలు బుధవారం బందు అయ్యాయి. సంగెం, వెంకేపల్లిల మధ్య ఉన్న చెరువు అలుగుపోయడంతో ఆ నీరు రోడ్డుపై నుండి ప్రవహిస్తుండటంతో గతంలోనే రోడ్డు మరమ్మత్తు పనులు చేస్తున్న కాంట్రాక్టర్ పనులు చేయకముందే భారీ వర్షాల కారణంగా రోడ్డు కోతకు గురైంది . కురుస్తున్న తుఫాను ప్రభావంతో అలుగు మరింత ఉదృతంగా ప్రవహించడంతో సంగెం, వెంకేపల్లి మధ్య రాకపోకలు బందు అయ్యాయి .అలాగే రుద్రమ చెరువు అలుగు పోయడంతో అక్కడంగా వస్తున్న అలుగు ఉధృతంగా ప్రవహించడంతో సంగెం, కోడూరు మధ్యల ఉన్న రోడ్డు బ్రిడ్జి పూర్తి కాకపోవడంతో అక్కడ నీరు ఉదృతంగా ప్రవహించడంతో సంగెం, కోడూరు ల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి మండలంలో ఉదయం నుండి సాయంత్రం వరకు ఎడతెరిపి లేకుండా వర్షం పడడంతో ప్రజలు ఎక్కడికి ఎక్కడ స్తంభించిపోయారు.

# నీట మునిగిన పంట పొలాలు రోధిస్తున్న రైతులు

*మద్దిరాల /అక్టోబర్ 29 :ప్రభాత వార్త*

:మొంథా తుపాన్ ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో చెరువులు కుంటలు నిండి అలుగులు పోస్తున్న క్రమంలో పంట సెన్లు నీట మునగడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతులు ఆరంగలం కష్టపడి పండించిన పంట నోటి కాడికి వచ్చి వర్షాల ప్రభావంతో నీట మునిగిపోవడంతో రైతులు ఏమి చెయ్యాలో దిక్కు తోచని స్థితిలో ఉన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పోసిన వడ్లు అకాల వర్షాలకు తడిసి ముద్దబడంతో అవి మొలకలు వస్తున్నాయని



రైతులు వాపోతున్నారు. వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆదుకుని నష్టపరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు.

## సూర్యాపేట వార్త



# ఎడతెరిపి లేని వాన చెరువులు కుంటలు అలుగు పోస్తున్నాయి

*తిరుమలగిరి అక్టోబర్ 29 ప్రభాతవార్త*



బుధవారం ఉదయం నుండి కురుస్తున్న వర్షాలకు చెరువులు కుంటలు మరోసారి నలుగురు పోస్తున్నాయి తుంగతుర్తి నియోజకవర్గం లోని అన్ని మండల మరియు గ్రామాలలో చెరువులు కుంటలు గతంలో నిండినప్పటికీ మరల ఈ బుధవారం కురిసిన వర్షాలతో నిండి చెరువులన్నీ జలకలతో సంతరించుకున్నాయి కొన్ని సందర్భాలలో అలుగులు పోసి రాకపోకలకు అంతరాయాలు ఏర్పడుతున్నాయి తిరుమలగిరి మండలంలోని ఎంగపాలెం వాగు ఉధృతంగా రావడంతో నందపురం తిరుమలగిరి నందపురం తాటిపాముల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది తాటిపాముల నందపురం ప్రజలు తిరుమలగిరికి రావాలనుకున్నవారు ముంద్రాయి మీదుగా రావాలని స్థానిక తహసిల్దార్ హరిప్రసాద్ ముందుగా అక్కడ పరిశీలించి ప్రజలను అప్రమిత్తం చేసి అటు నుండి దారుమర్లించారు అదే కాకుండా మాలిపురం చెరువు గతంలో కురిసిన వర్షాలకు అలుగు పోసినప్పటికీ బుధవారం కురిసిన వర్షాలకు ఉధృతంగా ప్రవహించాయిమండలంలో ఏదైనా సమస్య తలెత్తినట్లయితే హెల్ప్ లైన్ నెంబర్ కు ఫోన్ చేయొచ్చని అని చెప్పారు.

# మొంథా తుఫాన్ వల్ల ప్రజలు బయటికి రావద్దు

*తిరుమలగిరి అక్టోబర్ 29 ప్రభాతవార్త*




మొంథా తుఫాన్ వల్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో మండల ప్రజల అప్రమత్తంగా ఉంటూ ఈ క్రింది జాగ్రత్తలు పాటించండి తిరుమలగిరి ఎస్సై సిహెచ్ వెంకటేశ్వర్లు తెలిపారు ప్రజలందరూ జాగ్రత్తగా ఉండి ఈ జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు. నీటితో నిండిన ర వా దా ర ు ల ు , వా గ ు ల ు దాటకండి. వరద నీళ్లు ఇంట్లోకి ప్రవేశించే అవకాశం ఉంటే ముందుగానే సురక్షి త ప్రదేశాలకు వెళ్ళండి కూలిపోయే ప్రమాదం ఉన్న ఇళ్లలను ఖాళీ చేసి సురక్షి త ప్రాంతాలకు వెళ్ళండికరెంట్ షాక్ వచ్చే ప్రమాదం ఉన్నందువలన విద్యుత్ పోల్స్ ను తాకరాదు మరియు వాటి దగ్గరకు కూడా వెళ్ళరాదు.ఇల్లు చుట్టుపక్కల నీరు నిలువ ఉండకుండా డ్రైనేజీలను శుభ్రం చేసుకోండి భారీ వర్షాలు నేపథ్యంలో పిడుగులు పడే అవకాశం ఉన్నందువలన చెట్ల కింద మరియు ఖాళీ ప్రదేశాలలో నిలబడి ఉండరాదు.

# మొంథా తుఫాను వల్ల నష్టపోయిన రైతులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలి.

**బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు ఉప్పుల వీరు యాదవ్.**

*నూతనకల్.. అక్టోబర్ 29 ప్రభాతవార్త.*



మొంథా తుఫాను వల్ల నష్టపోయిన రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు ఉప్పుల వీరు యాదవ్ అన్నారు బుధవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆరుకాలం కష్టపడి పండించిన పంట చేతికొచ్చే సమయంలో వర్షాలు రావడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని కొనుగోలు కేంద్రాల్లో వడ్లు పోసి 20 రోజులు అయినా ఆంటాలు వేయకపోవడంతో వడ్లు తడిసి మలకెత్తుతున్నాయని తడిచిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని తడిసిన పత్తిని కూడా రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేసి పత్తి వరి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

## మహిళలు సర్వతో ముఖ అభివృద్ధి చెందినప్పుడే సమాజం అభివృద్ధి సాధ్యం



చౌటుప్పల్, అక్టోబర్ 29 ప్రభాతవార్త

మహిళలు సర్వతో ముఖ అభివృద్ధి చెందినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని లయన్స్ గవర్నర్ రేపాల మదన్మోహన్ పేర్కొన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సేవ ఆధ్వర్యంలో మహిళా సాధికారత నేపథ్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గవర్నర్ లయన్ రేపాల మదన్మోహన్, స్వామి రామానంద తీర్థ చైర్మన్ ఎన్ కిషోర్ రెడ్డి లు చేతులమీదగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్ కిషోర్ రెడ్డి మాట్లాడుతూ.. రామానంద తీర్థ సంస్థ ద్వారా జరుగుతున్న పలు శిక్షణల గురించి వివరించారు. బ్లౌజ్ లు కుట్టడంలో చాలా మెలుకువలు శిక్షణలో నేర్చుకోని. కుటుంబంలో ఆధారపడకుండా స్వావలంబన నైపుణ్యం సాదించాలని, స్త్రీ ఆర్థిక సామాజిక స్వావలంబన మన కలిగి ఉంటుందో ఆ దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందని అన్నారు. అనేక రంగాలలో మహిళలు సాధికారత సాధించాల్సి ఉందని తెలిపారు. అనంతరం గవర్నర్ లయన్ రేపాల మదన్మోహన్ మాట్లాడుతూ చౌటుప్పల్ లయన్స్ క్లబ్ ఆఫ్ సేవ చేస్తున్న పలు సేవా కార్యక్రమాలను అభినందించారు. మనిషి జన్మ గురించి గుర్తు చేశారు. పుట్టేటప్పుడు మాంసం ముద్దుగానే ఉంటామని, కాటికి వెళ్లేటప్పుడు అలానే ఉంటామని చేసిన మంచి పనులతోనే గౌరవం విలువ ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరు సేవా భావన అలవర్చుకోవాలని కోరారు. పాఠశాలల్లో విద్యార్థులకు కంటి చూపు మందగిస్తున్నట్లు లయన్స్ క్లబ్ సేవ ఆధ్వర్యంలో ప్రపంచవ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కారమే దిశగా పయనిస్తుందని అన్నారు. కార్యక్రమంలో జోన్ చైర్మన్ పోలోజు శ్రీనివాస్ చారి, దాచేపల్లి ప్రకాష్ గుప్తా, క్లబ్ అధ్యక్షులు తిరందాసు జగన్నాథ్, కార్యదర్శి అతహర్ పాషా, కోశాధికారి సిలువేరు మంగయ్య, జిల్లా కమిటీ సభ్యులు గోశిక కరుణాకర్, సభ్యులు ఉప్పు ఆంజనేయులు, కొసనం రామిరెడ్డి, అయ్యాడపు ప్రతాపరెడ్డి, చింతల ప్రభాకర్ రెడ్డి,పోలోజు రాజు చారి, శిక్షకురాలు బాలభారతి తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ వార్త



## మొంథా తుఫాన్ కారణంగా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ హనుమంతరావు

చౌటుప్పల్ అక్టోబర్ 29 ప్రభాతవార్త

తుఫాను పట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు ప్రజలకు సూచించారు. ఇటీవల కురిసిన వర్షాలకు చౌటుప్పల్ చెరువు పై భాగంలోని ప్రధాన చెరువులు నిండి భారీగా చౌటుప్పల్ చెరువులోకి వర్షపు మీద వస్తున్న సందర్భంగా బుధవారం చౌటుప్పల్ చెరువును ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముందస్తుగా ఎఫ్ టి ఎల్ పరిధిలో, చెరువు చుట్టూ ఉన్న లోతట్టు ప్రాంతాలలో తిరిగి పరిశీలించారు. చెరువు నిండిన తర్వాత చుట్టూ పక్క కాలనీల్లో నీళ్లు రాకుండా ఉండేందుకు ముందస్తు చర్యలపై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో మొత్తం ఈ తుఫాన్ ప్రభావం ఇంకో రెండు, మూడు రోజులు ఉన్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం మొత్తం అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాలోని ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని సూచించారు. జిల్లాలో పలు చోట్ల వాగులు పొంగి ప్రవహించడం, లో లెవల్ రోడ్లు నీట మునగడంతో ప్రజలు ఎవ్వరు కూడా వాగులు దాటవద్దని హెచ్చరించారు. జిల్లాలో నిండిన చెరువులు, వాగుల్లో చేపల వేటకి వెళ్లి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని సూచించారు. తుఫాన్ ప్రభావంతో గ్రామంలో పాత ఇండ్లు నివసించే వారిని సమీపంలో సురక్షి త ప్రాంతాలకు తక్షణమే తరలించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డిఓ శేఖర్ రెడ్డి, తహశీల్దార్ వీరాబాయి, మున్సిపల్ కమిషనర్ గుత్త వెంకటరామిరెడ్డి, సీఐ మన్మధ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, ఇరిగేషన్ ఈ ఈ మనోహర్, డీ ఈ రాజవర్ధన్ రెడ్డి, మాజీ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొగుదాల రమేష్ గౌడ్, ఆర్ ఐ లు, బాణాల రాంరెడ్డి, సుధాకర్ రావు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్టలో శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు

యాదగిరిగుట్ట, అక్టోబర్ 29, ప్రభాతవార్త :



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారికి కార్తీక మాసం బుధవారం రోజు భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కొండ కింద సాంఘిక సత్యనారాయణ స్వామి వ్రత పూజల్లో, కొండపైన శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవంలో పుణ్య దంపతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మొక్కలు చెల్లించుకున్నారు. ఉత్తర ద్వారం ఎదురుగా ప్రత్యేక మంటపంలో పలువురు పుణ్య దంపతులు కార్తీక దీపాలు వెలిగించుకొని



పూజలు నిర్వహించారు. వర్షం కారణంగా భక్తులు ఒకింత ఇబ్బందులు పడుకుంటూ స్వామివారి దర్శనం చేసుకున్నారు. యాదగిరిగుట్ట దేవస్థానానికి బుధవారం వివిధ కైకార్యాల ద్వారా 9 లక్షల 17వేల 614 రూపాయల ఆదాయం వచ్చినట్లు అధికారులు చెప్పారు. విష్ణు పుష్కరిణి నీటి నాణ్యతను పరిశీలించిన సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ : సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు బుధవారం యాదగిరిగుట్ట కొండెక్కింది విష్ణు పుష్కరిని నీటి నాణ్యతను పరిశీలించారు. మేడారం వెళుతూ మార్గ మధ్యములో దేవస్థాన పుష్కరిణి సందర్శించి, పుష్కరిణిలో నీరు నాణ్యత పరిశీలించారు. టర్బీడిటి (క్రిస్టల్ క్లియర్ ), క్లోరిన్ నీట్ గా ఉన్నట్లు పేర్కొన్నారు. ఈయన వెంట ఇంజనీరింగ్ అధికారులు సి. ఈ. వసంత్ నాయక్, ఇన్చార్జి ఎస్. ఈ. రామారావు లున్నారు.

## నేడు జరగాల్సిన గ్రీవెన్స్ కార్యక్రమం రద్దు

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :



యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో,నేడు (గురువారం) జరగాల్సిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమం (గ్రీవెన్స్) రద్దు చేయడం జరిగినట్లు జిల్లా కలెక్టర్ శ హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. వర్షాల కారణంగా ప్రజలు కలెక్టరేట్కి రావడంలో ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశముండడంతో ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. తదుపరి గురువారం సాధారణంగా గ్రీవెన్స్ కార్యక్రమం యధావిధిగా నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు.

## రాజపేటలో ఐదు ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

రాజాపేట, అక్టోబర్ 29, ప్రభాతవార్త :

రాజపేట మండలంలో బుధవారం ఐదు ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. రఘునాథపూర్, .దూది వెంకటపూర్, నెమిల, పారుపల్లి, జాల గ్రామాలలో ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో అదనపు డి ఆర్ డి ఓ జంగారెడ్డి, తహశీల్దార్ ఇంద్రకర్ అనిత టిఆర్డిఏ జిల్లా కార్యాలయ డిపిఎం రవీందర్, ఆర్ఎమ్ రామకృష్ణ, మండల రెవెన్యూ కార్యాలయం ఉపేందర్ , ఆర్ఐలు రమేష్ నర్సింలు, ఏపీఎం మురారి, అధికారులు, సిసిలు విఓఎ లు ఆయా గ్రామ సంఘాల అధ్యక్షురాలు మేకలత, ,వరిదాన్యం కొనుగోలు కమిటీ సభ్యులు స్థనిక ప్రజా ప్రతినిధులు ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. మండలంలోని ఐదు ఐకెపి కేంద్రాలలో జూకంటి వీరయ్య చీర భాస్కర్ గౌర రాములు చీర నర్సయ్య పూపాల



యాదయ్య గౌర శ్రీశైలం, మాజీ సర్పంచ్ గౌరభక్కయ్య అధ్యక్షురాలు బండ భాగ్యలక్ష్మి కేంద్రం ఇంచార్జి భూపతి సునీత కమిటీ మెంబర్స్ మోటె కవిత మోటె వెన్నెల ట్యాబ్ ఆపరేటర్ జూకంటి కవిత గ్రామ పెద్దలు అందరూ పాల్గొన్నారు.

## నేడు పాఠశాలలకు సెలవు

అడ్డగూడూరు,అక్టోబర్ 29 ప్రభాతవార్త:

మొంథా తుఫాన్ తీవ్రత కొనసాగుతుండడంతో మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు నేడు (గురువారం) సెలవు ప్రకటిస్తున్నట్లు బుధవారం ఎంఈవో సబిత ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్, డీఈవో ఆదేశాల మేరకు పాఠశాలలకు బంద్ అమల్లో ఉంటుందన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన. ఆర్డీవో

ఆలేరు, అక్టోబర్ 29, ప్రభాతవార్త :

తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షాల కారణంగా ఆలేరు మార్కెట్యార్డు పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రని, లోతట్టు ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండటంతో భువనగిరి ఆర్డీవో ఎం.కృష్ణారెడ్డి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక అధికారులతో కలిసి జెసిబి సహాయంతో నిల్వ నీటిని తొలగించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షాల కారణంగా నలుగురు రైతుల ధాన్యం నీటిలో తడవడం జరిగినట్లు అధికారులు తెలిపారు. ఆర్డీవో మాట్లాడుతూ, ప్రస్తుత వర్షాలు తగ్గే వరకు రైతులు వరి కోతలు ప్రారంభించరాదని, వాతావరణం అనుకూలించిన తర్వాతే కోతలు మొదలుపెట్టాలని సూచించారు. సెంటర్కి తీసుకువచ్చిన ధాన్యాన్ని జాగ్రత్తగా సంరక్షి ంచాలంటూ రైతులను కోరారు. మండలంలోని అధికారులు అందరూ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు. అనంతరం ఆర్డీవో ఆలేరు పట్టణంలోని పోచమ్మవాడ, కుమ్మరివాడ ప్రాంతాలను పరిశీలించారు. గతంలో వర్షాల సమయంలో నీరు నిలిచిన కారణంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్, వార్డు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వి.ఆంజనేయులు, ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్, ఆర్ ఐ పూర్ణచందర్, మార్కెట్ సెక్రటరీ పద్మజ, పి సంస్థ చైర్మన్ వస్పరి స్వామి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## ఎడతెరిపిలేని వర్షాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

.మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

భువనగిరి రూరల్ అక్టోబర్ 29 ప్రభాతవార్త

:మోంథా తుఫాన్ వల్ల ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలపట్ల నియోజకవర్గం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి కోరారు. పురాతన ఇళ్లలో ఉన్నవారు సురక్షి త ప్రాంతాలకు చేరుకోవాలని సూచిం చారు. వాగులు ,చెరువులు,లోతట్టు ప్రాంతాలు,కల్వర్టులు వంటి ప్రాంతాలకు దూరంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప ఇళ్లలో నుండి ప్రజలు బయటికి రాకూడదని,ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని కోరారు. రైతన్నలు పొలాలలో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తలు వహించాలని విద్యుత్ స్తంభాలను, మోటార్ల, స్టార్టర్ల వైర్లను కానీ తడిచిన చేతులతో తాకకకూడదని కోరారు.

## వికసిత్ భారత్ లక్ష్యంగా యూనిట్ మార్చ్

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి ని పురస్కరించుకొని ప్రజలలో జాతీయ సమైక్యతను దేశభక్తిని పెంపొందించేందుకుగాను, కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మై భారత్ మరియు ఎన్ఎస్ఎస్ సహకారంతో "సర్దార్ 150 యూనిట్ మార్చ్" ను నిర్వహించనున్నట్లు ఎంపీ, రాజ్యసభ సభ సభ్యులు కేసరి దేవ్ సిన్హ జ్వాల తెలిపారు.సర్దార్ 150 యూనిటీ మార్చ్ కార్యక్రమం అమలులో భాగంగా ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్చార్జిగా నియమితులైన ఆయన బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నల్గొండ, సూర్యాపేట జిల్లాల అధికారుల తో కలిసి మీడియా ప్రతినిధులతో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫెరెన్స్ లో మాట్లాడారు.సర్దార్ 150 యూనిటీ మార్చ్ కార్యక్రమంలో భాగంగా జాతీయ సమైక్యత,దేశభక్తి ని పెంపొందించడం, ప్రత్యేకించి జాతిని ఏకీకృతం చేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పాత్ర , జాతి నిర్మాణంలో యువతను ప్రోత్సహించడం ద్వారా 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష ్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఈనెల 31 నుండి నవంబర్ 25 వరకు జిల్లాలలో విడతలవారీగా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, సర్దార్ 150 యూనిటీ మార్చ్ లో 3 రోజుల పాదయాత్రను జిల్లాస్థాయిలో నిర్వహించాలని, ప్రతి పాదయాత్ర 8 నుండి 10 కిలోమీటర్లు ఉండేలా చూడాలని, ఈ పాదయాత్రలో కనీసం 500 మంది యువత, విద్యార్థులు పాల్గొనేలా చూడాలని ఆయన అధికారులతో కోరారు.సర్దార్ 150 యూనిటీ మార్చ్ నిర్వహించడంలో భాగంగా జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన అధికారులతో కోర్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని , ఇందులో విశ్రాంత ఐఏఎస్ అధికారులు, జిల్లా యువజన సర్వీస్ల అధికారి, ఇతర అధికారులు, ప్రతినిధులతో కోఆర్డినేషన్ కమిటీలను ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ విషయమై ప్రతివారం జాతీయ స్థాయి కోర్ కమిటీ సమీక్షలు నిర్వహిస్తున్నదని వెల్లడించారు..అదనపు ఎస్పీరవీందర్ రెడ్డి ,జిల్లా క్రీడల అధికారి వెంకట్ రెడ్డి,జిల్లా యూత్ అధికారి రాజేష్, జెడ్పి సీఈఓ అప్పారావు, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, జిల్లా ఇంటర్ మీడియేట్ అధికారి భాను నాయక్, డి ఎం హెచ్ ఓ చంద్రశేఖర్,మున్సిపల్ కమిషనర్ హన్మంత రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## అప్రమత్తంగా పోలీస్ శాఖ

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



మొంథా తుఫాన్ కారణంగా జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు పడే అవకాశం ఉండడంతో పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉందని జిల్లా ఎస్పీ కె. నరసింహ తెలిపారు. రోడ్లపై నీటి ప్రవాహము ఉధృతంగా ఉన్నప్పుడు కల్వర్టులు, వంతెనలు దాటవద్దని సూచించారు. ప్రమాదాల బారిన పడవద్దు అన్నారు. పోలీస్ శాఖ సిబ్బందికి సెలవులు రద్దుచేసి అందరిని విధులకు హాజరయ్యేలా చర్యలు తీసుకున్నామన్నారు. నాళాలు, వంతెనలు, కల్వర్టుల వద్ద పికెట్ ఏర్పాటు చేశామన్నారు. అత్యవసర సమయంలో డయల్ 100, సూర్యాపేట పోలీస్ కంట్రోల్ రూమ్ 8712 686026 నంబర్ కు ఫోన్ చేయాలన్నారు. విద్యుత్ స్తంభాలు తీగలను ముట్టుకోవద్దని మరమ్మతులు చేయవద్దు అన్నారు. రైతులు వ్యవసాయ బోర్లు వద్దకు వెళ్లవద్దన్నారు. చేపల వేటకు దూరంగా ఉండాలన్నారు. పశువులు, మేకలు, గొర్ల మంద మేతకు పొలాల వద్దకు వెళ్లవద్దన్నారు. పాత గృహాలలో ఉండవద్దని ప్రయాణాలు రద్దు చేసుకోవాలన్నారు. కోసిన పంటలను తడవకుండా చూసుకోవాలని, కూలీ పనులకు వెళ్లేవారు వర్షాలు తగ్గేవరకు పనులు నిలిపి వేసుకోవాలి అన్నారు. గృహాలు నిర్మాణం చేసే కూలీలు పనులు ఆపుకోవాలన్నారు. పిల్లలను ఆటల నిమిత్తం బయటికి పంపవద్దని పట్టణాలలోని పలు కాలనీలలో నీరు చేరే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలన్నారు.

## భీమిరెడ్డి నరసింహారెడ్డి పోరాట ఫలితమే శ్రీరాంసాగర్ రెండవ దశ సాధన



సూర్యాపేట టౌన్, అక్టోబర్ 29, ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి ప్రకటనను వెనుకకు తీసుకుని కాలువకు బి.యన్.రెడ్డి పేరు నామకరణం చేయాలి.ఎం సి పి ఐ (యు) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు కృష్ణ గోదావరి నది జలాల అను సంధానకర్త భారత రాష్ట్రపతి అవార్డు గ్రహీత సామాజిక న్యాయ రథసారథి విప్లవాల ఎర్ర సూర్యుడు కరివిరాల కొత్తగూడెం ఎర్రజెండా ముద్దుబిడ్డ శ్రీరాంసాగర్ రెండవ దశ సాధన సాధించిన పోరాటాల భీముడు ఎం సి పి ఐ (యు) పొలిటి బ్యూరో సభ్యులు అమర జీవి కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి మాజీ పార్లమెంట్ సభ్యులు పేరును శ్రీరామ్ సాగర్ రెండవ దశ కాలువకు నామకరణం చేయాలని యంసిపిఐ(యు) సూర్యాపేట జిల్లా కమిటీ సమావేశం కామ్రేడ్ ఏపూరి సోమన్న అధ్యక్షతన జరిగింది. ఉమ్మడి రాష్ట్రంలో ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రులతో నీటిపారుదల శాఖ మంత్రులు కడియం శ్రీహరి ,పొన్నాల లక్ష్మయ్య అనేకసార్లు చర్చలు జరిపి ఉత్తరాలు రాసి మైలారం స్టేజి వద్ద మండుటెండలు సదస్సులు రాస్తారోకోలు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి గోదావరి నీరు చూసి తీరుతానని పరితపించి 2008 మే 9 వ తేదీన మరణించారని మే 16న సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన బి.ఎన్.రెడ్డి సంతాప సభలో ఆనాటి హోంశాఖ మంత్రి జానారెడ్డి మాజీ మంత్రి దామోదర్ రెడ్డి ప్రభుత్వం తరఫున ఎస్సారెస్పీ కాలువకి బి.యన్ రెడ్డి పేరు పెడతామని ప్రకటించిన విషయం ప్రజలు మర్చిపోలేదని గాదగోని రవి గుర్తు చేశారుగత టిఆర్ఎస్ ప్రభుత్వంలో అనేకసార్లు ఉమ్మడి జిల్లా మంత్రి జగదీష్ రెడ్డి తుంగతుర్తి ఎమ్మెల్యే కిషోర్ కాలువకు భీమిరెడ్డి పేరు పెట్టాలని వినతిపత్రాలు ఇవ్వటం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు బి.యన్.రెడ్డి వర్ధంతి సభలో హాజరై అసెంబ్లీలో చర్చించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి శ్రీరామ్ సాగర్ రెండవ కాలువకు భీమిరెడ్డి పేరు పెట్టిస్తానని హామీ ఇచ్చారని వెంకన్న తెలిపారురామ్ రెడ్డి దామోదర్ రెడ్డి దినకర్మలకు వచ్చిన ముఖ్యమంత్రి తొందరపడి కాలువకు దామోదర్ రెడ్డి పేరు ప్రకటించారని పునర్ ఆలోచించి ఆ ప్రకటనను వెనక్కి తీసుకొని శ్రీరామ్ సాగర్ రెండవ దశ కాలువకు భీమిరెడ్డి నరసింహారెడ్డి పేరు నామకరణం చేయాలని ప్రభుత్వానికి గాదగోని రవి విజ్ఞప్తి చేశారు . అలాగె సూర్యాపేట జిల్లా కు బి యన్ పేరు పెట్టాలని, ట్యాంక్ బండ్ పై కామ్రేడ్ బి యన్ విగ్రహం పెట్టాలని, హైదరాబాద్ లో బి యన్ స్మారక విజ్ఞాన కేంద్రం నిర్మాణం చేయాలని, తెలంగాణ కే వన్నె తెచ్చిన మహానుభావుడు కామ్రేడ్ బి యన్ పేరు భవిష్యత్ తరాలకు అందించటానికి, పాఠ్యాంశాల లో బి యన్ చరిత్ర చేర్చాలని అపుడు మాత్రమే ఈ ప్రభుత్వంలకు ఒక సార్థకత ఉంటుంది అని అన్నారు. ఈ సమావేశం లో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి,వరికుప్పల వెంకన్న, జిల్లా కార్యదర్శి యస్ కే నజీర్, జిల్లా నాయకులు నల్లూరి రమేష్, లింగం పల్లి రాజు, మారపాక ఉగ్రయ్య, బచ్చు కోటయ్య, లింగం పల్లి ఓంకార్, నర్సయ్య పాల్గొన్నారు

## వివాహానికి బియ్యం అందజేత

సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 29 ప్రభాతవార్త

సంస్థ నారాయణపురం మండలం వెంకంబావితండ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన మెగావత్ సాయిరాం లలిత దంపతుల కుమార్తె మెగావత్ సంజన వివాహమును పురస్కరించుకునివెంకంబావి తండా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ శ్రీ పానుగోతు పాండురంగ నాయక్ శోభ దంపతులు, పిటీఎన్ సేవా ట్రస్టు ప్రతినిధులు పానుగోతు తరుణ్ నాయక్, పానుగోతు ఆకాష్ రాజ్ లు వివాహానికి ఒక కింట బియ్యంను బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు మరియు గుడిమల్కాపురం మాజీ సర్పంచ్ మన్నే చిత్రసేనారెడ్డి , సురేష్ , దాస్య , సాయిరాం , లలిత , రాజేష్ , లక్ష్మణ్ , నాగరాజు, జగన్మోహన్, తదితరులు పాల్గొన్నారు.



## వరద నీటిలో కేజీబీవీ పాఠశాల మరియు పరిసర ప్రాంతాలు

జాజిరెడ్డిగూడెం అక్టోబర్29(ప్రభాత వార్త)

గత రెండు రోజులుగా కురుస్తున్న అతి భారీ వర్షాల వల్ల అర్వపల్లి గ్రామంలో కేజీబీవీ పాఠశాల పరిసరాలు వరద నీటిలో మునిగిపోయాయి.వర్షాలు వచ్చిన ప్రతిసారి పాఠశాల ప్రాంగణం పూర్తిగా నీటమునిగిపోయి, విద్యా ర్థులు, సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. పక్కన ఉన్న ఇళ్లు, దుకాణాలు కూడా నీటిలో చిక్కుకుని జనజీవనం స్తంభించింది. వర్షపు నీరు పారే మార్గాలు లేకపోవడంతో పరిస్థితి మరింత దారుణంగా మారింది. గ్రామస్థులు తక్షణమే డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## రాకపోకలకు అంతరాయం

మోతె, అక్టోబర్ 29 ప్రభాత వార్త.



.మండలంలో భారీ వర్షాలు కురిసినప్పుడల్లా గండ్ల చెరువు అలుగు పారడం సర్వసాధారణంగా మారింది. ఫలితంగా విభళాపురం–మామిళ్లగూడెం మధ్య ఉన్న లో లెవెల్ వంతన పై నీరు ఉధృతంగా ప్రవహించడంతో దాదాపు పది గ్రామాల ప్రజల రాకపోకలు పూర్తిగా నిలిచిపోతున్నాయి.గత పది సంవత్సరాలుగా ఇదే పరిస్థితి పునరావృతమవుతున్నప్పటికీ అధికారులు మాత్రం నిరక్ష ్య వైఖరిని విడవడం లేదు. భారీ వర్షాలు కురిసిన ప్రతిసారీ ఆయా గ్రామాల ప్రజలు రెండు, మూడు రోజుల పాటు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వ్యవసాయ పనులు, విద్య, అత్యవసర సేవలకూ అంతరాయం కలుగుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి లో లెవెల్ వంతెన స్థానంలో హై లెవెల్ వంతెన నిర్మించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

లిపించి ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు సహకరించాలని కోరారు

## విద్యుత్ షార్ట్‌సర్క్యూట్

మోతె, అక్టోబర్ 29ప్రభాత వార్త

వర్షం కారణంగా మండలంలోని రాఘవపురం ఎక్స్ రోడ్‌లో బుధవారం తెల్లవారు జామున విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ సంభవించింది. 11 ఇళ్లలో మీటర్లు కాలిపోగా, టీవీలు, ఫ్రిజ్‌లు, మొబైల్ చార్జర్లు పాక్షి కంగా దెబ్బతిన్నాయి. ఆగ్రోస్ ఎరువుల దుకాణంలోనూ ఎరువుల సంచులు కాలిపోయాయి. విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో ప్రాణనష్టం తప్పింది. లైన్ పునరుద్ధరించి విద్యుత్ సరఫరా అందించామని ట్రాన్స్ కో ఏ ఈ శాంతి తెలిపారు.

## వానొస్తే కాశిగూడెం గ్రామస్తులకు నిద్రే లేనట్టే



..మోతె, అక్టోబర్ 29 ప్రభాతవార్త..

మండలము లోని సిరికొండ పరిధిలోని కాశిగూడెం గ్రామంలో మొంథా తుఫాన్ ప్రభావంతో అర్ధరాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం గ్రామ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. వర్షపు నీరు ఇళ్లలోకి చేరిపోవడంతో పిల్లల నుంచి పెద్దల వరకు జాగారం చేయాల్సి వస్తోందని గ్రామస్తులు వాపోతున్నారు.ఇళ్లలోకి వర్షపు నీటితో పాటు పాములు, తేళ్లు వస్తున్నాయని,ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతుకుతున్నాం" అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. వర్షం వచ్చిన ప్రతిసారి ఇలాగే సమస్య ఎదురవుతుందని, అధికారులు, ప్రజాప్రతినిధులు వచ్చి మాటలు చెప్పి వెళ్లిపోతారే తప్ప ఎటువంటి శాశ్వత పరిష్కారం తీసుకురావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి శాశ్వత పరిష్కారం కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ప్రజలను అప్రమత్తం చేస్తూ ముందస్తు చర్యలు

**కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*



మొంథా తుఫాన్ ప్రభావం వల్ల జిల్లాలో భారీ నుండి అతిభారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలను అప్రమత్తంగా ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్ని శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో బుధవారం జిల్లాలో కురుస్తున్న వర్షాలపై ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ జిల్లాలో అధిక వర్షాలు కురుస్తున్నందున నేడు జిల్లాలోని పాఠశాలకు స్థానిక సెలవు ప్రకటించడం జరిగిందని, జాలర్లు చేపల వేటకు వెళ్లకుండా అప్రమత్తం చేయడం జరిగిందని అన్నారు. రోడ్లు, బ్రిడ్జిలు, కల్వర్టులపై నీరు ప్రవహిస్తే తాత్కాలికంగా వాహనాల రాకపోకలు మూసివేయడం జరిగిందని అన్నారు. నదులు, చెరువులు, కాలువల వద్ద ఇరిగేషన్ శాఖ అధికారులు, పోలీస్, రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులు పర్యవేక్షణ చేస్తూ ప్రజలను అటువైపు వెళ్ళకుండా చూడడం జరుగుతుందని తెలిపారు. ఇరిగేషన్, రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, మున్సిపాలిటీ సిబ్బందితో ఉదయం టెలికాన్ఫరెన్స్ నిర్వహించి వారిని అప్రమత్తం చేయడం జరిగిందని గ్రామాలలో, పట్టణాలలో క్షేత్ర స్థాయి లో పర్యటించి శిధిలావస్థలో ఉన్న 3 ఇండ్లను గుర్తించి వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించామని స్పష్టం చేసారు. మండల స్థాయి గ్రామస్థాయి అధికారులు కార్య స్థానంలో ఉంటూ ఏలాంటి ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరగకుండా ప్రజలను అప్రమత్తం చేస్తూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. సోమవారం సాయంత్రం రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు వి సి ద్వారా తుఫాన్ లపై ముందస్తు జాగ్రత్తలపై సూచనలు చేసారని అదే రోజు సాయంత్రం అధికారులను ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను అప్రమత్తం చేశామని మంగళ వారం అధికారులు అందరు క్షేత్ర స్థాయి లో పర్యటనలు చేసి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తడవకుండా టార్పాలిన్ పట్టాలు కప్పి ఉంచేలా ప్రజలను అప్రమత్తం చేసారని, రైతులు కూడా సహకరిస్తున్నారని తెలిపారు. జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజల సహాయార్థం కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ నెంబర్ 6281492368 ఏర్పాటు చేయడం జరిగిందని అక్కడ అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉంటారని ప్రజల నుండి ఏమైనా ఫిర్యాదులు వస్తే వెంటనే స్పందించి తక్షణమే సహాయక చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందాలు సూర్యాపేట, కోదాడ, హుజూర్నగర్ లో మూడు అందుబాటులో ఉన్నాయని, ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఎస్ డి ఆర్ ఎఫ్ బృందం అందుబాటులో ఉందని అత్యవసర సమయంలో వెంటనే స్పందించుటకు జిల్లా అధికార యంత్రాంగం సిద్ధంగా ఉందని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.

## మండల అధికారుల పర్యవేక్షణ

*మోతె, అక్టోబర్ 29 ప్రభాతవార్త..*



మొంథా తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల వల్ల మండలంలోని ఆయా గ్రామాల లోని పరిస్థితిని అధికారులు సమీక్షించారు. తహసీల్దార్ వెంకన్న, ఎంపీడీవో ఆంజనేయులు, ఎస్ఐ అజయ్ కుమార్‌లు పలు గ్రామాలను పర్యవేక్షించి, స్థానిక అధికారులను, ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని ఆదేశించారు. బుధవారం నరసింహాపురం బ్రిడ్జి వద్ద పాలేరు వాగు ఉధృతిని అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించారు. నీటి మట్టం మరింత పెరిగినట్లయితే రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేయాలని సూచించారు. విభళాపురం-మామిళ్లగూడెం గ్రామాల మధ్య ఉన్న లో లెవెల్ వంతెనపై నీటి ఉధృతి పెరగడంతో రహదారి మార్గాన్ని మూసివేసినట్లు తెలిపారు. అధికారులు ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కూడా పరిశీలించి, ధాన్యం తడవకుండా రైతులు టార్పాలిన్ షీట్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వర్షాలు, ఈదురు గాలుల సమయంలో అవసరం లేకుండా ఎవరూ బయటకు రావొద్దని ప్రజలకు సూచించారు. గ్రామాల్లోని పంచాయతీ సెక్రటరీలు, గ్రామ పాలనాధికారులు సమన్వయంతో పనిచేసి, చెరువులు, వాగులు, రోడ్లమీదుగా నీరు ప్రవహిస్తున్న చోట ఎవరూ వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని తహసీల్దార్ వెంకన్న తెలిపారు.

## మొంథా తుఫాన్ కారణంగా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

*చౌటుప్పల్ అక్టోబర్ 29 ప్రభాతవార్త,*





తుఫాను పట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు ప్రజలకు సూచించారు. ఇటీవల కురిసిన వర్షాలకు చౌటుప్పల్ చెరువు పై భాగంలోని ప్రధాన చెరువులు నిండి భారీగా చౌటుప్పల్ చెరువులోకి వర్షపు మీద వస్తున్న సంద ర్భంగా బుధవారం చౌట ుప్పల్ చెరువును ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముందస్తుగా ఎఫ్ టీ ఎల్ పరిధిలో, చెరువు చుట్టూ ఉన్న లోతట్టు ప్రాంతాలలో తిరిగి పరిశీలించారు. చెరువు నిండిన తర్వాత చుట్టూ పక్క కాలనీల్లో నీళ్లు రాకుండా ఉండేందుకు ముందస్తు చర్యలపై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో మొత్తం ఈ తుఫాన్ ప్రభావం ఇంకో రెండు, మూడు రోజులు ఉన్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం మొత్తం అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాలోని ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని సూచించారు. జిల్లాలో పలు చోట్ల వాగులు పొంగి ప్రవహించడం, లో లెవల్ రోడ్లు నీట మునగడంతో ప్రజలు ఎవ్వరు కూడా వాగులు దాటవద్దని హెచ్చరించారు. జిల్లాలో నిండిన చెరువులు, వాగుల్లో చేపల వేటకి వెళ్లి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని సూచించారు. తుఫాన్ ప్రభావంతో గ్రామంలో పాత ఇండ్లు నివసించే వారిని సమీపంలో సురక్షిత ప్రాంతాలకు తక్షణమే తరలించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్ రెడ్డి, తహశీల్దార్ వీరాబాయి, మున్సిపల్ కమిషనర్ గుత్త వెంకటరామిరెడ్డి, నీటిపారుల శాఖ అధికారులతో పాటు సీఐ మన్మథ కుమార్ మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డ్యూటీ సర్టిఫికెట్లు ఇవ్వాలని వినతి



*నడిగూడెం, అక్టోబర్ 28, ప్రభాతవార్త*

:రాష్ట్ర ప్రభుత్వము నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే 2024 లో పాల్గొన్న ఉపాధ్యాయులకు డ్యూటీ సర్టిఫికెట్లు ఇప్పించాలని కోరుతూ యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు మంగళవారం తహసీల్దార్ రామకృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. నెలలు గడుస్తున్నా డ్యూటీ సర్టిఫికెట్లు ఇవ్వలేదన్నారు. విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మండల శాఖ ప్రధాన కార్యదర్శి తోడేటి బాబు, సీనియర్ ఉపాధ్యా యులు వియల్ఎన్ చారి, పర్వతాలు, వెంకటేశ్వర్లు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## 70 శాతం హాజరు ఉంటేనే పరీక్షలకు అనుమతి

*నడిగూడెం, అక్టోబర్ 28, ప్రభాతవార్త :*

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు హాజరుకావాలని 70 శాతం హాజరు ఉన్న విద్యార్థులనే పరీక్ష రుసుము చెల్లించుటకు అనుమతించడం జరుగుతుందని సూర్యాపేట జిల్లా ఇంటర్ విద్యాధికారి భాను నాయక్ విద్యార్థులకు తెలిపారు. మంగళవారం నడిగూడెం కే ఎల్ ఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు .అనంతరం విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఎఫ్ ఆర్ ఎస్ లో నమోదైన ప్రతి విద్యార్థి కళాశాలకు హాజరుకావాలని నవంబర్ 1 నుంచి నిర్వహించే 90 రోజుల వార్షిక ప్రణాళికలో విద్యార్థులు తప్పనిసరిగా పాల్గొని పరీక్షలకు సంసిద్ధమై ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. హాజరు శాతం తక్కువగా ఉన్న విద్యార్థులను ఎట్టి పరిస్థితుల్లో పరీక్షలకు అనుమతించడం జరగదు అన్నారు. అనంతరం కళాశాల అధ్యాపకులతో నిర్వహించిన సమావేశంలో డిఐఈఓ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కళాశాలకు హాజరయ్యేలా అధ్యాపకులు చొరవ తీసుకోవాలని , కళాశాలకు రానీ విద్యార్థుల ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడి కళాశాలకు హాజరయ్యేలా చూడాలన్నారు. ప్రతి కళాశాలకు ఇంటర్ బోర్డు డిజిటల్ బోర్డులను మంజూరు చేస్తున్నందున వివిధ పోటీ పరీక్షలకు విద్యార్థులను సంసిద్ధం చేయాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో కళాశాలలో విద్యార్థుల నమోదు కోసం కళాశాల పరిధిలోని ఉన్నత పాఠశాలలకు వెళ్లి కళాశాలలో ఉన్న సౌకర్యాలు వసతులు గ్రూపులు చదవడం వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు వివరించి వచ్చే విద్యా సంవత్సరంలో ఇంటర్లో చేరేలా ప్రోత్సహించాలన్నారు . ప్రతి అధ్యాపకుడు ఒక పాఠశాలను దత్తత తీసుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డి. విజయ నాయక్, అధ్యాపకులు పాల్గొన్నారు.



## వర్షాలతో నేలకొరిగిన వరి

*చిలుకూరు, అక్టోబర్ 28, ప్రభాతవార్త*

:బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్ కారణంగా గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఎదురు గాలులకు చేతికొచ్చిన వరి పంట నేలకొరిగింది. చిలుకూరు మండలంలోని నారాయణపురం, బేతవోలు వివిధ గ్రామాలలో రైతులు ముందుగా వేసిన వరి పొలాలు కోయటానికి సిద్ధంగా ఉన్నాయి, గాలి వర్షం రావడంతో మండల వ్యాప్తంగా సుమారుగా 600ఎకరాలకు పైగా వరి పైరు నేలకు ఒరిగింది, వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి పంట చేతికొచ్చే సమయంలో వర్షాలు రావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు, అధికారులు స్పందించి నేలకొరిగిన పొలాలను పరిశీలించి నష్టపరిహారం అందేలా చూడాలని రైతులు కోరుకుంటున్నారు.

